01-08-2026 శనివారం




ESTD: 1999
www.voodayam.com

# వుదయం




ఖమ్మం | 26-08-2026 బుధవారం | సంపుటి : 13 | సంచిక : 270 | SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 1.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously published from Khammam, Hyderabad, Adilabad, Karimnagar, Guntur & Warangal
Follow us on

## బిహార్, తెలంగాణ తరహాలోనే
## కుల గణన చేపట్టాలి



**న్యూఢిల్లీ, ఆగస్టు 25 (ఎఎంఎస్) :** కేంద్ర ప్రభుత్వం కుల వివరాల నమోదు కోసం ఎంచుకున్న ఓపెన్‌ఎండెడ్ ఫార్మాట్ ఎంతో గందరగోళంగా మరియు దారితప్పించేలా ఉందని కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుత ప్రశ్నావళిని తక్షణమే రద్దు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. ఒకే సమాజానికి చెందిన ప్రజలు తమ కులాన్ని ప్రామాణిక జాబితా ఆధారంగా కాకుండా సొంతంగా పేర్కొనే అవకాశం ఇవ్వడం వల్ల, ఒకే కులం వేల రకాల విభిన్న పేర్లతో నమోదై తుది డేటా పూర్తిగా తప్పుల తడకగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలు సంయుక్తంగా ఆగస్టు 20న ప్రధాని మోదీకి ఒక హిందీ లేఖ రాశారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ వెల్లడించారు. ఈ అంశంపై ప్రధానికి రాసిన మూడో లేఖ ఇదని, అయితే ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న ఈ సర్వే ప్రక్రియ కేవలం కంటితుడుపు చర్యేనని లేఖలో స్పష్టంగా పేర్కొన్నట్లు తెలిపారు.

**ఓపెన్-ఎండెడ్ విధానం అత్యంత ప్రమాదకరం**

దేశంలో ఒకే కులానికి సంబంధించి వేర్వేరు ప్రాంతాలు, భాషలను బట్టి విభిన్నమైన పేర్లు, ఉపకులాలు వాడుకలో ఉన్నాయని ఖర్గే, రాహుల్ తమ లేఖలో గుర్తుచేశారు. ప్రస్తుత విధానం ప్రకారం ఎవరికి తోచిన విధంగా వారు కులం పేరు చెబితే నమోదు చేస్తారని, దీనివల్ల ఒకే కమ్యూనిటీకి చెందిన ప్రజలు వేల సంఖ్యలో వేర్వేరు జాబితాల కిందకు విడిపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా సేకరించిన సమాచారం ద్వారా లక్షలాది కులాల పేర్లు నమోదు కావడమే కాకుండా, చివరకు ఆ డేటా దేనికీ ఉపయోగపడకుండా పోతుందని తెలిపారు.

## మూసీ పునరుజ్జీవానికి
# భూసేకరణ వేగవం



**హైదరాబాద్, ఆగస్టు 25 (వుదయం)**

### ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ భూములపై స్పష్టమైన విధానం ఉండాలి
### మూసీ ఫేజ్-2 టెండర్లకు సీఎం రేవంత్ ఆదేశం
### అతి తక్కువ వడ్డీ రుణాలపై మున్సిపల్ అధికారుల దృష్టి

ఎం.సీ.ఆర్.హెచ్.ఆర్.డి లోని బోధి పెవిలియన్‌లో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు ఉన్నతాధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ప్రాజెక్టుకు అత్యంత కీలకమైన భూసేకరణ ప్రక్రియను వెంటనే వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ల్యాండ్ పూలింగ్ విధానంపై పక్కా ప్రణాళికతో ముందడుగు వేయాలని స్పష్టం చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌తో పాటు అసైన్డ్ భూముల సేకరణకు సంబంధించి ఎటువంటి వివాదాలు లేకుండా స్పష్టమైన విధివిధానాలు రూపొందించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఈ ప్రక్రియకు సంబంధించి ఎటువంటి న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు తేల్చిచెప్పారు. ప్రాజెక్టు వేగాన్ని మరింత పెంచేలా మూసీ రివర్‌ఫ్రంట్ ఫేజ్ 2 పనులకు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, ఈ ప్రాజెక్టుల నిర్వహణ మరియు నిర్మాణానికి అవసరమైన నిధుల కోసం అతి తక్కువ వడ్డీకి లభించే రుణాలపై మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టిసారించాలని తెలిపారు. ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) జారీకి సంబంధించిన అంశాలపై ప్రతీ వారం నిశితంగా సమీక్ష జరగాలని స్పష్టం చేశారు.దీంతో పాటు, గండిపేట మంచిరేవుల సమీపంలో ఉన్న ఓంకారేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులకు తక్షణమే టెండర్లు ఆహ్వానించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొత్వాల్‌గూడలోని బర్డ్స్ పార్క్ సందర్శనకు సంబంధించి ప్రజల్లో మరింత అవగాహన పెంచేలా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు .ఈ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్‌డీసీఎల్ ఎండీ ఈ.వి. నరసింహ రెడ్డి, జేఎండీ గౌతమితో పాటు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో నకిలీ
## వైద్యుల ముఠా గుట్టురట్టు

**హైదరాబాద్, ఆగస్టు 25 (వుదయం)** రాజధాని నగరంలో ఎటువంటి అర్హతలు లేకుండా నకిలీ ధ్రువపత్రాలతో వైద్యులుగా చలామణి అవుతున్న 12 మంది ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్ల పరిధిలో పోలీసులు 'ప్రత్యేక ఆపరేషన్' పేరుతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ఈ నకిలీ రాయుళ్ల ఆటకట్టించారు. కనీస వైద్యార్హత లేకపోయినప్పటికీ స్వయంగా క్లినిక్‌లు ఏర్పాటు చేసి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ సెలైన్లు, ఇంజెక్షన్లు మరియు మందులు ఇస్తున్నట్లు గుర్తించామని టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ వెల్లడించారు. ఈ తనిఖీల్లో కేవలం పారామెడికల్ కోర్సు మాత్రమే పూర్తి చేసిన ఒక మహిళ ఎటువంటి అనుమతులు లేకుండా గత నాలుగేళ్లుగా క్లినిక్ నడుపుతున్నట్లు తేలిందన్నారు. పట్టుబడిన 12 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి నుంచి భారీ ఎత్తున సెలైన్ బాటిళ్లు, బీపీ పరీక్షించే పరికరాలు, సర్జికల్ కత్తెరలు మరియు వివిధ రకాల మందులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డాలర్ వ్యవస్థకు దూరం చేస్తామని హెచ్చరిక!

టెహ్రాన్: గత కొన్ని నెలలుగా ఇరాన్‌పై నిరంతర సైనిక ఒత్తిడి పెంచుతున్న అమెరికా, ఇప్పుడు ఆ దేశాన్ని ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ కొట్టే దిశగా వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో టెహ్రాన్‌కు ఉన్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలను పూర్తిగా తెంచివేసే లక్ష్యంతో అగ్రరాజ్యం సరికొత్త ఆంక్షల పర్వానికి తెరలేపింది. ఇరాన్‌తో దౌత్య, ఆర్థిక సంబంధాలు కొనసాగిస్తూ, ఆ దేశానికి అక్రమ నగదు మార్పిడిలో సహకరించే ఏ దేశానికైనా గ్లోబల్ డాలర్ వ్యవస్థలోకి ప్రవేశం లేకుండా చేస్తామని యూఎస్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.

## దేవాదుల అడ్డంకులు తొలగించండి

**హైదరాబాద్, ఆగస్టు 25 (వుదయం)**

### ఏడాదిలోగా దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం
### కాలయాపనకు తావులేకుండా దేవాదుల పనులను వేగవంతం చేయాలి
### అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం



దేవాదుల ప్రాజెక్టును వచ్చే ఏడాది కాలంలో వంద శాతం పూర్తి చేసి రైతులకు సమర్థవంతంగా సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. జలసౌధలో ఇరిగేషన్ శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం దేవాదుల ప్రాజెక్టుపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టు ప్రారంభం నుంచి ముగింపు వరకు ఎక్కడెక్కడ పనులు నిలిచిపోయాయి, అందుకు గల స్పష్టమైన కారణాలను పాయింట్‌వారీగా గుర్తించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల మూలాలను విశ్లేషించకుండా కేవలం కాలయాపన చేయడం సరికాదని తేల్చిచెప్పిన ఆయన, ప్రతి అడ్డంకికి స్పష్టమైన పరిష్కారాన్ని ఖరారు చేస్తూ బాధ్యతలను మరియు పూర్తి చేసే గడువులను నిర్దేశించాలని సూచించారు.ప్రాజెక్టు వేగవంతానికి అవసరమైన భూసేకరణ, వివిధ శాఖల అనుమతులు, నిర్మాణ పురోగతి, నిధుల విడుదల మరియు కాంట్రాక్టు ఏజెన్సీలకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వం, అధికారులు, ఇంజినీర్లు మరియు ఏజెన్సీలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని పొంగులేటి పిలుపునిచ్చారు. ప్రాజెక్టుపై సమగ్ర అవగాహన ఉన్న అధికారులతో కలిసి క్షేత్రస్థాయి నుంచి పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని అధికారులకు స్పష్టం చేశారు. పనులు మొదలుపెట్టడం నుంచి ఫలితం సాధించే వరకు నిరంతర పర్యవేక్షణ ఉండాలని, దేవాదుల ప్రాజెక్టు పూర్తి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి గానీ, ఆలస్యానికి గానీ తావులేదని మంత్రి ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు.

## విదేశీ పర్యటనలపై
## రాజకీయాలు వద్దు

**హైదరాబాద్, ఆగస్టు 25 (వుదయం)**



అమెరికా పర్యటన అనుమతుల వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేసిన విమర్శలు పూర్తిగా అర్ధరహితమని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర విదేశాంగ శాఖ ముందస్తు అనుమతి లేకుండానే సీఎం రేవంత్ ఆదరాబాదరాగా విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారని ఆరోపించారు. దేశ విదేశాంగ విధానాలు, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగానే విదేశాంగ మంత్రిత్వ శాఖ పర్యటనల అనుమతులను పరిశీలిస్తుందని, ఇందులో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి తన స్థాయికి తగిన ప్రతినిధులతో మాత్రమే చర్చలు జరపాలని, దేశ వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులను కలవడానికి సిద్ధపడటం సరైన పద్ధతి కాదని హితవు పలికారు.గతంలో గుజరాత్ సీఎంగా నరేంద్ర మోదీ ఉన్న సమయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విదేశీ పర్యటనలను అడ్డుకున్న విషయాన్ని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

## కాంస్య పతక విజేతలకు
# సీఎం రేవంత్ సత్కారం

**హైదరాబాద్, ఆగస్టు 25 (వుదయం)**



హైదరాబాద్:తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ప్రముఖ బ్యాడ్మింటన్ ద్రోణాచార్య కోచ్ పుల్లెల గోపీచంద్‌తో పాటు ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణులు గాయత్రి గోపీచంద్, త్రిసా జాలీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్ మహిళల డబుల్స్ విభాగంలో కాంస్య పతకం (బ్రాంజ్ మెడల్) సాధించి దేశానికి ఖ్యాతి తెచ్చిన గాయత్రి, త్రిసా జాలీలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచి పతకం సాధించినందుకు గాను వారిని ప్రశంసించడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి డి. శ్రీధర్ బాబు, మాజీ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.వి. లక్ష్మి కూడా పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ట్రంప్ వైఖరిపై భారత్ అప్రమత్తత

**న్యూఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అనుహ్యమైన ప్రవర్తన మరియు వైఖరి పట్ల భారత్ తీవ్ర అప్రమత్తత పాటించిందని, అందుకే గతేడాది ఫ్రాన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన భేటీ అనంతరం సంయుక్త విలేకరుల సమావేశాన్ని నిర్వహించకూడదని నిర్ణయించుకుందని ప్రభుత్వ అధికార వర్గాలు వెల్లడించారు. జూన్ 17న ఫ్రాన్స్‌లోని ఎవియాన్‌లెస్‌బైన్స్‌లో జరిగిన జీ7 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఇరు దేశాల అధినేతల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. గత కొద్దికాలంగా ఇరు దేశాల మధ్య ఏర్పడిన దౌత్యపరమైన ఉద్రిక్తతలను ఉపశమింపజేసే క్రమంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. విదేశాంగ శాఖ వినతి మరియు నివేదికలు దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్ అధ్యక్షులతో ట్రంప్ జరిపిన సంభాషణల్లో ఆయన ప్రవర్తన ఊహించని విధంగా ఉందనే నివేదికల ఆధారంగానే భారత విదేశాంగ శాఖ జాగ్రత్త వహించినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ భేటీకి ముందు విలేకరుల నుంచి ఎటువంటి ప్రశ్నలు లేకుండా కేవలం మీడియా కవరేజ్ మాత్రమే ఉండాలని భారత్ కోరినట్లు భారత్‌లో అమెరికా రాయబారిగా పనిచేస్తున్న సెర్జియో గోర్ ఇటీవలే ఆర్థిక వేదికపై స్పష్టం చేశారు.

### లాభాల్లో ముగిసిన
## స్టాక్ మార్కెట్లు

77,656 పాయింట్ల వద్ద స్థిరపడిన సెన్సెక్స్
మార్కెట్లకు బ్యాంకింగ్, ఫార్మా షేర్ల మద్దతు..
సోమవారం నాటి నష్టాలకు బ్రేక్

## ఇంతే కదా...!



## నిరుపేదల సొంతింటి కల నెరవేర్చేందుకు
# 'ఇందిరమ్మ టవర్స్'




**హైదరాబాద్, ఆగస్టు 25 (వుదయం)** మహా నగరంలో నిరుపేద కుటుంబాలకు ఆత్మగౌరవంతో కూడిన సొంతింటి కలను నిజం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. సచివాలయంలో హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమగ్ర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే 15 నియోజకవర్గాల్లో టెండర్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. తొలి విడతగా 16 నియోజకవర్గాల్లో రూ. 807.40 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు కోసం వచ్చిన 60,720 దరఖాస్తులపై 360 డిగ్రీల క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, 40,900 మందిని అర్హులుగా గుర్తించినట్లు వివరించారు. అర్హులైన అభ్యర్థుల సమక్షంలో ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు ఆయా ప్రాంతాల్లోని ప్రత్యేక ఫంక్షన్ హాళ్లలో లక్కీ డ్రా నిర్వహించి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నామని, ఎంపిక కాని వారికి వారు చెల్లించిన రూ. 10,000 ఈఎండి మొత్తాన్ని వెంటనే ఖాతాల్లో జమ చేస్తామని స్పష్టం చేశారు. ఈ వేడుకతో పాటు నగరంలోని ఎల్బీనగర్, గోషామహల్, ముషీరాబాద్, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల పరిధిలో కొత్తగా మరో 1,920 ఇళ్ల నిర్మాణానికి స్థలాలను ఎంపిక చేశామని మంత్రి తెలిపారు. ఈ నాలుగు నియోజకవర్గాల పరిధిలోని అర్హులైన ప్రజలు సెప్టెంబర్ 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించే ప్రతి ఫ్లాట్‌కు సంబంధించి అన్‌డివైడెడ్ షేర్ కింద సుమారు 20 నుండి 25 గజాల విలువైన భూమిని లబ్ధిదారుల పేరిట ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని, దీని విలువ ప్రాంతాన్ని బట్టి రూ. 60 లక్షల నుండి రూ. కోటికి పైగా ఉంటుందని వివరించారు.

## విభిన్న వంటకాలు, అతిథి సత్కారాలతో
## శ్రీ శక్తి కళాశాలలో ఓణం సంబరాలు

**బేగంపేట్ , ఆగస్టు 25 (వుదయం)**



నగరంలోని బేగంపేట్ శ్రీ శక్తి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ (ఐహెచ్ఎమ్) ప్రాంగణంలో ఓణం పండుగను పురస్కరించుకుని 'ఓణం సద్య' వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పర్వదిన ప్రాశస్త్యాన్ని చాటుతూ విద్యార్థులు స్వయంగా సిద్ధం చేసిన పలు రకాల కేరళ సంప్రదాయ వంటకాలను అతిథులకు వడ్డించి తమ పాకశాస్త్ర నైపుణ్యాన్ని ప్రదర్శించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సంబరాలకు హాస్పిటాలిటీ రంగానికి చెందిన ప్రముఖులు, పలు సంస్థల ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రుచికరమైన వంటకాల తయారీతో పాటు వడ్డన, అతిథి సత్కారాల్లో విద్యార్థులు కనబరిచిన వృత్తిపరమైన ప్రతిభను, శ్రమను వారు ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం మరియు విద్యార్థుల ఉత్సాహపూరిత భాగస్వామ్యంతో ఈ వేడుకలు కోలాహలంగా సాగాయి. విద్యార్థులలో వృత్తి నైపుణ్యాలతో పాటు సంస్కృతిసంప్రదాయాల పట్ల అవగాహన, బృందస్ఫూర్తిని పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని కళాశాల ప్రతినిధులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

వుదయం



# సంకల్ప్ విద్యాపీఠం పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమం



- పాల్గొన్న ఎమ్మెల్యే టి ఆర్ ఆర్

**పరిగి ఆగస్టు 25, వుదయం**

వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని సంకల్ప విద్యాపీఠ్ పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా, టీ, రామ్మోహన్ రెడ్డి అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన సూచించారు. పచ్చదనం పెంపొందించడం,పర్యావరణ న్ని కాపాడటంలో వనమ హోత్సవం కార్యక్రమాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మున్సిపల్ చైర్మన్ రజిత, మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న గారి పరిషరాం రెడ్డి, సహకారా బ్యాంకు చైర్మన్ పార్థసారథి పంతులు, కౌన్సిలర్లు, పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ ధనశెట్టి సార్ ప్రిన్సిపల్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీచుపల్లి మత్స్యకారులకు సేఫ్టీ పరికరాలు అందించాలని వినతి



**ఎర్రవల్లి ఆగస్టు 25 (వుదయం కరస్పాండెంట్)**

బీచుపల్లి కృష్ణానది తీరంలో పర్యాటకులు, భక్తుల రక్షణ కోసం విధులు నిర్వహిస్తున్న మత్స్యకారులకు సేఫ్టీ జాకెట్లు, రిస్క్యూ బోట్, రోప్స్, వలలు, ఇతర రక్షణ సామాగ్రిని అందించాలని కోరుతూ మత్స్యకారులు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఎర్రవల్లి మండలంలోని బీచుపల్లి పుణ్యక్షేత్రం వద్ద కృష్ణానది ఉధృతంగా ప్రవహించే సమయంలో స్నానాలు చేసేందుకు, అస్థికలు, వినాయక విగ్రహాలు, దుర్గా మాత విగ్రహాల నిమజ్జనాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివస్తుంటారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కొందరు నీటిలో పడిపోవడంతో పాటు ఆత్మహత్యలకు పాల్పడే ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఇలాంటి సందర్భాల్లో మత్స్యకారులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రక్షణ చర్యల్లో పాల్గొంటున్నారు.మత్స్యకారుల సేవలను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఇప్పటికే వారికి అవసరమైన సేఫ్టీ పరికరాలను సమకూర్చాలని అధికారులను ఆదేశించారని మత్స్యకారులు తెలిపారు. ఆ ఆదేశాలను అమలు చేసి తక్షణమే రక్షణ పరికరాలు అందించాలని కోరుతూ స్థానిక ఈవో పురేందర్, పంచాయతీ కార్యదర్శి అరుణ, గ్రామ సర్పంచ్ విజిత బీసీ రెడ్డి, ఉపసర్పంచ్ నాగరాజుకు సుచీశుభ్రత, గ్రామ అభివృద్ధి సమావేశంలో వినతిపత్రం అందజేశారు.
ఈ కార్యక్రమంలో స్థానిక మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు నర్సింహులు, ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, పరుష, శివ, మద్దిలేటి, మధు, గోవిందు, రవి, లక్ష్మన్న, రాజు, దశరథం, జంగం వెంకటేష్, శేఖర్, సింగోటం వెంకటన్న, నరసప్ప, నాగ నరసింహులు తదితర మత్స్యకారులు పాల్గొన్నారు.

# బీచుపల్లిలో శుభ్రత, భద్రతపై అవగాహన సమావేశం



**ఎర్రవల్లి ఆగస్టు 25 (వుదయం కరస్పాండెంట్)**

జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం బీచుపల్లి పుణ్యక్షేత్రం గ్రామ పంచాయతీ పరిధిలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా ఆదేశాల మేరకు ఆలయ ఈవో పురేందర్, పంచాయతీ కార్యదర్శి అరుణ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత, భద్రతపై అవగాహన సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ విజిత బీసీ రెడ్డి, ఉపసర్పంచ్ నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో లాడ్జిలు, నిత్య అన్నదాన సత్రాలు, హోటళ్లు, ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులు, పురోహితులు, స్థానిక పోలీసులు, బీచుపల్లి గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈసందర్భంగా బీచుపల్లి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు, పర్యాటకుల దృష్ట్యా పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. హోటల్ నిర్వాహకులు ఆహార పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేసి విక్రయించాలని, ప్రతి వస్తువును ఎంఆర్‌పీ ధరలకే విక్రయించాలని స్పష్టం చేశారు. ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ పొందాలని, ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు తావివ్వకూడదని సూచించారు. లాడ్జిల్లో బస చేసే వారి ఆధార్, ఫోన్ నంబర్ వంటి వివరాలను నమోదు చేసుకోవడంతో పాటు సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసి నిరంతరం పనిచేసేలా చూడాలని తెలిపారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఫైర్ సేఫ్టీ పరికరాలను కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా గుడి, బడి, గ్రామపంచాయతీ పరిసరాల్లో పందులను పెంచుతున్న వారు వెంటనే వాటిని తొలగించాలని కలెక్టర్ ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు భద్రత పరంగా చర్యలు తీసుకోవాలని, స్థానిక మత్స్యకారులు తప్పనిసరిగా లైఫ్‌జాకెట్లు, ఇతర సేఫ్టీ పరికరాలు ఉపయోగిస్తూ భక్తులను బోట్ల ద్వారా సురక్షితంగా తరలించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది, హోటళ్లు, ఫంక్షన్ హాళ్లు, అన్నదాన సత్రాల నిర్వాహకులు, మత్స్యకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



**పుల్కల్ చౌటకూర్**

పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను సర్వనాశనం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ వైఖరిని నిరసిస్తూ..తెలంగాణ స్టేట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి గారి ఆధ్వర్యంలో పుల్కల్ చౌటకూర్ మండల్ హొన్నపూర్లోని పాలిటెక్నిక్ కాలేజ్ వద్ద ఆందోళన.

# మిషన్ భగీరథ లీకేజీలకు చెక్



- రంగంలోకి దిగిన పాలకవర్గం
- స్వయంగా లీకేజీ మరమ్మత్తు పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్, ఎం. అశోక్

**కోహీర్ ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**

సంగారెడ్డి జిల్లా కోహీర్ మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టారు. పలు ప్రాంతాల్లో మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్‌లలో లీకేజీలు ఏర్పడి నీరు వృథాగా పోతున్న విషయాన్ని గుర్తించి వెంటనే మరమ్మత్తులు ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం. అశోక్ స్వయంగా స్థలానికి చేరుకుని, JCB యంత్రాల సహాయం తో తవ్వకాలు జరిపి పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రతి వార్డులోనూ తాగునీటి సమస్యలు తలెత్తకుండా మంచినీటి సరఫరాను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. లీకేజీల వల్ల రహదారులు దెబ్బ తినకుండా మరమ్మత్తులు పూర్తయిన వెంటనే తవ్విన గుంతలను పూడ్చివేసి రోడ్లను బాగు చేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడమే తమ మొదటి కర్తవ్యమని నాయకులు స్పష్టం చేశారు. పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శుద్ధి చేసిన తాగునీటిని నిరంతరాయంగా అందించడమే తమ ప్రథమ ప్రాధాన్యత అని చైర్మన్ తెలిపారు.అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని వారు పేర్కొన్నారు.తాగునీరు అమూల్యమైనదని, ఎక్కడైనా లీకేజీలు లేదా తాగునీటి సమస్యలు గమనిస్తే వెంటనే మున్సిపల్ కార్యాలయానికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శశిధర్, వైస్ చైర్మన్ అన్నాన్ జావీద్, పారిశుధ్య కార్మికులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం ప్రారంభం



**ఊర్కొండ న్యూస్ 25 వుదయం ప్రతినిధి**

నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలంలో అన్ని గ్రామ పంచాయతీలు ఈరోజు వనమహోత్సవము సందర్భంగా ఊర్కొండ మండలము లో ఊర్కొండ గ్రామపంచాయతీ, ఉర్కొండపేట్గ్రామపంచాయతీలోమొక్కలునాటేకార్యక్రమమునకు హాజరు అయ్యి చెట్లను నాటడం జరిగిరినది. ఊర్కొండగ్రామపంచాయతీలో పోలీస్ స్టేషన్ నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉర్కొండ, డిఎస్పీ కల్వకుర్తి , పోలీస్ సిబ్బంది మరియు మండల పంచాయతీ అధికారి, ఎపిఒ, టిఎలు, ఊర్కొండ సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు, ఊర్కొండపేటగ్రామపంచాయతీ నందు డివిజినల్ పంచాయతీ అధికారి కల్వకుర్తి , గ్రామా సర్పంచ్, వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ,ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతము చేసినారు. అన్నిగ్రామ పంచాయతీలలు వనమహోత్సవకార్యక్రమము నిర్వహించినారు.

# ఉప్పల జెడ్పీ ఉన్నత పాఠశాలలో పర్యావరణం, ఆరోగ్యంపై అవగాహన



**అయిజ ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**

ఉప్పల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐఐటీ హైదరాబాద్ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు వాతావరణ మార్పులు, ప్రజల ఆరోగ్యం, దోమకాటు ద్వారా వ్యాపించే వ్యాధులు, మిషన్ లైఫ్ (లైఫ్‌స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్) అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, ఆరోగ్యకరమైన జీవన విధానంపై విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆయా అంశాలపై విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు బట్ట సంచులను పంపిణీ చేసి ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. బలరాం మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణం పరిశుభ్రంగా ఉండటంతో పాటు మంచి గాలి, వర్షపాతం సమతుల్యతకు దోహదపడుతుందని తెలిపారు. ఈ బృందానికి చెందిన డాక్టర్ కె. మధుసూదన్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకుని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దీప్తి, సంపత్‌రెడ్డి, ప్రవీణ్, పీహెచ్‌డీ స్కాలర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మిలాద్ వేడుకలకు సన్నాహాలు



- వేడుకలకు ఆదర్శ్ రెడ్డి రూ.75 వేల సాయం..

**వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి(ఆగస్టు 25)**

రామచంద్రపురం మండలం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరు కేసీఆర్ నగర్ ఫేజ్-1లో ఆగస్టు 26న నిర్వహించనున్న పవిత్ర మిలాద్ ఉన్ నబీ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డిని నిర్వాహకులు కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వేడుకల నిర్వహణకు తన వంతు సహకారంగా ఆదర్శ్ రెడ్డి రూ.75,000 విరాళాన్ని అందజేశారు. మహ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, సోదరభావం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆయన ఆకాంక్షించారు. ఆగస్టు 26న సాయంత్రం 7 గంటల నుంచి ఖురాన్ పఠనం, నాత్ కార్యక్రమం, సామూహిక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నిరంజన్, ఘోస్, మొయిజ్, తాహెర్, అసిఫ్, భారతి నగర్ డివిజన్ మైనారిటీ నాయకులు అజీముద్దీన్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# మిగిలిన ఐటీఐ సీట్లకు వాకిన్ అడ్మిషన్లు



**గద్వాల ఆగస్టు 25 (వుదయం కరస్పాండెంట్)**

గద్వాల జిల్లాలో 202627, 202628 విద్యా సంవత్సరాలకు సంబంధించి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ), ఐటీఐల్లో ఎన్‌సీవీటీ ప్యాటర్న్ కింద ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ కోర్సుల్లో మిగిలిన సీట్ల భర్తీకి వాకిన్ అడ్మిషన్లు నిర్వహించ నున్నట్లు ఐటీఐ ప్రిన్సిపల్, గద్వాల జిల్లా కన్వీనర్ మహమ్మద్ ఖలీమ్ తెలిపారు. ప్రభుత్వ ఐటీఐ గద్వాలలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ఎలక్ట్రానిక్ మెకానిక్ రెండేళ్ల కోర్సులు, మెకానిక్ డీజిల్ ఏడాది కోర్సు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే అడ్వాన్స్డ టెక్నాలజీ సెంటర్‌లో సిఎన్‌సి మిషన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, వర్చువల్ అనాలసిస్ అండ్ డిజైనర్, ఇంజనీర్ డిజైన్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు https://iti.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారు దరఖాస్తు కాపీతో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకుని ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు ఉదయం 11 గంటలలోపు సంబంధిత ఐటీఐ/ఏటీసీలో హాజరు కావాలని తెలిపారు.
తేదీల వారీగా హాజరైన విద్యార్థుల మెరిట్ ఆధారంగా, ఆ రోజు వరకు మిగిలి ఉన్న సీట్లకు మాత్రమే కౌన్సెలింగ్ నిర్వహిస్తామని వెల్లడించారు. మరిన్ని వివరాలకు 8341441763, 9640407866 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# రాష్ట్ర ఆదివాసీ చెంచు ఐక్య వేదిక ఆధ్వర్యంలో ధర్నా



**అచ్చంపేటఆగస్టు,25 (వుదయం ప్రతినిధి ):**

చెంచుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరులోని ఐటీడీఏ (పీవీటీజీ) కార్యాలయం ఎదుట మంగళవారం రాష్ట్ర ఆదివాసీ చెంచు ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆదివాసీ సంఘాల నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఐటీడీఏకు ఇప్పటివరకు రెగ్యులర్ ప్రాజెక్టు అధికారిని నియమించకపోవడంతో పాటు, అవసరమైన స్థాయిలో సిబ్బందిని కూడా కేటాయించలేదని వారు ఆరోపించారు. ఇప్పటి వరకు దాదాపు 30 విభాగంల లో ఖాళీ లు ఉన్నాయన్నారు.దీంతో చెంచుల సంక్షేమ పథకాల అమలు, సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు.
చెంచులకు ప్రత్యేక ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి, విద్య, వైద్యం, జీవనోపాధి తదితర రంగాల్లో చెంచులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఆదివాసీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టి వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలని కోరారు.ధర్నాలో చెంచు, తోటి, కోలం, కొండారెడ్డి తెగలకు చెందిన ఆదివాసీ ప్రతినిధులు పాల్గొన్నారు. చెంచు ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముర్ల రమేష్‌రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మడారి మంజుల, వర్కింగ్ సెక్రటరీ కురిసెంగ వేణు, తోటి సంఘం నాయకులు నైతం రమేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కలే మానవ మనుగడకు మూలాధారం



- భావితరాలకు పచ్చని భవిష్యత్తు అందించడమే లక్ష్యం..
- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే..

**(వుదయం,హైదరాబాద్ ):**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎర్రగడ్డ ఛాతీ వ్యాధుల ఆసుపత్రి ఆవరణలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్ గారు మొక్కలు నాటారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..మానవ మనుగడకు మొక్కలు ఎంతో కీలకమని, స్వచ్ఛమైన గాలి, పర్యావరణ పరిరక్షణతో పాటు భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు..మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు..పర్యావరణ పరిరక్షణలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని మరింత పచ్చదనంతో నింపేందుకు ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి కృషి చేయాలని ఎమ్మెల్యే గారు కోరారు..ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, వైద్య సిబ్బంది, జీహెచ్ఎంసీ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# బాలికల గురుకుల హాస్టల్‌లో విషాదం

- మూడంతస్తుల నుండి దూకిన 7వ తరగతి బాలిక
- తీవ్రంగా గాయపడిన విద్యార్థిని
- ఆందోళనకు గురైన విద్యార్థుల తల్లిదండ్రులు

**మిరుదొడ్డి, ఆగస్టు 25, వుదయం:**

మిరుదొడ్డి బాలికల గురుకుల హాస్టల్‌లో మంగళవారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఉదయం స్నానానికి వెళ్లిన సమయంలో ఓ బాలిక మూడంతస్తుల భవనం పై నుండి దూకింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడింది. బాలిక భూంపల్లి గ్రామానికి చెందిన ఏడో తరగతి విద్యార్థినిగా గుర్తించారు. ఈనెల 17వ తేదీనే ఏడో తరగతిలో చేరేందుకు హాస్టల్ లో ప్రవేశం పొందినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. బాలిక దూకిన వెంటనే గమనించిన తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు అప్రమత్తమయ్యారు. 108 అంబులెన్స్ సహాయంతో బాలికను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించడం జరిగింది. హాస్టల్‌లో చదవడం ఇష్టం లేకనే బాలిక ఈ నిర్ణయం తీసుకుంది అనే కోణంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే విద్యార్థిని అసలు కారణాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఘటనతో మిగతా విద్యార్థులు, తల్లిదండ్రులు ఉలిక్కిపడ్డారు. హాస్టల్ వద్దకు పెద్ద ఎత్తున తల్లిదండ్రులు చేరుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.
విద్యార్థిని తీవ్రంగా గాయపడిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో విద్యార్థిని పరామర్శించారు. అనంతరం మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు.

# ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



- అసిస్టెంట్ కుక్ 2, వెట్ స్వీపర్ పోస్టులు ఖాళీ

**దౌల్తాబాద్ ఆగస్టు 25( వుదయం):**

రాయపోల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో అసిస్టెంట్ కుక్-2, వెట్ స్వీపర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఎస్. రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. అభ్యర్థులు ఏడో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. దరఖాస్తుతోపాటు ఆధార్‌కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫొటో సమర్పించాలని సూచించారు.అసిస్టెంట్ కుక్ పోస్టులకు 360 మంది విద్యార్థులకు వంట చేయగల సామర్థ్యం కలిగి ఉండాలని తెలిపారు. అర్హులైన మహిళలు ఆగస్టు 25 నుంచి 31వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కేజీబీవీ పాఠశాలలో నేరుగా దరఖాస్తులు సమర్పించాలన్నారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం ఇంటర్వ్యూ, డెమో నిర్వహించి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు.అర్హత ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ కోరారు. మరిన్ని వివరాలకు రాయపోల్ కేజీబీవీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనను బీజేపీ అడ్డుకుంది




- జగ్గారెడ్డి

**సంగారెడ్డివుదయం :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా అభివృద్ధి కోసం చేపట్టిన అమెరికా పర్యటనను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకుందని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి ఆరోపించారు. సీఎం పర్యటన విజయవంతం కాకుండా కేంద్రం కుట్ర చేసిందని విమర్శించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు స్వేచ్ఛగా మాట్లాడే హక్కుతో పాటు ధర్నాలు, నిరసనలు చేపట్టే అవకాశం కల్పించిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, రుణమాఫీ, సన్నబియ్యం పంపిణీ, స్మార్ట్ రేషన్ కార్డుల వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అమెరికా పర్యటనకు సీఎం బయలుదేరిన తర్వాత కేంద్రం అడ్డుకోవడంపై బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ గతంలో పాకిస్థాన్‌కు వెళ్లిన విషయంపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ముందుగా ప్రధాని పర్యటనపై సమాధానం చెప్పిన తర్వాతే రేవంత్ రెడ్డి పర్యటనపై విమర్శలు చేయాలని సూచించారు.రాహుల్ గాంధీ నాయకత్వం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి పూర్తి నిబద్ధత ఉందని, ఆయన కాంగ్రెస్‌లోనే కొనసాగుతారని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి విషయంలో బీజేపీ నేతలు అనవసర ఊహాగానాలు చేయవద్దని అన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇయ్యాలే



- ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్

**వుదయం, చిన్నకోడూరు**

అర్హులైన ప్రతి ఒక్కరికి డిజిటల్ రేషన్ కార్డులను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దకోడూరులో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో రేషన్ కార్డులు ఇవ్వడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ పథకాలకు లబ్దిదారులు దూరమయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు పేదల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సలీమ్, సర్పంచ్ సునీత, కాంగ్రెస్, నాయకులు సామల సంతోష్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పర్శరాం,పొన్నాల రాజేష్,కొమ్ము ప్రశాంత్, హరీ బాబు, చంద్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



- తిమ్మాపూర్‌లో ఘనంగా వన మహోత్సవం
- పాలకవర్గం, గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటిన ఎంపీడీఓ

**వుదయం, దుబ్బాక**

పర్యావరణ పరిరక్షణ కోసం విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ లలితకుమారి సూచించారు. మంగళవారం తిమ్మాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ లలితకుమారి మాట్లాడుతూ.. నాటిన ప్రతి మొక్కకు క్రమం తప్పకుండా నీరు అందించి, పశువుల నుంచి రక్షణ కల్పించాలని సూచించారు. మొక్కలు పెద్ద చెట్లుగా ఎదిగే వరకు సంరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. రైతులు, మహిళా సంఘాలు, యువత, విద్యార్థులు, గ్రామస్తులు వన సంరక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్, ఎంపీవో నరేష్, ఎంఈఓ జే. ప్రభుదాస్, ఉపసర్పంచ్ వన్నెల విజయ్, గ్రామ కార్యదర్శి కె. రంజిత్, వార్డు సభ్యులు, అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రేటర్ హైదరాబాద్



## ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు ఘన సన్మానం

- ప్రజా సేవకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్..
- అభినందనల వెల్లువ

ముషీరాబాద్,ఆగస్టు25 (ఉదయం)



ముషీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ క్రిస్ హోలీ స్పిరిట్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసిన సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు ఘన సన్మానం నిర్వహించారు.తెలంగాణ గంగపుత్ర ఆత్మగౌరవ భవనం ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం సిద్ధంశెట్టి టవర్స్ అపార్ట్‌మెంట్‌లో రామచందర్, ఆర్కే ప్రసాద్ అధ్యక్షతన ప్రత్యేక అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా అభినందించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని, ప్రజల ఆదరణతో మరింత బాధ్యతగా పనిచేస్తున్నానని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ప్రజల అభిమానం, సేవలకు లభించిన గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ ముషీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జై సింహా, కలిసేటి భీమ్‌రాజ్, నిమ్స్ రిటైర్డ్ సెక్యూరిటీ అధికారి బంగారి ఉమేష్, ముఠా నరేష్, విద్యాసాగర్, సాయి, హనుమంతు, పూసరాజు, నాగుల ప్రకాష్, డి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**విద్యార్థులు పుట్టిన రోజున మొక్క నాటి సంరక్షించాలి: పీసీసీఎఫ్ వినయ్ కుమార్**

రంగారెడ్డి జిల్లా ఆగస్టు 25 (ఉదయం ప్రతినిధి):

వన మహోత్సవంలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ వినయ్ కుమార్, ఐఎఫ్ఎస్ అన్నారు.వన మహోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా MJPTBCWREIS (బాలుర పాఠశాల & జూనియర్ కళాశాల) ప్రాంగణంలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీఎఫ్ వినయ్ కుమార్ మాట్లాడుతూ, వన మహోత్సవంలో భాగంగా సెప్టెంబర్ నెలాఖరు వరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా లక్ష మొక్కలు నాటడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని, అందులో భాగంగా MJPTBCWREIS ప్రాంగణంలో 2,200 మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు.మొక్కలు నాటడం కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యతగా భావించకుండా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ప్రజలందరి భాగస్వామ్యంతో జిల్లాను మరింత



పచ్చదనంతో నింపాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రతి విద్యార్థి తన పుట్టినరోజు సందర్భంగా కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఈ అలవాటును జీవితాంతం కొనసాగించాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు.

మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, నాటిన మొక్కలను సంరక్షించడం అంతకంటే ముఖ్యమని ఆయన అన్నారు. మొక్కలు నాటిన తర్వాత వాటిని పట్టించుకోకుండా వదిలేయకుండా, వాటికి క్రమం తప్పకుండా నీరు పోసి సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ వినయ్ కుమార్, ఐఎఫ్ఎస్, చార్మినార్ సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ డా. ప్రియాంక వర్గీస్, ఐఎఫ్ఎస్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్ర రెడ్డి, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశీష్ సింగ్, ఐఎఫ్ఎస్‌లతో పాటు పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## హాఫీజ్‌పేట్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ





రంగారెడ్డి జిల్లా ఆగస్టు 25 (ఉదయం ప్రతినిధి)

జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. స్వర్ణ కుమారి హాఫీజ్‌పేట్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించి, అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హాజరు, ఓపీ సేవలు, మందుల లభ్యత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి రోగికి సకాలంలో వైద్య సేవలు, అవసరమైన మందులు మరియు ఆరోగ్య సలహాలు అందించాలని, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి శ్రీ అక్రమ్, నేషనల్ హెల్త్ మిషన్ అధికారి డా. జ్యోతి బాయి పాల్గొన్నారు.ప్రజారోగ్య పరిరక్షణలో అర్బన్ హెల్త్ సెంటర్ల పాత్ర కీలకమని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ఆరోగ్య శాఖ ప్రధాన లక్ష్యమని డా. స్వర్ణ కుమారి పేర్కొన్నారు.

## చేవెళ్ల 17వ వార్డులో పారిశుధ్య పండుగ

## ఎనిమిదేళ్ల చెత్తకు స్వస్తి!

- సొంత ఖర్చులతో జేసీబీ సహాయంతో చెత్తను తొలగించిన కౌన్సిలర్ కృష్ణ నాయక్
- పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత.. చెత్తను మున్సిపల్ బండిలోనే వేయాలి: 17వ వార్డ్ కౌన్సిలర్ కృష్ణ నాయక్

చేవెళ్ల, ఆగస్టు 25 (ఉదయం)



చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో మంగళవారం గత ఎనిమిదేళ్లుగా పేరుకుపోయిన చెత్తను కౌన్సిలర్ కృష్ణ నాయక్ సొంత ఖర్చులతో జేసీబీ సహాయంతో తొలగించారు.ఎన్నో సంవత్సరాలుగా చెత్త పేరుకుపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కౌన్సిలర్ స్వయంగా స్పందించి పారిశుధ్య చర్యలు చేపట్టారు.సాయంత్రం జేసీబీని ఏర్పాటు చేసి చెత్తను పూర్తిగా తొలగించడంతో ఎన్నో ఏళ్లుగా చెత్తతో నిండిపోయిన ప్రదేశం ఒక్కసారిగా శుభ్రంగా మారింది. చెత్తను తొలగించి సంబంధిత డంపింగ్ యార్డుకు తరలించారు.ఈ సందర్భంగా 17వ వార్డు కౌన్సిలర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ... ప్రజలు పరిశుభ్రత విషయంలో మరింత బాధ్యతగా వ్యవహరించాలని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కౌన్సిలర్ కృష్ణ నాయక్ సూచించారు."కాలనీ వాసుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడం వల్ల దోమలు, ఈగలు పెరిగి అనేక అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలి" అని ఆయన సూచించారు.అలాగే ఇకపై చెత్తను రోడ్ల పక్కన, ఖాళీ ప్రదేశాల్లో పడేయకుండా మున్సిపల్ అధికారులు సూచించిన ఉదయం వేళ చెత్త బండిలోనే చెత్త వేయాలని కాలనీ వాసులకు కౌన్సిలర్ విజ్ఞప్తి చేశారు.ప్రజల సహకారంతోనే వార్డును పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.గత ఎనిమిదేళ్లుగా పేరుకుపోయిన చెత్తను సొంత ఖర్చులతో తొలగించి వార్డును శుభ్రం చేయడంపై స్థానికులు కౌన్సిలర్ కృష్ణ నాయక్‌ను అభినందించారు. వార్డు అభివృద్ధితో పాటు పారిశుధ్యానికి కూడా ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతానని కౌన్సిలర్ తెలిపారు.

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్

శంకర్ పల్లి ఆగస్టు 25 (ఉదయం)



శంకర్ పల్లి మండలం పర్వేద గ్రామంలో మంగళవారం వన మహోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న మాస్ ప్లాంటేషన్ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురేందర్ గౌడ్ పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని సూచించారు.

మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.అదేవిధంగా పర్వేద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కూడా సర్పంచ్ సురేందర్ గౌడ్ మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ



- ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి రమేష్

హైదరాబాద్ ఉదయం.

న్యూస్ ప్రతినిధి:ఈ రోజు హైదరాబాద్ జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు ఇవ్వడం జరిగింది అనంతరం కాటూరి రమేష్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మహిళలకి అందేలా కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారి ఆశయం కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేయటమే వారి లక్ష్యం కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళ గ్రూప్ సభ్యులు మహేశ్వరి,యాదమ్మ, జ్యోతి, మంగమ్మ, వసుంధర, తదితరులు పాల్గొన్నారు

## నిరాహార దీక్షకు గడ్డపోతారం బిజెపి నాయకుల సంఘీభావం



జిన్నారం ఆగస్టు 25(ఉదయం ప్రతినిధి)

ఫీజుల బడాయి బిజెపి లడాయి నినాదంతో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి పిలుపుమేరకు రెండు రోజుల నిరాహార దీక్ష కు గడ్డపోతారం మున్సిపల్ బిజెపి నాయకులు సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం గడ్డపోతారం మున్సిపాలిటీ బిజెపి కన్వీనర్ అధ్యక్షుడు మద్దూరి రాజు ఆధ్వర్యంలో నాయకులు నాంపల్లి దీక్షకు తరలివెల్లి సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పై నిరసన వ్యక్తం చేశారు. దాదాపు 15 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయకుండా 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శి మద్దూరి మాణిక్యం శక్తి కేంద్రం ఇంచార్జ్ మద్దూరి పటేల్ బాలయ్య బూత్ అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేదిక్ సైన్స్‌పై సుఖేష్ శర్మ పరిశోధనలకు యోగి ఆదిత్యనాథ్ ప్రశంసలు

- వేద రహస్యాలను ఆధునిక సమాజానికి అందించేలా ఐదు విభాగాల్లో పుస్తకాల రచన

హైదరాబాద్ ఆగస్టు 25 (ఉదయం)

భారతీయ వేద విజ్ఞానం, యజుర్వేదం, ఆగమశాస్త్రాలపై విశేష పరిశోధనలు చేస్తున్న బ్రహ్మశ్రీ ఈశ్వరగారి సుఖేష్ శర్మ రచించిన 'వేదిక్ సైన్స్' ఐదు విభాగాల పుస్తకాలను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుఖేష్ శర్మతో సుమారు 20 నిమిషాల పాటు వేద విజ్ఞానం, యజ్ఞ యాగాది క్రతువులు, వేదాలలో నిక్షిప్తమైన శాస్త్రీయ అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం తరఫున నిర్వహించిన పలు యజ్ఞ యాగాది క్రతువులకు సుఖేష్ శర్మ ఆధ్వర్యం వహించినట్లు తెలిపారు.






వేదాలలో నిక్షిప్తమై ఉన్న అనేక ప్రాచీన జ్ఞాన, శాస్త్రీయ రహస్యాలను ప్రస్తుత సమాజానికి అర్థమయ్యే విధంగా అందించాలనే ఉద్దేశంతో ఆయన 'వేదిక్ సైన్స్'ను ఐదు విభాగాలుగా రచించినట్లు పేర్కొన్నారు.

పుస్తకాలతో పాటు వాటికి సంబంధించిన పరిశోధనా నివేదికలను కూడా ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పరిశీలించినట్లు సుఖేష్ శర్మ తెలిపారు. పరిశోధన అంశాలపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి, మరింత లోతైన పరిశోధనలు కొనసాగించేందుకు బనారస్ విశ్వవిద్యాలయంలో సంబంధిత అధికారులతో సమన్వయం చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు.

భారతీయ ప్రాచీన వేద విజ్ఞానాన్ని ఆధునిక శాస్త్రీయ దృక్పథంతో పరిశోధించి ప్రపంచానికి పరిచయం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా చర్చ జరిగినట్లు తెలిపారు. వేదాలు కేవలం ఆధ్యాత్మిక గ్రంథాలు మాత్రమే కాకుండా, వాటిలో అనేక శాస్త్రీయ అంశాలు, జ్ఞాన సంపద నిక్షిప్తమై ఉన్నాయని సుఖేష్ శర్మ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ పీఠ అధ్యక్షులు శ్రీ బైలూరు యోగేష్ ప్రభు, తెలంగాణ సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీ శంకర్ స్వామీజీ అందించిన సహకారాన్ని సుఖేష్ శర్మ ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు. వారి ప్రోత్సాహం, సహకారం లేకుండా తాను ఈ స్థాయిలో పరిశోధనలు కొనసాగించలేకపోయేవాడినని ఆయన పేర్కొన్నారు.

వేద విజ్ఞానంపై మరిన్ని పరిశోధనలు కొనసాగిస్తూ, భారతీయ ప్రాచీన జ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించడమే తన లక్ష్యమని సుఖేష్ శర్మ తెలిపారు.

## మొక్కలను నాటి వాటిని సంరక్షించాలి

- మున్సిపల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్
- వన మహోత్సవంలో మెగా ప్లాంటేషన్.. పట్టణాన్ని పచ్చదనంగా తీర్చిదిద్దుతాం

శంకర్‌పల్లి ఆగస్టు 25 (ఉదయం)

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శంకర్‌పల్లి పట్టణ పరిధిలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న రిజిస్ట్రేషన్ ఆఫీసు వెనక ఉన్న వెంచర్‌లో మెగా ప్లాంటేషన్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చైర్మన్, మున్సిపల్ కమిషనర్ యోగేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజలందరూ మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షణలో మొక్కల పాత్ర ఎంతో కీలకమని చైర్మన్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తికాదని, వాటిని క్రమం తప్పకుండా సంరక్షించి పెద్ద చెట్లుగా ఎదిగేలా చూడాలని సూచించారు. పట్టణంలో పచ్చదనం పెంచేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. వన మహోత్సవం కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెరిగితే పట్టణ వాతావరణం ఆహ్లాదకరంగా మారడంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందుతుందని అన్నారు. పట్టణంలోని ఖాళీ ప్రదేశాలు, రోడ్ల వెంట, ఇతర అనువైన ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాల్లో



కూడా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పర్యావరణ

పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావించి అందరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు ప్రశాంత్, అశోక్, ఫైముదా బేగం సమీ, గిరిజ చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఖరీఫ్, రబీ సీఎంఆర్ డెలివరీలను సకాలంలో పూర్తి చేయాలి

రంగారెడ్డి జిల్లా,ఆగస్టు 25 (ఉదయం)

- సీఎంఆర్‌ను ఎఫ్‌సీఐకి డెలివరీ చేయడాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలి: అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి



మంగళవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి కస్టమ్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి, ఖరీఫ్, రబీ 2025-26 సంవత్సరాలకు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (CMR) డెలివరీల పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖరీఫ్, రబీ 2025-26కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ డెలివరీలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని మిల్లర్లను ఆదేశించారు. ముఖ్యంగా రా సీఎంఆర్‌ను భారత ఆహార సంస్థ (FCI)కు డెలివరీ చేయడాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు.మిల్లర్లు తమ వద్ద ఉన్న పెండింగ్ సీఎంఆర్‌ను వెంటనే డెలివరీ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. సీఎంఆర్ డెలివరీలలో జాప్యం లేకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.సమావేశంలో DCSO వనజాత, DMCS హరీష్, సంబంధిత శాఖల అధికారులు, కస్టమ్ మిల్లర్లు పాల్గొన్నారు.

## చేవెళ్ల మున్సిపల్‌లో వనమహోత్సవం

- ఇంటింటికీ మొక్కల పంపిణీ.. పచ్చదనం పరిరక్షణకు ప్రజలంతా భాగస్వాములు కావాలి:
- చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి

చేవెళ్ల,ఆగస్టు25(ఉదయం)

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో



ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.పచ్చదనాన్ని పెంపొందించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించడం, భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.."ప్రతి ఇంటా ఒక మొక్క..ప్రతి కుటుంబం పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి" అనే సందేశంతో ప్రజల్లో మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని చిన్ననాటి నుంచే పిల్లల మాదిరిగా సంరక్షించాలని ఆమె సూచించారు. చెట్ల పెంపకం ద్వారా



చేవెళ్ల పట్టణాన్ని మరింత పచ్చగా, పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటిన చైర్‌పర్సన్

చేవెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్‌తో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ రెడ్డి,సబ్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు, పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.మొక్కలను సంరక్షించినప్పుడే వనమహోత్సవం కార్యక్రమం ఆశించిన ఫలితాలను అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్,కాసుల రాములు గౌడ్ మున్సిపల్ కమిషనర్,బి.యాదగిరి కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల RPలు, మున్సిపల్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE MACT-CUM-III ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD MVOP.NO. 897 OF 2025**

**Between :**
Nanavath Amulya being minor rep.by her Mother and Natural Guardian Smt.N.Shanthi .... Petitioner

**AND**
A. N. Sanitation & Others ...Respondents

**To,**
1. A.N. Sanitation, rep. by its owner Amit Kumar S/o. Lakshmeshwer Roy, Aged: 40 years, Occ: Owner of Vehicle Br. No. TS08 HK 4141, R/o. Afcons Prestige Apartments, Plot No. 68 & 69, Padmanagar colony, Phase-I, Near Venkateshwara Temple, Chinthal, Jeedimetla, Post HMT Township, Hyderabad, Telangana, Pin No.500054 ...Respondent No.1.
2. Dhaneshwar Kumar S/o. Ravindra Ram Aged: 29 years, Occ: Driver of Vehicle Br. No.TS08 HK 4141, R/o. Afcons Prestige Apartments, Plot No.68 & 69, Padmanagar colony,Phase-I, Near Venkateshwara Temple, Chinthal, Jeedimetla, Post HMT Township,Hyderabad, Telangana, PiNo.500054. ...Respondent No.3

Please take notice that the above named Petitioner have filed above MVOP on the file of III Addl. Chief Judge, C.C.C., Hyderabad, against you and another for claiming compensation forthe injury of the Nanavath Amulya, D/o. N. Hemanth Kumar, in road accident caused by the driver of Vehicle Br. No. TS08 HK 4141. The Hon'ble court was pleased to posted the above case to 31-08-2026 for your appearance. Therefore, you are hereby requested to appear before the above said court on 31-08-2026 at 10.30 a.m. either in person or through an advocate duly instructed and file your counter if any. Failing which the matter will be heard in your absence.

//BY THE ORDER OF COURT//

Sd/-
**Mr. P. NARASIMHA, Advocate Residence-cum-Office: H.No.13-68/A/1, Plot No.68, Road No.6, CMR colony, Almasguda village, Balapur Mandal, R.R. District, Hyderabad, T.S. Pin: No.500058, Cell No.9849645959. Council for the Petitioner.**




మునుపటిలా పని చేయలేకపోతున్నా...

"నేను చేయాలనుకున్నంత కాలం పనిచేశాను. ప్రస్తుతం నేను మునుపటిలా పనిచేయలేకపోతున్నా. ప్రజాపనుల్లో ప్రమేయం తగ్గిపోయింది. ఆ పనిని కొత్త తరాలకు అప్పగించాలి. కొత్తవారికి సీనియర్లు మార్గనిర్దేశం చేస్తున్నారు. నేను గత 30 ఏళ్లుగా ప్రజాజీవితంలో ఉన్నాను. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. అవార్డులూ అందుకున్నాను..భవిష్యత్‌లో అభివృద్ధి పనుల సంఖ్య మరింత పెరుగుతుంది. మహారాష్ట్రలో ప్రతి ఆదివాసీ గ్రామానికి విద్యుత్ సదుపాయాన్ని కల్పించడమే నా లక్ష్యం."

-నితిన్ గడ్కరీ, కేంద్ర మంత్రి

## వేమన' పద్యం

అల్పజాతివానికధికారమిచ్చిన
దొడ్డవారినెల్ల తొలగగొట్టు
చెప్పు తినెడు కుక్క చెరకు తీపెరుగునా?
విశ్వదాభిరామ! వినురవేమ!



# సంపాదకీయం

## అమెరికాకు అప్పుల ముప్పు...

అమెరికా అంటే చాలా మందికి గొప్ప! అలాంటి వారందరూ పండగ చేసుకోవాల్సిన మరో "ఘనత"ను అది సాధించింది. డొనాల్డ్ ట్రంప్ ఏలుబడిలో తొలిసారిగా జీడీపీని మించి మంగళవారం నాడు రికార్డుస్థాయిలో అప్పు నలభై లక్షల కోట్ల డాలర్లను దాటింది. రిపబ్లికన్,డెమొక్రటిక్ పార్టీలు రెండూ దొందూదొందే. వాటి పాలనలో 2016 నుంచి పదేండ్లలో అప్పు రెట్టింపై సామాన్యుల సంక్షేమానికి ప్రమాద ఘంటికలను మోగించింది. దేశ రక్షణ శాఖ బడ్జెట్‌ను మించి అప్పుల అసలు, వడ్డీ చెల్లించాల్సి వస్తోంది. ఎందుకీ పరిస్థితి తలెత్తిందంటే కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు వారికి పన్ను తగ్గింపు రాయితీలు ఒక ప్రధాన కారణంగా చెబుతున్నారు. కరోనా సమయంలో తీసుకున్న చర్యల కారణం గా రెండేండ్లలో పెద్ద మొత్తం లో అప్పులు తీసుకోవ టంతో కొండలా పెరిగిందని చెప్ప టం అర్థరహితమే. ఈ ఏడాది జనవరినెలలోనే 39 నుంచి 40లక్షల కోట్లకు పెరిగింది. రెండవ సారి ట్రంప్ అధికారం స్వీకరించిన 2025 జనవరి నుంచి ఇప్పటి వరకు 3.8లక్షల కోట్ల డాలర్ల మేర అప్పు పెర్గగా, మిగిలిన పాలనా కాలంలో మరో 4.7లక్షల కోట్లు చేయనున్న ట్లు అంచనా వేస్తున్నారు. దీనికి దివాలా కోరు విధానాలు తప్ప చెప్పేందుకు ఎలాంటి సాకు లేదు. అమెరికా చరిత్రలో తొలిసారిగా నెలవారీ లోటు జులై నెలలో 432 బిలియన్ డాలర్లుగా నమోదైంది. వచ్చే నెలాఖరుకు ఏడాది కాలంలో మొత్తం లోటు రెండు లక్షల కోట్ల డాలర్లకు చేరనుంది. కార్పొరేట్లకు రాయితీలు ఇచ్చి తగ్గిన రాబడిలోటును పూడ్చుకో నేందుకు,ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు అప్పులు చేస్తుండటంతో ఇప్పుడు జులైనాటికి 1.12లక్షల కోట్ల డాలర్ల వడ్డీ, అసలును చెల్లించారు, ఏడాది మొత్తానికి 1.37లక్షల కోట్ల డాలర్లకు చేరనుంది. ఇది వైద్య, ఆరోగ్య సంరక్షణకు చేస్తున్నదానికంటే ఎక్కువ అంటే పరిస్థితి ఎంత ప్రమాదకరంగా మారనున్నదో అర్థం చేసుకోవచ్చు. ఉరిమి ఉరిమి మంగలం మీద పడ్డట్టు అప్పుల భారం పెరిగితే స్వయంగా ఒక పెద్ద కార్పొరేట్ అధిపతి అయిన ట్రంప్ లేదా మరొకరో సామాన్యుల సంక్షేమానికి కోత పెట్టటం తప్ప ధనికుల జోలికిపోరు. జీడీపీకి సమంగా రుణ భారం పెరిగింది, రానున్న రోజుల్లో అధికంగా పెరగటం తప్ప తగ్గేతీరు కనిపించటం లేదు.దీంతో రానున్న రోజుల్లో ఆర్థిక వ్యవస్థ తలెత్తే ముప్పు గురించి నిపుణులు చేస్తున్న హెచ్చరికలను ట్రంప్ ఏమాత్రం పట్టించుకోవటంలేదు. రష్యాను దెబ్బతీసేందుకు ఉక్రెయిన్ను పావుగా దాని మీద ప్రయోగిస్తున్న అమెరికా, ఐరోపా దేశాలకు అవుతున్న యుద్ధ ఖర్చులు ఎంతగా పెరుగుతున్నాయో తెలిసిందే.ఈ భారాలను భరించేందుకు కార్పొరేట్లు ఏమాత్రం అంగీకరించవు. అప్పులు పెరిగితే వచ్చే అనర్థాలు ఒక రోజు వెనుకా ముందు తప్ప ప్రతి దేశానికీ తప్పవు. ప్రభుత్వ అప్పులు పెరిగితే వనరులు తగ్గి ప్రయివేటు పెట్టుబడులకు కొరత పెరుగుతుంది, అది వడ్డీరేట్లు అధికం కావటానికి దారితీస్తుంది. పెట్టుబడి తగ్గి అది కార్మికుల ఉత్పాదక మీద ప్రతికూల ప్రభావం చూపుతుంది, వేతనాలు తగ్గుతాయి. అమెరికాలో ఈ పరిస్థితి కారణంగా 2025 నుంచి 2055 నాటికి కార్మికుల రాబడి వృద్ధి 16శాతం తగ్గుతుందని అంచనా. రానున్న పదేండ్లలో అసలు, వడ్డీ చెల్లింపులు 76శాతం పెరుగుతాయి. దాన్ని పూడ్చుకోవా లంటే సంక్షేమ పథకాలకు కోత పడుతుంది. గృహ, కార్లు, విద్యా ర్థి, క్రెడిట్ కార్డు, వాణిజ్య రుణ వడ్డీ రేట్లు మోత మోగు తాయి. ఇవన్నీ కూడా జనజీవితాలను ప్రతికూలంగా ప్రభావితం చేసేవే. ఇప్పుడు చేసే అప్పు రానున్న తరాల మీద భారం మోపుతుంది. డొనాల్డ్ ట్రంప్ దివాలా కోరు విధానాల కారణంగా పెరుగుతున్న అప్పుల ముప్పు గురించి చెప్పుకున్న తరువాత అతగాడి జిగినీ దోస్త్ నరేంద్రమోడీ ఘనత గురించి చెబితే తప్ప సంపూర్ణం కాదు. పదేండ్లలో అమెరికా అప్పు రెట్టింపైతే అక్కడి ఆర్థికవేత్తలు గగ్గోలు పెడుతున్నారు. తాను అధికారానికి వచ్చి నపుడు రెండు లక్షల కోట్ల డాలర్లుగా ఉన్న జీడీపీని నాలుగు లక్షల కోట్లకు పెంచి ప్రపంచంలో పద కొండు నుంచి ఐదవ స్థానానికి చేర్చినట్లు మోడీ గొప్పగా చెప్పుకుంటారు. కానీ తన ఏలుబడిలో 2014లో కేంద్ర ప్రభుత్వ అప్పు 55 లక్షల కోట్ల నుంచి ఇప్పుడు 200లక్షల కోట్లకు పెరిగింది. ఎప్పు డైనా, ఎక్కడైనా దేశాన్ని అప్పుల ఊబిలోకి ఏడాదికే డాది దించుతున్న ఈ "ఘనత" గురించి ప్రస్తావించారా? పన్నెండేండ్లలో అప్పుల చెల్లింపు 4.02లక్షల కోట్ల నుంచి 202627 బడ్జెట్‌లో 14.04లక్షల కోట్లకు చేరింది. ఈ మొత్తం కేంద్ర బడ్జెట్‌లో నాలు గోవంతు కాగా ప్రభుత్వ రాబడిలో నలభై శాతం. మోడీ దేశాన్ని ఎటు తీసుకుపోతున్నట్లు?

### రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# రాజకీయ ఖైదీల విడుదలకు కొత్త భాష కావాలి..!

రాజకీయ ఖైదీల విడుదల కోసం మరోసారి ఒక చర్చ మొదలవుతోంది. జైళ్లలో ఏళ్లుగా విచారణ ఖైదీలుగా ఉన్నవారిని విడుదల చేయాలని, యూఏపీఏ కేసులను ఎత్తివేయాలని, ప్రజా ఉద్యమకారులు, మేధావులు, రచయితలు, న్యాయవాదులు, జర్నలిస్టులు, ఆదివాసీలు, మైనార్టీలపై నమోదైన కేసులను సమీక్షించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. వీటిని స్వాగతించాల్సిందే. ఈ డిమాండ్ల వెనుక ఉన్న మానవీయ ఆవేదనను కూడా కొట్టిపారేయలేం. ఒక మనిషి నేరం నిరూపించబడకముందే సంవత్సరాల తరబడి జైలులో ఉండటం న్యాయవ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను ప్రశ్నించే పరిస్థితి. కానీ ఈ సమస్యను కేవలం "రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి" అనే నినాదం దగ్గరే ఆపేస్తే, అసలు ప్రశ్నకు సమాధానం దొరకదు. ఇప్పుడు ఈ ఉద్యమానికి కొత్త భాష అవసరం. కొత్త కార్యాచరణ అవసరం. ముఖ్యంగా యూఏపీఏ బాధితుల అనుభవాలను కేంద్రంగా చేసుకుని, ప్రతి కేసును శాస్త్రీయంగా, న్యాయపరంగా, పారదర్శకంగా సమీక్షించే విధానం కోసం డిమాండ్ చేయాల్సిన సమయం వచ్చింది.అందులో మొదటి ప్రశ్న చాలా సూటిగా ఉంది.

మావోయిస్టు ఉద్యమం లేదని ప్రభుత్వాలే ప్రకటిస్తున్నప్పుడు, ఆ ఉద్యమంతో సంబంధం ఉందనే ఆరోపణలపై ఇంకా జైళ్లలో ఉన్నవారి కేసుల భవిష్యత్తు ఏమిటి..? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పకుండా రాజకీయ ఖైదీల సమస్యను పరిష్కరించామని చెప్పడం సాధ్యం కాదు. మావోయిస్టు ఉద్యమం ముగిసిందని ప్రకటించడం ఒక రాజకీయ, భద్రతా అంచనా కావచ్చు. దాని ఆధారంగా ప్రతి కేసు స్వయంచాలకంగా రద్దు కావాల్సిన అవసరం లేదు. కానీ పరిస్థితులు మారిపోయినప్పుడు పాత కేసులను కూడా అదే దృష్టితో కొనసాగించడం ఎంతవరకు సమంజసం అన్నది మాత్రం పరిశీలించాలి. ఒకప్పుడు ఒక సంస్థతో సంబంధం కలిగి ఉన్నాడనే ఆరోపణ ఉండవచ్చు. కానీ ఇప్పుడు ఆ వ్యక్తిపై నిర్దిష్టంగా ఉన్న నేరం ఏమిటి..? దానికి ఆధారాలు ఏమిటి..? అతని మీద హింసాత్మక చర్యకు సంబంధించిన ఆరోపణ ఉందా..? విచారణ ఎందుకు పూర్తికాలేదు..? సంవత్సరాల నిర్బంధానికి ఇంకా న్యాయపరమైన అవసరం ఉందా..? ఇవి మావోయిస్టు అనుకూల ప్రశ్నలు కావు. ఇవి న్యాయపరమైన ప్రశ్నలు.

ఒక వ్యక్తిపై కేసు నమోదవడం ఒక విషయం. నేరం నిరూపించబడటం మరో విషయం. ఈ రెండింటి మధ్య ఉన్న దూరాన్ని న్యాయవ్యవస్థ కాపాడాలి. లేకపోతే విచారణ ఖైదీగా గడిపిన సంవత్సరాలే ఒక విధమైన శిక్షగా మారిపోతాయి. చివరకు కేసు బలహీనపడినా, నిర్దోషిగా విడుదలైనా, అతను కోల్పోయిన జీవితాన్ని ఎవరు తిరిగి ఇస్తారు..? అందుకే యూఏపీఏ వంటి కఠిన చట్టాల విషయంలో "కేసు ఉంది" అనే ఒక్క మాట సరిపోదు. కేసు ఎంత పాతది..? ఆరోపణ ఏమిటి..? ఆధారాలు ఏమిటి.? విచారణ ఎంతవరకు వచ్చింది.. నిందితుడు ఎంతకాలంగా జైలులో ఉన్నాడు..? బెయిల్ ఎందుకు నిరాకరించబడింది..? అనే ప్రశ్నలకు సమాధానాలు కావాలి.ఇక్కడే రాజకీయ ఖైదీల ఉద్యమానికి శాస్త్రీయమైన దారి అవసరం. రాజకీయ ఖైదీ అనే పదానికి స్పష్టమైన ప్రమాణాలు ఉండాలి. రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొన్న ప్రతి వ్యక్తినీ రాజకీయ ఖైదీగా పరిగణించడం ఎంత సరైంది కాదో, ఒక వ్యక్తిపై "మావోయిస్టు" అనే ఆరోపణ ఉందని అతని కేసు మొత్తం రాజకీయ కోణంలోనే చూడటం కూడా అంతే ప్రమాదకరం. ప్రజా ఉద్యమకారుడు, రాజకీయ కార్యకర్త, రచయిత, న్యాయవాది, జర్నలిస్టు, సానుభూతిపరుడు, సాయుధ కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్న వ్యక్తి, వీరి కేసులన్నింటినీ ఒకే గాటన కట్టలేం. అందుకే వ్యక్తి రాజకీయ గుర్తింపును కాదు, కేసు వాస్తవాలను ప్రమాణంగా చేసుకోవాలి. ఇదే సందర్భంలో యూఏపీఏ బాధితుల పాత్ర అత్యంత కీలకం. జైలు జీవితం అనుభవించిన వ్యక్తికి నిర్బంధం అంటే ఏమిటో తెలుసు. అందుకే యూఏపీఏ బాధితులను కేవలం బాధితులుగా కాకుండా ప్రజాస్వామిక విధాన చర్చలో అనుభవ సాక్షులుగా చూడాలి.

వారి అనుభవాలను పత్రబద్ధం చేయాలి. ఎప్పుడు అరెస్టయ్యారు..? ఏ సెక్షన్లు పెట్టారు..? ఎంతకాలం జైలులో ఉన్నారు..? ఎన్నిసార్లు బెయిల్ ప్రయత్నించారు..? విచారణ ఏ స్థితిలో ఉంది..? విడుదల తర్వాత పరిస్థితి ఏమిటి..? కుటుంబం ఎలాంటి నష్టాన్ని ఎదుర్కొంది..?ఇలాంటి సమాచారంతో ఒక "యూఏపీఏ బాధితుల అనుభవ పత్రం" రూపొందించవచ్చు. ఇది కేవలం ఒక ఉద్యమ పత్రం కాకుండా, భవిష్యత్తులో చట్టపరమైన, విధానపరమైన మార్పులకు ఉపయోగపడే ప్రజా డాక్యుమెంట్‌గా మారుతుంది. ఇంకో ముఖ్యమైన ప్రతిపాదన కూడా అవసరం. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న రాజకీయ, యూఏపీఏ కేసుల కోసం స్వతంత్ర కేసు సమీక్ష వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఇందులో మాజీ న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు, మానవ హక్కుల నిపుణులు, ప్రజా న్యాయవాదులు, జైలు పరిపాలన నిపుణులు, అవసరమైతే మాజీ యూఏపీఏ ఖైదీల అనుభవ ప్రతినిధులు ఉండాలి. ఈ వ్యవస్థ ఎవ్వరినీ నిర్దోషిగా ప్రకటించే రాజకీయ వేదికగా ఉండకూడదు. దాని పని ప్రతి కేసు స్థితిని పరిశీలించడం మాత్రమే. ఎంతకాలంగా విచారణ సాగుతోంది..? విచారణ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందా..? బెయిల్‌ను పునఃపరిశీలించాల్సిన పరిస్థితి ఉందా..? ఆరోగ్యం, వయస్సు, కుటుంబ పరిస్థితి వంటి మానవీయ అంశాలను పరిగణలోకి తీసుకోవచ్చా..? పాత కేసుల్లో ప్రాసిక్యూషన్ వద్ద ఇప్పటికీ తగిన ఆధారాలు ఉన్నాయా..? ఇలాంటి ప్రమాణాల ఆధారంగా కేసులను వర్గీకరించి, వేగవంతమైన న్యాయ ప్రక్రియకు మార్గం చూపాలి. ఇది చట్టాన్ని బలహీనపరచడం కాదు. చట్టాన్ని మరింత బాధ్యతాయుతంగా అమలు చేయడం. ఇక్కడ మరో అంశాన్ని కూడా నిర్లక్ష్యం చేయలేం. జైలు నుంచి విడుదల కావడం సమస్యకు ముగింపు కాదు. ఏళ్ల తరబడి జైలులో ఉన్న వ్యక్తి ఉద్యోగం కోల్పోయి ఉండవ అందుకే విడుదలతో పాటు పునరావాసం కూడా ప్రభుత్వ విధానంలో భాగం కావాలి. న్యాయ సహాయం, వైద్య సహాయం, ఉపాధి, కుటుంబ పునరేకీకరణ, పిల్లల విద్య వంటి అంశాలపై ప్రత్యేక పునరావాస పథకం అవసరం. ఎందుకంటే జైలు తలుపు తెరవడం విముక్తికి మొదటి అడుగు మాత్రమే. ఈ ఉద్యమంలో వామపక్షాల పాత్ర కూడా కీలకం. వామపక్షాలు చారిత్రకంగా పౌరహక్కులు, ప్రజా ఉద్యమాలు, రాజకీయ నిర్బంధం వంటి అంశాలపై పోరాడాయి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం ఖండనలు, ప్రకటనలు, ధర్నాలతో సరిపెట్టుకోకూడదు.వామపక్షాలు ఈ సమస్యను డేటా ఆధారిత ప్రజాస్వామిక ఉద్యమంగా మార్చాలి. దేశవ్యాప్తంగా యూఏపీఏ కేసులపై సమాచారం సేకరించాలి. ఎంతమంది విచారణ ఖైదీలు..?ఎంతమంది సంవత్సరాలుగా జైలులో ఉన్నారు..? ఎన్ని కేసుల్లో విచారణ ప్రారంభం కాలేదు..? ఎన్ని కేసుల్లో బెయిల్ నిరాకరణకు కారణాలేమిటి..? ఎన్ని కేసుల్లో నిందితులు చివరకు నిర్దోషులుగా బయటపడ్డారు.. విడుదలైన తర్వాత వారి పరిస్థితి ఏమిటి..? ఈ సమాచారాన్ని ప్రజల ముందుంచాలి. అంతేకాదు, తమ భావజాలానికి దగ్గరగా ఉన్నవారి హక్కులకే కాకుండా, తమకు రాజకీయంగా భిన్నమైన వ్యక్తుల పౌర హక్కుల కోసం కూడా నిలబడాలి. ప్రజాస్వామిక హక్కులకు పార్టీ గీతలు ఉండకూడదు. అప్పుడు మాత్రమే రాజకీయ ఖైదీల ఉద్యమానికి మరింత నైతిక బలం వస్తుంది.ఆగస్టు 29న జరిగే ధర్నా ఒకరోజు కార్యక్రమంగా ముగియకూడదు. అది ఒక దీర్ఘకాలిక ప్రజాస్వామిక కార్యాచరణకు ఆరంభం కావాలి. జైళ్లలో ఉన్న వారి జాబితా, కేసుల స్థితి, కుటుంబాల పరిస్థితి, యూఏపీఏ బాధితుల అనుభవాలు, న్యాయ నిపుణుల అభిప్రాయాలు, ఇవన్నీ కలిపి ఒక సమగ్ర ప్రజా నివేదిక రూపొందించాలి. ప్రభుత్వం ముందు కూడా డిమాండ్లు స్పష్టంగా ఉండాలి. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న యూఏపీఏ కేసులకు ప్రత్యేక న్యాయ సమీక్ష చేపట్టాలి. మావోయిస్టు ఉద్యమం ముగిసిందన్న ప్రభుత్వ ప్రకటనల నేపథ్యంలో పాత కేసుల అవసరాన్ని, ఆధారాలను, నిర్బంధ కాలాన్ని పునఃపరిశీలించాలి. ఏళ్లుగా విచారణ ఖైదీలుగా ఉన్నవారి కేసులను ప్రాధాన్యంతో పరిష్కరించాలి. వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు, మహిళలు, మైనర్లు, ఆదివాసీల కేసులకు ప్రత్యేక మానవీయ దృష్టి ఇవ్వాలి.విడుదలైన యూఏపీఏ బాధితులకు పునరావాస విధానం రూపొందించాలి. యూఏపీఏ చట్టం అమలు, ముఖ్యంగా దీర్ఘకాలిక నిర్బంధం, బెయిల్, విచారణ జాప్యంపై సమగ్ర సమీక్ష జరగాలి. ఇవి ఒక రాజకీయ వర్గానికి అనుకూలమైన డిమాండ్లు కావు. ఇవి రాజ్యాంగ ప్రజాస్వామ్యంలో న్యాయం సకాలంలో అందాలనే డిమాండ్లు. చివరికి మనం ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పాలి. నేరం చేసినవారిని చట్టం శిక్షించాలి. హింసకు పాల్పడిన వారిపై చర్య ఉండాలి. దేశ భద్రతను కాపాడాలి. అదే సమయంలో ఒక భావజాలాన్ని నమ్మడం మాత్రమే నేరంగా మారకూడదు. ప్రభుత్వాన్ని విమర్శించడం నేరంగా మారకూడదు. ప్రజా సమస్యపై ప్రశ్నించడం నేరంగా మారకూడదు. ఆరోపణను తీర్పుగా మార్చకూడదు. రాజ్యం నేరాన్ని ఎదుర్కోవాలి.. ఆలోచనను కాదు. మావోయిస్టు ఉద్యమం ముగిసిందని ప్రభుత్వాలు చెబుతున్నప్పుడు, ఇప్పుడు ప్రభుత్వం ముందు నిలవాల్సిన అసలు ప్రశ్న ఇదే.. ఆ ఉద్యమం పేరుతో మిగిలిపోయిన కేసుల భవిష్యత్తు ఏమిటి..? ఈ ప్రశ్నకు సమాధానం కోసం రాజకీయ ఖైదీల విడుదల ఉద్యమం నినాదాన్ని దాటి న్యాయ సంస్కరణల దిశగా అడుగు వేయాలి. జైలు తలుపులు తెరవడం మాత్రమే విముక్తి కాదు. అన్యాయంగా ఒక మనిషిని జైలుకు తీసుకెళ్లే పరిస్థితులు పునరావృతం కాకుండా వ్యవస్థను మార్చడమే అసలు విముక్తి.

– రాజేందర్ దామెర (దారా)
సీనియర్ జర్నలిస్ట్ వరంగల్

## కుమ్మరి వృత్తి రక్షణే

మన సంస్కృతి ఆరోగ్య సంరక్షణ
మానవ నాగరికతకు కుమ్మరి
తొలిమెట్టు కుండ ఆరోగ్యానికి
ఆయువు పట్టు

ఆదిమ మానవుని నుండి
ఆధునిక మానవ పరిణామ
క్రమ చరిత్ర నిర్ధారణకు
కుమ్మర వృత్తి సృష్టికి
మూలాదారమై నిలిచింది

శ్రమజీవి హస్తకళలనైపుణ్యానికి
మట్టి ముద్ద ఒక నిదర్శనం
కళాకృతులకు ప్రాణం పోసే
సహజ సృజన కారులు కుమ్మర్లు

కుమ్మరి చక్రం ఆధునిక
పారిశ్రామిక ప్రగతికి
మూలరూపమై నిలిచింది

ప్రాణమున్న మట్టిని తెచ్చి
చక్రంపైపెట్టి చెమట చుక్కలు
కలిపి జీవం పోస్తాడు కుమ్మరి
అగ్ని గర్భంలో కాలి రూపు
దిద్దుకున్న ఆ మట్టి పాత్ర
మానవ మనుగడను అందిస్తుంది
ప్రజలకు ఆరోగ్యాన్ని ఇస్తుంది

రంజన్ మినరల్స్ విటమిన్స్
తో కూడిన నీరు ఇస్తుంది
సహజ సిద్ధమైన ఫిల్టర్ గా
పనిచేసి శుద్ధ జలాన్ని
నిల్వచేస్తుంది

మట్టి పాత్రలో వండిన వంట
అమృతాహారం
డయాబెటిక్ బీపీ క్యాన్సర్
లాంటి రోగాలు రాకుండా
కాపాడి రోగనిరోధక
శక్తిని పెంచుతుంది
నిరంతరం వాడితే
థరి చేరదు అనారోగ్యం

కుండ కేవలం నీటిని
దాచుకునే పాత్ర కాదు
అది మన ఆరోగ్యాన్ని
కాపాడే అమృత భాండం

కుమ్మరి చక్రం కేవలం
కుండల తయారీకే కాదు
మానవ నాగరికతకు
ఆరోగ్యకరమైన నడక నేర్పింది

మట్టి సేకరణ కష్టమై
కుమ్మర వృత్తిదారులకు
బ్రతుకు భారమైంది
ఆధునిక యంత్రాల
వెల్లువలో కుమ్మర వృత్తి
వెనుకబడిపోయింది

పెరిగిన ఉత్పత్తి ఖర్చులు
మార్కెట్ సదుపాయాల
కొరతతో కుమ్మర్ల బతుకు
కుదేలైంది
కుమ్మరవృతి దారులు
పేదరికం నిరుద్యోగం
వృత్తికి ఆదరణ లేక
కొట్టుమిట్టాడుతున్నారం

ప్రభుత్వాలు కదలాలి
కుమ్మర వృత్తికి అండగా
నిలవాలి వృతి శిక్షణ ఇవ్వాలి
ఉచితంగా మట్టి తెచ్చుకునే
హక్కును కల్పించాలి
మట్టి కుంటల్లో క్షేత్ర స్థాయి
సమస్యలను పరిష్కరించాలి

ఆధునిక సాంకేతిక మద్దతుతో
కొత్త యంత్రాలు అందించాలి
సబ్సిడీ రుణాలు ఇవ్వాలి
కాయకష్టం చేసే వృత్తిదారులకు
ప్రమాద భీమా ఇవ్వాలి

అమ్ముకునే మట్టిపాత్రలకు
మట్టి ఉత్పత్తులకు వృత్తి ధరల
భీమా మద్దతు ఇవ్వాలి
మార్కెట్ ఇబ్బందులు తొలిగించి

అమ్మకాలు ప్రోత్సహించాలి
వృత్తి కళాకారులకు వార్షిక
అవార్డులు ఇవ్వాలి

ప్రభుత్వ కార్యాలయాల్లో
మట్టి గ్లాసులు జగ్గులు వాడాలి
ప్రభుత్వ నర్సరీల్లో మట్టి
తొట్టిలు మాత్రమే వాడేట్లు
ప్రభుత్వం జివో జారీచేయాలి
కుమ్మరవృత్తి వృత్తిదారుల
జీవితాల్లో ఆర్థిక వెలుగులు
నింపాలి

ప్లాస్టిక్ రసయనాల
విషవలయంలో చిక్కుకున్న
లోకానికి కుండ ఆరోగ్యానికి
ఆయువుపట్టు కావాలి
ఆర్థిక సహాయం సాంకేతికత
ప్రభుత్వ రక్షణ తోడైతే కుమ్మరి
బతుకు వెలుగుతుంది
మట్టి పాత్రల వాడకంతో
ప్రజారోగ్యం
సంరక్షించబడుతుంది

కుమ్మరి వృత్తికి ప్రభుత్వ భరోసా
ఇస్తే మానవ ఆరోగ్యానికి మట్టి
పాత్రలు భద్రతను ఇస్తాయి

కుమ్మర వృత్తి దారులకు
వృత్తి పరమైన ప్రమాద
భీమా కల్పించాలి

ప్లాస్టిక్ విష సంస్కృతిని
వీడి ప్రభుత్వ మద్దతుతో
మట్టి పాత్రల ఉత్పత్తిని
వినియోగాన్ని ప్రోత్సహిద్దాం
శ్రమజీవులకు చేయూతనిద్దాం

తరతరాల కుమ్మరి సంస్కృతిని
గౌరవిస్తూ ఆరోగ్యవంతమైన
ఆరోగ్యకరమైన సమాజాన్ని
నిర్మిద్దాం

నేదునూరి కనకయ్య
9440245771

## కాలం నుదుటిపై...

ఒక్క అక్షరమూ నేర్పని
పెదవులపై
చరిత్ర సరికొత్త రాజ్యాంగాన్ని
లిఖించింది!
ఎడారి నిశ్శబ్దపు కడుపు
చీల్చుకుంటూ
శతాబ్దాల శ్రమజీవి ఆక్రందన
అగ్నిశిఖగా ఆకాశాన్ని తాకింది!

మనిషి పుట్టుకపై వేసిన బానిస
ముద్రలను,
వంశపారంపర్యపు పొగరును
సజ్దాలో నుదురు నేల తాకిన ఆ
క్షణం
సింహాసనాల ఎత్తులన్నింటినీ
మానవ సమానత్వం ముందు
కూల్చేసింది!

ఆకలిని వ్యక్తిగత పాపంగా
తలచిన
శోషణ వ్యవస్థల నల్లటి
కళ్లముందు
రొట్టెను గోదాముల్లో బంధించిన
చేతులనే
ఆకలి చరిత్రలో
అసలు నిందితులుగా
నిలబెట్టింది!

వడ్డీ రాబందుల
శతాబ్దాల నఖాల కింద నలిగిన
జీవితాలపై
అనాథల కన్నీటి చుక్కను ఉంచి
బంగారు సింహాసనాల కంటే
శ్రమించే చేతికే గౌరవాన్ని
కట్టబెట్టింది!

అది గతం పుటల్లో ఇంకిపోయిన
ఒక పవిత్ర జ్ఞాపకం కాదు
నేటి కార్పొరేట్ గాజు గోపురాల
లోపల
మనిషిని సంఖ్యగా మార్చే
డిజిటల్ దోపిడీకి ఎదురుగా
ఇప్పటికీ కణకణ మండుతున్న
నిప్పురవ్వ!

డేటా గోదాముల్లో
మనిషి కలలను సరుకుగా వేలం
వేసినా,
ఆకలి మీద లాభాల శాతం
రాసినా,
అధికారం తనను తాను
శాశ్వతమని ప్రకటించుకున్నా


సజ్దాలో నేలతాకిన ఆ నుదురు
ఇప్పటికీ సింహాసనాలకు ఒకే
ప్రశ్న వేస్తోంది:
'మనిషి మీద నీ అధికారం
ఎంతకాలం?'

ఎందుకంటే
సంకెళ్లు మారవచ్చు,
సామ్రాజ్యాల పేర్లు మారవచ్చు,
దోపిడీకి కొత్త ముఖాలు
మొలవచ్చు;
కానీ మనిషి గౌరవం
ఒకసారి మేల్కొంటే
చరిత్ర వెనక్కి నడవదు!
wఆ వెలుగు ఒక ముగిసిన
చరిత్ర కాదు
మనిషి మళ్లీ మనిషిగా మేల్కొనే
నిరంతర చైతన్య ప్రవాహం!



యం డి. ఉస్మాన్ ఖాన్
9912580645

# పోలియో టీకా ఆవిష్కర్త సాబిన్



ఆల్బర్ట్ బ్రూస్ సాబిన్ (జననం అబ్రామ్ శాపర్‌స్టీన్ ; 1906 ఆగస్టు 26 1993 మార్చి 3) ఒక పోలిష్ అమెరికన్, వైద్య పరిశోధకుడు, నోటి పోలియో వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసి ప్రసిద్ధి చెందిన వ్యక్తి. ఇది పోలియో వ్యాధిని నిర్మూలించడంలో కీలక పాత్ర పోషించింది. 196972లో, అతను ఇజ్రాయెల్ లోని వైజ్మాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అధ్యక్షుడిగా పనిచేశాడు. '

పోలియో అని సాధారణంగా పిలవబడే 'పోలియో మైలెటిస్' అనే వ్యాధి వైరస్ ద్వారా కలిగి, నాడీ మండలాన్ని దెబ్బ తీసే ఒక వ్యాధి. పోలియో పేరు అందరికీ సుపరిచితమైందే. మనం ఇది మెదడు లోతుల లోనూ, వెన్నుపాము లోనూ ఉండే నాడీకణాలకు వచ్చే వ్యాధి. ఈ వ్యాధిని కలిగించేది "పోలియో మైలేలిటీస్" వైరస్. ఇవి చాలా సూక్ష్మ మైన వైరస్లు. ఈ వైరస్లు నోటిద్వారా శరీరంలోకి చేరతాయి. నాడీ కణా లలో స్థావరం ఏర్పరచుకుంటాయి. మెదడులో, వెన్నుపాములో ఉండి శరీరానికి ఆదేశాలు పంపే చాలా కణాలను నాశనం చేయటానికి ప్రయత్నిస్తాయి. వైరస్ల వల్ల కొద్దిగా జ్వరం, గొంతునొప్పి, తలనొప్పి, వికారం, వాంతులు, బేదులు మొదలైన లక్షణాలు ముందుగా కనిపిస్తాయి. దీనిని "పసిపిల్లల పక్షవాతం" అని కూడా అంటారు. దీనిని రాకుండా నిరోధించ వచ్చు. అందుకే చిన్న పిల్లలకు టీకాలు వేస్తారు. అంగవైకల్యం కలిగించే ఈ వ్యాధి రాకుండా ఉండటానికి టీకామందు కనిపెట్టిన వైద్యశాస్త్రవేత్త అల్బర్ట్ బ్రూస్ సాబిన్సాబిన్ న్యూయార్క్ యూనివర్సిటీలో చదివి 1931లో మెడికల్ డిగ్రీ తీసుకున్నాడు. 19311933 వరకు న్యూయార్క్ నగరంలోని బెల్లేవ్ హాస్పిటల్‌లో అంతర్గత మెడిసిన్, పాథాలజీ, శస్త్రచికిత్సలో శిక్షణ పొందాడు. 1934 లో ఇంగ్లాండ్‌లోని ది లిస్టర్ ఇన్స్టిట్యూట్ ఫర్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో పరిశోధనలు జరిపాడు. తరువాత రాక్‌ఫెల్లర్ ఇన్స్టిట్యూట్ ఫర్ మెడికల్ రీసెర్చ్ లో చేరాడు. ఆ సమయంలో, అతను ముఖ్యంగా అంటు వ్యాధుల పరిశోధనపై, తీవ్రమైన ఆసక్తిని పెంచుకున్నాడు. 1971లో సిన్సినాటి యూనివర్సిటీలో ఎమెరైటస్ ప్రొఫెసర్ అయ్యాడు. 1974 నుండి 1982 వరకు సౌత్ కరొలినాలో ఉన్న చార్లెస్టన్ యూనివర్సిటీలో పరిశోధక ప్రొఫెసర్ గా పని చేశాడు. ఆకాలంలో పోలియో ఎంతో మందిని వికలాంగులను చేయడం చూసి, ఆ వ్యాధి కలిగించే వైరస్ల మీద పోరాడాలని నిశ్చయించు కున్నాడు. పోలియో వ్యాధిని కలిగించే వైరస్ మూడు రకాలుగా ఉంటుంది. సాబిన్ మిలియన్ల కొద్దీ పోలియో వైరస్ లను పెంచి, మొదట దానిని కోతుల మెదళ్లలో ఎక్కించి పరిశీలించాడు. చంపిన వైరసన్ను ఇంజెక్షన్ ద్వారా ఎక్కించటం కంటే సజీవమైన, బలహీన పరచ బడిన వైరసన్ను నోటి ద్వారా ఇచ్చేందుకు వీలుగా పరిశోధనలు చేశాడు.పోలియో వైరస్ యొక్క ఉత్పరివర్తన జాతుల ఆధారంగా సాబిన్ నోటి ద్వారా వేసే టీకాను అభివృద్ధి చేశాడు. ఇది యాంటీబాడీ ఉత్పత్తిని ప్రేరేపించింది, కాని పక్షవాతం కలిగించలేదు. అతని నోటి టీకా తీఉకున్న వాళ్లలో స్వయంగా తాను, తన కుటుంబం, అతడి సహచరులూ ఉన్నారు. సాబిన్ యొక్క మొట్టమొదటి క్లినికల్ ట్రయల్స్ 1954 చివరలో చిల్లికోథే ఓహియో రిఫార్మేటరీలో జరిగాయి. 1956 నుండి, అతను రష్యన్ సహచరులతో కలిసి నోటి టీకాను పరిపూర్ణం చేయడానికీ, దాని అసాధారణ ప్రభావాన్ని, భద్రతనూ నిరూపించడానికీ పనిచేశాడు. ఈ టీకా పేగులలో పనిచేసి, పోలియో వైరస్ రక్తప్రవాహంలోకి రాకుండా నిరోధించింది. 1957 నాటికి మూడు దురకాల పోలియో వైరస్ను వేరుచేయ గలిగాడు. దానితో పోలియో మందును తయారు చేశాడు.

దానిని స్వచ్ఛంద సేవకులపైన, అలాగే తనపైన ప్రయోగించి చూశాడు. ఆ పరీక్షలు విజయవంత మైనాయి. సాబిన్ తయారుచేసిన టీకా మందును 1960లో అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రభుత్వం ఆమోదించింది. సాబిన్ టీకాలో సజీవమైన వైరస్లుంటాయి. దీనిని చుక్కల మందుగా నోటిద్వారా ఇస్తారు. సంవత్సరంలోపు చిన్నపిల్లలకు ఆరు వారాలకొకసారి మూడుసార్లు టీకాలను ఇస్తారు. 1 1/2 నుండి 2 సంవ త్సరాల లోపువారికి రెండవసారి ఇస్తారు. ఈ టీకాలు వేయటానికి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తారు. టీక ధర ఎక్కువ అవుతుందని సాబిన్ తన టీకాకు పేటెంట్ తీసుకోడానికి నిరాకరించాడు. మానవాళికి మహోపకారం చేశాడు. సాబిన్ మెదడు వాపు, డెంగ్యూతో సహా ఇతర వైరల్ వ్యాధులకు కూడా టీకాలను అభివృద్ధి చేశాడు. వైరస్లు, కొన్ని రకాల క్యాన్సర్ల మధ్య సంబంధాలను కూడా పరిశోధించాడు. బలహీన పడిన లేదా మృత వ్యాధికారక బ్యాక్టీరియాను వ్యక్తి శరీరంలోకి ప్రవేశ పెడితే, శరీరంలోని తెల్లరక్తకణాలు ప్రేరేపితమై, వ్యాధిపై పోరాడేందుకు యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తాయి. 1957లో ప్రారంభం కాగా, 1962లో దీనికి లైసెన్స్ దొరికింది. పోలియో వ్యాధికి పూర్తిగా టీకాలు వేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసింది.

యునైటెడ్ స్టేట్స్ లో చిట్టచివరి పారలైటిక్ పోలియో మైఎలిటిస్ కేసు 1979లో నమోదైంది. 1994 నాటికి ఈ వ్యాధి అమెరికా ఖండంలో పూర్తిగా నిర్మూలించబడింది. 2000 నాటికి చైనా, ఆస్ట్రేలియాతోపాటుగా 36 పాశ్చాత్య పసిఫిక్ దేశాలలో పోలియో నిర్మూలించబడినట్లు అధికారికంగా ప్రకటించబడింది. భారతదేశంలో పోలియోను నిర్మూలించే లక్ష్యంతో భారత ప్రభుత్వం 1995లో దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించింది. 1.5 లక్షల మంది సూపర్ వైజర్ల ఆధ్వర్యంలో 24 లక్షల మంది వైద్య వాలంటీర్లు పాల్గొని మొదటిసారిగా ఓరల్ పోలియో వ్యాక్సిన్ అందించారు.2011 నుంచి 2014 వరకు దేశంలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాకపోవడంతో 2014, మార్చిలో ప్రపంచ ఆరోగ్య సంస్థ పోలియో రహిత దేశంగా ప్రకటించింది.



రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ జర్నలిస్ట్

# జాతీయం-అంతర్జాతీయం

## 19 ఏళ్లకే 'మిస్ యూనివర్స్ ఇండియా'..

- **కేరళ లా విద్యార్థిని కాజియా ఘనత**
- **నవంబరులో 75వ మిస్ యూనివర్స్ పోటీలకు అర్హత**

**తిరువునంతపురం, ఆగస్టు 23 (ఎ.ఎం.ఎస్) :**
కేరళకు చెందిన 19 ఏళ్ల లా విద్యార్థిని, మోడల్ కాజియా లిజ్ మెజో 'మిస్ యూనివర్స్ ఇండియా 2026' కిరీటాన్ని సొంతం చేసుకుంది. ఆగస్టు 23, ఆదివారం జైపూర్‌లోని జీ స్టూడియోస్‌లో అట్టహాసంగా జరిగిన ఫైనల్స్‌లో ఆమె విజేతగా నిలిచింది. ఈ విజయంతో, నవంబర్‌లో ప్యూర్టోరికోలో జరగనున్న 75వ మిస్ యూనివర్స్ అందాల పోటీల్లో ఆమె భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనుంది.

రాష్ట్రస్థాయి పోటీలు, ఆడిషన్లు, గ్రూమింగ్ రౌండ్ల తర్వాత ఫైనల్స్‌కు చేరిన 52 మంది పోటీదారుల నుంచి కాజియా విజేతగా నిలిచింది. గత ఏడాది విజేత మణిక విశ్వకర్మ ఆమెకు కిరీటాన్ని అలంకరించింది. ఈ పోటీల్లో తమిళనాడుకు చెందిన వైష్ణవి గణేష్ ఫస్ట్ రన్నరప్‌గా నిలవగా, ఆమెకు 'మిస్ ఇంటర్నేషనల్ ఇండియా 2026' టైటిల్ కూడా దక్కింది. గుజరాత్‌కు చెందిన అనుశ్రీ సతవలేకర్ సెకండ్ రన్నరప్‌గా నిలిచింది.

కేరళలోని అలప్పుళ జిల్లా మావెలిక్కర ప్రాంతానికి చెందిన కాజియా, ప్రస్తుతం లా చదువుతూనే మోడలింగ్‌లో రాణిస్తోంది. ఆమె తన చిన్నతనం ఎక్కువ భాగం అబుదాబిలో గడిపింది. అక్కడి ఎమిరేట్స్ నేషనల్ స్కూల్, సెయింట్ జోసెఫ్స్ స్కూల్, అబుదాబి ఇండియన్ స్కూల్‌లో విద్యాభ్యాసం చేసింది. విభిన్న సంస్కృతుల మధ్య





పెరగడం ఆమె ఆత్మవిశ్వాసానికి, వాక్చాతుర్యానికి దోహదపడింది.

కాజియా తన కెరీర్‌లో వేగంగా ఉన్నత స్థాయికి చేరుకుంది. 17 ఏళ్ల వయసులోనే 'మిస్ టీన్ దివా 2024' టైటిల్ గెలుచుకుంది. 2025లో 'మిస్ టీన్ ఇంటర్నేషనల్' పోటీల్లో భారత్ తరఫున పాల్గొని ఫస్ట్ రన్నరప్‌గా నిలిచింది. ఈ ఏడాది ప్రారంభంలో 'మిస్ యూనివర్స్ కేరళ' టైటిల్‌ను అతి పిన్న వయసులో గెలుచుకొని రికార్డు సృష్టించింది. పదేళ్లకు పైగా శాస్త్రీయ నృత్యంలో శిక్షణ పొందడంతో పాటు డ్రమ్స్, వయోలిన్ వాయించడంలోనూ ఆమెకు ప్రావీణ్యం ఉంది. మలయాళ చిత్రం 'షైలాక్'లో కూడా ఆమె చిన్న పాత్రలో కనిపించింది.

గెలుపు అనంతరం కాజియా మాట్లాడుతూ "ప్రపంచ శిఖరాన ఉన్నంత ఆనందంగా ఉంది. ఈ కిరీటాన్ని కేరళకు తీసుకెళ్లి, నా సొంత ఊరిని ప్రపంచానికి చూపించగలుగుతున్నందుకు సంతోషంగా ఉంది" అని పేర్కొంది. మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్, ఊర్వశీ రౌతేలా, రియా సింఘా, సెలీనా జైట్లీ వంటి ప్రముఖులు ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

ప్రస్తుతం కాజియా, అంతర్జాతీయ పోటీల కోసం స్టైలింగ్, ఫిట్‌నెస్, పబ్లిక్ స్పీకింగ్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకుంటుంది. ఇటీవలి కాలంలో ఈ టైటిల్ గెలిచిన అతి పిన్న వయస్కురాలిగా, ప్రస్తుత ఫ్రాంచైజీ కింద మిస్ యూనివర్స్ ఇండియా కిరీటాన్ని గెలుచుకున్న తొలి కేరళ యువతిగా ఆమె నిలిచింది.

## ప్రైమరీల్లో డెమొక్రటిక్ సోషలిస్టుల విజయాలు

- **అమెరికాలో సోషలిస్టులకు ఆదరణ**
- **మొగ్గు చూపుతున్న ఓటర్లు**

**వాషింగ్టన్, ఆగస్టు 23 :**
మధ్యంతర ఎన్నికలకు అమెరికా సిద్ధపడుతున్న సమయంలో తాజా పోలింగ్ డేటా తీవ్ర సైద్ధాంతిక పోటీని సూచించడంతో పాటు విస్తృత నయా ఉదారవాద వ్యవస్థను సవాలు చేస్తోంది. ముఖ్యంగా వామపక్ష యువతలో, కార్మిక వర్గంలో ప్రజాస్వామ్య సోషలిజానికి పెరుగుతున్న ప్రజాదరణకు అద్దం పడుతోంది. వాస్తవానికి ఈ ధోరణి 2008 ఆర్థిక సంక్షోభసమయంలోనే వ్యక్తమైంది. పెట్టుబడిదారీ విధానంపై ప్రజలలో విశ్వాసం క్రమేపీ సన్నగిల్లిపోతోంది. అమెరికాలో కమ్యూనిజం బలం పుంజుకోవడంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రిపబ్లికన్లు ఎంతగానో ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. డెమొక్రాట్లదీ అదే భావన. తమ కాళ్ల కింద నేల కదులుతుందేమోనన్న ఆందోళన వారిలో స్పష్టంగా కన్పిస్తోంది. అమెరికా (డీఎస్ఏ) అనుబంధ అభ్యర్థులు, ప్రజాస్వామ్య సోషలిస్టు వేదికలు ఎన్నికల్లో విజయాలు సాధించడమో లేదా స్వల్ప తేడాతో పరాజయం పొందడమో జరిగింది. కుటుంబ ఖర్చులు, ఆరోగ్య సంరక్షణ, అసమానతలు వంటి అంశాలను వారు ఆయుధాలుగా ఉపయోగించుకున్నారు. అమెరికాలో 'నో కింగ్స్' పేరిట జరిగిన భారీ ప్రదర్శనలు పాలకులపై వ్యతిరేకతకు అద్దం పట్టాయి. ప్రైమరీ ఎన్నికల్లో 170 మంది సోషలిస్టులు పోటీ చేయగా వారిలో 60





మంది విజయం సాధించారు. 54 మంది ఓటమి పాలయ్యారు. 50 స్థానాలలో ఇంకా ఎన్నికలు జరగాల్సి ఉంది. న్యూయార్క్, మిన్నెసోటా, వెర్మాంట్, మిచిగాన్, వాషింగ్టన్‌లో వీరు అనేక విజయాలు నమోదు చేసుకున్నారు. కొలరాడో, మైనే, న్యూజెర్సీ, కాలిఫోర్నియా, ఫిలడెల్ఫియా మొదలైన ప్రాంతాల్లో కూడా ప్రగతిశీల సోషలిస్టులదే విజయం. సోషలిజం విషయంలో డెమొక్రాట్ల వైఖరిలో ఇప్పుడు సానుకూల మార్పు కన్పిస్తోంది. ముఖ్యంగా యువతరం పెట్టుబడిదారీ విధానాన్ని వ్యతిరేకిస్తోంది. గత నెలలో అమెరికాలో నిర్వహించిన సర్వేలను పరిశీలిస్తే... వాషింగ్టన్ పోస్ట్/ఇప్సోస్ నిర్వహించిన పోల్ ప్రకారం ఓటర్లలో సుమారు 40 శాతం మంది సోషలిస్ట్ అధ్యక్ష అభ్యర్థికి సానుకూలత వ్యక్తం చేశారు. 30 ఏండ్ల లోపు వారిలో 46 శాతం మంది సోషలిస్టు అభ్యర్థికే మద్దతు ప్రకటించారు. అలాగే డెమొక్రాట్లలో 64 శాతం మంది సానుకూలంగా స్పందించారు. సీఎన్ఎన్/ఎస్ఎస్ఆర్ఎస్ నివేదిక ప్రకారం దాదాపు మూడింట ఒక వంతు డెమొక్రాట్లు, వారి వైపు మొగ్గు చూపే స్వతంత్రులు ఇప్పుడు తమను తాము డెమొక్రటిక్ సోషలిస్టులుగా చెబుతున్నారు. ఈ వర్గంలో ఎక్కువ మంది యువకులు (45 ఏండ్ల వయసు లోపు వారు), శ్రామికులు (వీరిలో ఎక్కువ మంది వంద - కే డాలర్ల కంటే తక్కువ సంపాదిస్తున్న వారు, కళాశాల విద్య కంటే తక్కువ చదువుకున్న వారు) ఉన్నారు.

## అమెరికాలో హైదరాబాద్ యువకుడు ఆత్మహత్య

**ప్రేమ విఫలమే కారణం**

**వాషింగ్టన్, ఆగస్టు 23:**
కుమారుడు విదేశాల్లో స్థిరపడ్డాడని సంతోషించిన ఆ తల్లిదండ్రులకు తీరని శోకం మిగిలింది. అతని ఆత్మహత్యకు ప్రేమ వైఫల్యమే కారణమని తెలుసుకుని మరింత కుంగిపోయారు. మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ పరిధి శ్రీనివాసనగర్‌లో ఉంటున్న నాగభైరవ కృష్ణ, విజయలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు 2023లో అమెరికా వెళ్లి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. రెండో కుమారుడు సాయి ప్రదీప్ (29) బీబీఏ చదివి నెలకు రూ.లక్షన్నర వేతనం వచ్చే ఉద్యోగం సంపాదించారు.ఎంఎస్ చదవడానికి 2024లో అమెరికా వెళ్లి టెక్సాస్‌లోని శాన్ ఆంటోనియోలో సోదరుడితో కలిసి ఉంటున్నారు. ఉద్యోగం చేస్తుండగా పరిచయమైన సిద్దిపేట యువతికి సాయిప్రదీప్ ప్రేమిస్తున్నట్లు తెలపగా నిరాకరించిందని అతడి తండ్రి తెలిపారు. ఈ నెల 21న పలుమార్లు ఫోన్ చేసినా ఆమె స్పందించకపోవడంతో ఆవేశంలో గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని రోదించారు. వారం తర్వాత మృతదేహం భారత్‌కు చేరుకోనున్నట్లు వెల్లడించారు. స్థానిక నాయకులు రామారావు, నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్, హరిగౌడ్, తదితరులు సోమవారం ఆ కుటుంబాన్ని ఓదార్చారు.

## సీజేపీకి కొత్త నియామకాలు



- **ప్రత్యేక కో ఆర్డినేషన్ కమిటీ ఏర్పా...**

**న్యూఢిల్లీ, ఆగస్టు 23 (ఎ.ఎం.ఎస్):**
కాక్రోచ్ జనతా పార్టీ తన సంస్థాగత విస్తరణలో భాగంగా కొత్త నియామకాలు చేపట్టింది. పార్టీ సంస్థాగత వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఒక సంయుక్త కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు), ఐదుగురు సంయుక్త కార్యదర్శులు, ఇద్దరు జాతీయ అధికార ప్రతినిధులు, జోనల్ కమిటీలను సీజేపీ ప్రకటించింది. రేఖా శర్మ, అక్షయ్ షిండే, ప్రేమ్ ఆకాష్, అనం ఉజ్జామా, బాలకృష్ణ శుక్లా సంయుక్త కార్యదర్శులుగా, సుధీర్ సాంగ్వాన్, సిద్ధాంత్ భరద్వాజ్‌లు జాతీయ ప్రతినిధులుగా ఎంపికయ్యారు. క్షేత్రస్థాయి కార్యకలాపాల సమన్వయం కోసం నార్త్, ఈస్ట్, వెస్ట్ జోన్లకు ప్రత్యేక కోఆర్డినేషన్ కమిటీలను ఏర్పాటు చేశారు.

## పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌పై ప్రతిపక్ష నేత ఫైర్..

- **1971లో భారత్‌తో ఓటమిని గుర్తు చేస్తూ హెచ్చరికలు**
- **ప్రజల కష్టాలను పట్టించుకోవటం లేదంటూ ఆందోళన**

**ఇస్లామాబాద్, ఆగస్టు 23:**
పాకిస్థాన్‌లో రాజకీయ నేతలు, సైన్యం మధ్య విభేదాలు మరోసారి తెరపైకి వచ్చాయి. పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌ను ఉద్దేశించి.. జమియత్ ఉలేమాఇస్లాం (ఎఫ్) అధినేత మౌలానా ఫజ్లుర్ రెహ్మాన్.. ఘాటు వ్యాఖ్యలు చేశారు. సైనిక నాయకత్వం చేస్తున్న భారీ ప్రకటనలను ప్రస్తావిస్తూ.. 1971లో భారత్‌తో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ సైన్యం ఎదుర్కొన్న పరాభవాన్ని గుర్తు చేశారు. పెషావర్‌లో నిర్వహించిన జేయూఐఎఫ్ సమావేశంలో ఫజ్లుర్ రెహ్మాన్ మాట్లాడుతూ.. దేశం తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న సమయంలో సైనిక నాయకత్వం చేస్తున్న వ్యాఖ్యలపై ప్రశ్నలు



సంధించారు. పాకిస్థాన్‌ను తాము రక్షిస్తున్నామని చెప్పుకునే సైన్యం బలంగా ఉందని అంగీకరిస్తూనే..ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.

1971 భారత్‌పాకిస్థాన్ యుద్ధానికి సంబంధించిన ఘటనలను ప్రస్తావిస్తూ ఫజ్లుర్ రెహ్మాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అప్పట్లో పాకిస్థాన్ అధ్యక్షుడు, సైనిక పాలకుడు యాహ్యా ఖాన్ సైన్యాన్ని ఉద్దేశించి చివరి వరకు పోరాడతామని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. వీధులు, ఎడారులు, పొలాలు, కర్మాగారాలు, పర్వతాల్లోనూ పోరాడతామని అప్పట్లో చెప్పారని.. అయితే ఆ తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయిందని వ్యాఖ్యానించారు.

1971 డిసెంబర్‌లో జరిగిన యుద్ధం తర్వాత ఢాకాలో పాకిస్థాన్ సైన్యం లొంగిపోవడం, తూర్పు పాకిస్థాన్ విడిపోయి బంగ్లాదేశ్ ఏర్పడిన చరిత్రను మౌలానా ఫజ్లుర్ రెహ్మాన్ ప్రస్తావించారు. అప్పటి భారీ ప్రకటనలకు, ఆ తర్వాత జరిగిన పరిణామాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రస్తుత పాక్ సైనిక నాయకత్వానికి గుర్తుచేశారు. దేశంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో అధికార వ్యవస్థ ఎందుకు పట్టించుకోవడం లేదని ఫజ్లుర్ ప్రశ్నలు లేవనెత్తారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న హింస, రక్తపాతం దేశ భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని తీవ్ర హెచ్చరికలు చేశారు. దీర్ఘకాలంగా అణచివేత, హింస కొనసాగితే భౌగోళిక మార్పులకు దారితీసే పరిస్థితులు ఏర్పడవచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఇలాంటి పరిస్థితులను పాకిస్థాన్ ప్రజలు ఎంతకాలం భరించాలని ప్రశ్నించిన ఫజ్లుర్.. దేశంలో నెలకొన్న పరిస్థితులపై పాలకులు తమ ఉద్దేశాలను స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఫజ్లుర్ రెహ్మాన్ వ్యాఖ్యలు పాకిస్థాన్‌లో సైన్యం పాత్ర, ప్రభుత్వ విధానాలు, ప్రజలపై కొనసాగుతున్న ఒత్తిడి వంటి అంశాలపై మరోసారి చర్చకు దారితీశాయి. 1971 నాటి చరిత్రను ప్రస్తుత పరిస్థితులతో ముడిపెడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు పాక్ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్‌కు సుప్రీంకోర్టులో ఊరట



- **అరెస్టు నుంచి మధ్యంతర బెయిల్**

**లక్నో, ఆగస్టు 23 (ఎ.ఎం.ఎస్)**
: అయోధ్యలోని రామ మందిరానికి అందిన విరాళాలలో జరిగిన అవకతవకలపై కథనం రాసిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. అరెస్టు నుంచి మధ్యంతర బెయిల్ లభించింది. మంగళవారం కేసు విచారణ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్‌లు జయమల్య బాగ్చి, వి. మోహనలతో కూడిన ధర్మాసనం, ఎఫ్ఐఆర్ కాపీని ఉపాధ్యాయ్‌కు అందజేయాలని ఉత్తర ప్రదేశ్ పోలీసులను ఆదేశించింది. ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని, ఇతర తగిన ఉపశమనాలు కోరుతూ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాలని కూడా కోర్టు అతడిని కోరింది. ఒక రోడ్‌రేజ్ ఘటనకు సంబంధించి ఘజియాబాద్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను సవాలు చేస్తూ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అతని పిటిషన్ ప్రకారం, ఒక రోడ్‌రేజ్ ఘటన అనంతరం అతను ఒక వ్యక్తిపై దాడి చేసి, బెదిరించారన్న ఆరోపణలపై ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేయబడింది.ఈ కేసు కల్పిత ఆరోపణలపై ఆధారపడి ఉందని, తన స్వతంత్ర పాత్రికేయ కృషి కారణంగా తనను వేధించడానికి, భయపెట్టడానికే ఉద్దేశించబడిందని ఉపాధ్యాయ్ ఆరోపించారు.

## వేగంగా మారుతున్న సమీకరణాలు

- **పశ్చిమాసియాలో కీలక పరిణామం**
- **డిఫెన్స్ అగ్రిమెంట్‌లో చేరాలంటూ ఇరాన్‌కు ఆహ్వానం**

టెహ్రాన్, ఆగస్టు 23: పశ్చిమాసియాలో భద్రతా సమీకరణాలు వేగంగా మారుతున్న వేళ సంచలన పరిణామం తెరపైకి వచ్చింది. సౌదీ అరేబియా, టర్కీ, పాకిస్థాన్ కలిసి ఇటీవల కుదుర్చుకున్న మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్‌లో చేరాల్సిందిగా ఇరాన్‌కు ఆహ్వానం అందినట్లు సమాచారం. ఈ ప్రతిపాదనను ఇరాన్ పరిశీలిస్తున్నట్లు ఇరాన్ పార్లమెంట్ అధికారిక వార్తా సంస్థ అధిపతి మెహ్దీ రహీమి వెల్లడించినట్లు పాకిస్థాన్‌కు చెందిన మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఇరాన్‌ను ఏ దేశం ఆహ్వానించింది.. ఎప్పుడు ప్రతిపాదన వచ్చింది.. సభ్యత్వానికి ఎలాంటి షరతులు ఉన్నాయి.. వంటి వివరాలు మాత్రం ఇంకా స్పష్టంగా తెలియరాలేదు.

మక్కా ఒప్పందం వ్యవస్థాపక సభ్య దేశాలైన సౌదీ అరేబియా, టర్కీ, పాకిస్థాన్ కూడా ఇప్పటివరకు ఇరాన్‌కు ఆహ్వానం పంపిన విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించలేదు. సౌదీ క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్, టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆగస్ట్ 7వ తేదీన మక్కాలో మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్‌పై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంలోని కీలక అంశం ప్రకారం.. ఒక సభ్య దేశంపై సాయుధ దాడి జరిగితే.. దాన్ని మిగిలిన సభ్య దేశాలపై జరిగిన దాడిగా పరిగణించే విధంగా పరస్పర రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేశారు.

ఈ కారణంగానే ఈ ఒప్పందాన్ని పలువురు విశ్లేషకులు 'ఇస్లామిక్ నాటో'గా అభివర్ణిస్తున్నారు. అయితే నాటోలోని ఆర్టికల్ 5 తరహాలో దాడి జరిగినప్పుడు ఏ దేశం ఎలాంటి సైనిక చర్య తీసుకోవాలన్నది మక్కా



ఒప్పందం బహిరంగ పాఠ్యంలో స్పష్టంగా పేర్కొనలేదు. మక్కా పాక్ట్‌లో పరస్పర రక్షణతో పాటు రక్షణ పరిశ్రమలో సహకారం, సంయుక్త సైనిక విన్యాసాలు, నిఘాసమాచార భాగస్వామ్యం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. డిఫెన్స్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్, సంయుక్తంగా ఆయుధాల తయారీ, వ్యూహాత్మక సమాచార మార్పిడికి కూడా ఈ ఒప్పందం అవకాశం కల్పిస్తోంది.

పాకిస్థాన్ ఇప్పటికే ఈ కూటమిని 3 దేశాలకు మాత్రమే పరిమితం చేయకూడదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఈ కూటమి ఎక్స్‌క్లూజివ్ క్లబ్‌గా మారకూడదని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యానించారు. ఇది పూర్తిగా రక్షణాత్మక కూటమి అని విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ పేర్కొన్నారు. ఈజిప్ట్‌ను భవిష్యత్ సభ్య దేశంగా పరిగణించే అవకాశం ఉందని.. సిరియా, బంగ్లాదేశ్ కూడా ఒప్పందాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.



## పాట్నాలో ఉద్రిక్తత..


- **విద్యార్థులపై నీటి ఫిరంగులు**

**పాట్నా, ఆగస్టు 23 (ఎ.ఎం.ఎస్) :**
ప్రశ్నపత్రాల లీకులు, పరీక్షా అవకతవకలు, ఉద్యోగ సమస్యలపై పాట్నా విద్యార్థులు గాంధీ మైదాన్ నుంచి ముఖ్యమంత్రి నివాసం వైపుగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. 70వ బీపీఎస్సీ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గాంధీ మైదాన్ నుంచి రాజ్‌భవన్ వైపుగా మార్చ్ చేస్తున్న విద్యార్థులను బీహార్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థుల కవాతును అడ్డుకోవడానికి పోలీసులు వాటర్ కెనాన్ ఉపయోగించారు. పేపర్ లీక్‌లు, వివిధ పరీక్షలలో అవకతవకలు మరియు ఉపాధి సంబంధిత సమస్యలపై ఆందోళన వ్యక్తం చేస్తూ వందలాది మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చారు. కాగా, బీహార్‌లో విద్యా వ్యవస్థను మెరుగుపరచాలని, అలాగే రాష్ట్రంలో తరచుగా జరుగుతున్న పరీక్ష పత్రాల లీకేజీలను అరికట్టాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. "బీహార్‌లో విద్యా వ్యవస్థను మెరుగుపరచాలన్నదే మా డిమాండ్ అని, రాష్ట్రంలో తరచుగా జరుగుతున్న పరీక్ష పత్రాల లీకేజీల గురించి మేము ఆందోళన చెందుతున్నామని" వారు మీడియాతో చెబుతున్నారు.

## నిజ్జర్ హత్యలో బిగ్ ట్విస్ట్..

- **తమ గ్యాంగే చంపిందంటూ గోల్డీ బ్రార్ ఆడియో లీక్**
- **హత్యకు దారితీసిన కారణాలపై వివరణ**

**ఒట్టావా, ఆగస్టు 23:**
భారత్‌కెనడా సంబంధాలు చెడిపోవడానికి కారణమైన.. 3 ఏళ్ల క్రితం ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకేసులో బిగ్ ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది యూకేకు చెందిన ఖలిస్థానీ ఉగ్రవాది పరమ్‌జిత్ సింగ్ పమ్మాతో.. గోల్డీ బ్రార్ మాట్లాడినట్లు చెబుతున్న ఈ ఆడియోలో నిజ్జర్ హత్యకు దారితీసిన కారణాలను గోల్డీ బ్రార్ వివరించినట్లు తెలుస్తోంది. ఆ లీకైన ఆడియోలో గోల్డీ బ్రార్ చేసిన ఆరోపణల ప్రకారం.. నిజ్జర్ డ్రగ్స్ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్న వ్యక్తులకు మద్దతు ఇచ్చేవాడని.. వారిని తన ప్రయోజనాల కోసం



బలోపేతం చేశాడని పేర్కొన్నాడు. తర్వాత అప్పటి కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో.. నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్లకు సంబంధం ఉందొచ్చని చేసిన ఆరోపణలు రెండు దేశాల మధ్య తీవ్ర వివాదానికి కారణం అయ్యాయి. అయితే భారత్ మాత్రం ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. జస్టిన్ ట్రూడో వ్యాఖ్యల తర్వాత భారత్‌కెనడా మధ్య దౌత్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

ఇరుదేశాలు దౌత్య సిబ్బందిపై చర్యలు తీసుకోవడంతో పాటు పలు ద్వైపాక్షిక సంబంధాలు స్తంభించాయి. ఆ తర్వాత కెనడాలో రాజకీయ మార్పులు చోటు చేసుకోవడంతో ఇరుదేశాల మధ్య సంబంధాలను తిరిగి సాధారణ స్థితికి తీసుకురావడానికి ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయి.

## రామ్ రహీమ్‌కు మళ్లీ పెరోల్..

- **17వ సారి బయటకు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 23 (ఎ.ఎం.ఎస్) :**
ఇద్దరు మహిళా అనుచరులపై లైంగికదాడి కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్న డేరా సచ్చా సౌదా అధినేత గుర్మీత్ రామ్ రహీమ్‌కు మరోసారి పెరోల్ లభించింది. ఈసారి 21 రోజుల పాటు జైలు నుంచి బయట ఉండేందుకు అనుమతి ఇచ్చారు.2017లో శిక్ష పడిన తర్వాత రామ్ రహీమ్ జైలు నుంచి బయటకు రావడం ఇది 17వసారి. ప్రస్తుతం హర్యానాలోని రోహ్‌తక్ సునారియా జైలులో ఉన్న అతడు, పెరోల్ సందర్భంగా సిర్సాలోని డేరా సచ్చా సౌదా ప్రధాన కార్యాలయానికి వెళ్లనున్నాడు. ఈ ఏడాది మే 26న అతడికి 30 రోజుల పెరోల్ మంజూరైంది. ఆ సమయంలో కూడా సిర్సా డేరా కేంద్రంలోనే ఉన్నాడు. ఈ ఏడాది జనవరిలో 40 రోజుల పెరోల్, 2025 ఆగస్టులో మరో 40 రోజుల పెరోల్ లభించింది. 2025 ఏప్రిల్‌లో 21 రోజుల ఫర్లో, అదే ఏడాది జనవరిలో 30 రోజుల పెరోల్ కూడా ఇచ్చారు. పంజాబ్, హర్యానా, రాజస్థాన్‌తో పాటు పలు రాష్ట్రాల్లో డేరా సచ్చా సౌదాకు భారీ సంఖ్యలో అనుచరులు ఉన్నారు. హర్యానాలోని సిర్సా, ఫతేహాబాద్, కురుక్షేత్ర, కైతల్, హిసార్ జిల్లాల్లో ఈ సంస్థ ప్రభావం ఎక్కువగా ఉంది. మరోవైపు 2002లో జర్నలిస్టు రామ్ చంద్ర ఛత్రపతి హత్య కేసులో రామ్ రహీమ్‌ను ఈ ఏడాది మార్చిలో పంజాబ్‌హర్యానా హైకోర్టు నిర్దోషిగా ప్రకటించింది. ఈ కేసులో 2019లో సీబీఐ ప్రత్యేక కోర్టు విధించిన యావజ్జీవ శిక్షను హైకోర్టు కొట్టివేసింది.

## తరుణ్ తేజ్‌పాల్‌కు సుప్రీంలో ఎదురు దెబ్బ

- **రెండు వారాల్లోగా లొంగిపోవాలంటూ ఆదేశాలు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 23 (ఎ.ఎం.ఎస్) :**
అత్యాచార కేసులో దోషిగా తేలిన మాజీ తెహెల్కా ఎడిటర్ఇన్‌చీఫ్ తరుణ్ తేజ్‌పాల్ కు సుప్రీంలో కోర్టులో ఎదురు దెబ్బతగిలింది. రెండు వారాల్లోగా లొంగిపోవాలని ఉన్నత న్యాయస్థానం మంగళవారం ఆదేశించింది. బొంబాయి హైకోర్టు తనను దోషిగా నిర్ధారిస్తూ ఇచ్చిన తీర్పుపై చేసిన



అప్పీలు విచారణకు వచ్చే వరకు లొంగిపోకుండా మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం సుప్రీం కోర్టు తిరస్కరించింది.

2013లో తన మాజీ సహోద్యోగిపై అత్యాచారం చేసిన కేసులో, 2021లో తీర్పును రద్దు చేస్తూ, బాంబే హైకోర్టు ధర్మాసనం ఆగస్టు 6న తేజ్‌పాల్‌ను దోషిగా నిర్ధారించి 10 ఏళ్ల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## సాగునీటి ప్రాజెక్టులపై ఉత్తమ్ ఉక్కుపాదం



**భూసేకరణ, పరిహారం చెల్లింపులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, నిర్దేశిత ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం-పునరుద్ధరణ ఆర్అండ్ఆర్, అటవీ సంబంధిత సమస్యలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడీఓసీ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూసేకరణ, పెండింగ్‌లో ఉన్న ఆర్అండ్ఆర్ చెల్లింపులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియను చీఫ్ ఇంజినీర్లు సవాల్‌గా తీసుకుని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.

రెవెన్యూ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్‌కు సంబంధించిన టోకెన్లను త్వరితగతిన క్లియర్ చేయడంతో పాటు పెండింగ్ అవార్డులను వీలైనంత త్వరగా పాస్ చేయాలని తెలిపారు. కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరిన నిధులు అర్హులైన లబ్ధిదారులకు త్వరగా చేరేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తూ భూమిని సకాలంలో సేకరించాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సమస్యల్లో ఎలాంటి అవరోధాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని మంత్రి సూచించారు. అవసరమైన అంశాలను తన దృష్టికి నేరుగా తీసుకురావాలని కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల శాఖ కార్యదర్శితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పెండింగ్ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలి

అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులతో మాట్లాడుతూ.. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్ అవార్డులు, టోకెన్లు, పరిహారం చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. భూసేకరణకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి, అర్హులైన రైతులు, నిర్వాసితులకు నిబంధనల ప్రకారం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల పనులకు భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలు అవరోధంగా మారకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అవసరమైన చోట సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నీటిపారుదల, భూసేకరణ, రెవెన్యూ తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**– సీపీ శ్వేత, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**హనుమకొండ, ఆగస్టు 25 (వుదయం జిల్లా ప్రతినిధి) :**




రోడ్డు ప్రమాదాల నివారణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన 'జిల్లా స్థాయి రోడ్డు భద్రతా కమిటీ' సమావేశంలో వారు మాట్లాడారు.

రోడ్ల పక్కన ప్రైవేట్ బస్సులు, ఇతర వాహనాలు నిలపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని సిటీ బయట లేదా రంగలీలా మైదానం, హయగ్రీవాచారి మైదానాల్లో మాత్రమే నిలిపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రోడ్డు భద్రత, మార్కింగ్, రహదారులపై ఎడ్జ్ లైన్స్ స్పష్టంగా ఉండేలా లైన్ మార్కింగ్ చేయాలి. రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగిన వెంటనే బాధితులను త్వరగా ఆస్పత్రులకు తరలించేలా సమీప హాస్పిటల్స్ మ్యాపింగ్ చేసి, బ్లూ కోల్ట్స్ సిబ్బందికి, అంబులెన్స్ డ్రైవర్లకు పూర్తి అవగాహన కల్పించాలి.బ్లాక్ స్పాట్స్, డెవలప్‌మెంట్, జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించాలి. హసన్‌పర్తి చెరువు కట్ట వద్ద డివైడర్లు ఏర్పాటు చేయాలని, పోతన నగర్ వద్ద డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వెండింగ్ జోన్లు, వినాయక విగ్రహాలు, ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను తొలగించి, స్ట్రీట్ వెండర్స్ కోసం ప్రత్యేకంగా 'వెండింగ్ జోన్లు' కేటాయించాలి. అలాగే వినాయక చవితి సందర్భంగా ప్రధాన రహదారులకు ఇబ్బంది లేకుండా ఖాళీ మైదానాల్లోనే విగ్రహాల విక్రయాలు జరిగేలా చూడాలని, మట్టి గణపతుల వాడకంపై ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, అదనపు కలెక్టర్లు ఎన్. రవి, శేషాద్రి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, రవాణా, పోలీస్, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణతోనే వేగవంతమైన అభివృద్ధి



**మొక్కలు నాటడమే కాదు.. వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలి...**
**పచ్చదనం పెరిగితే వర్షపాతం, పర్యావరణ సమతుల్యత మెరుగుపడుతుంది**
**స్తంభాద్రి ప్రకృతి వనం (వెలుగుమట్ల అర్బన్ పార్కును) ఆహ్లాదకరమైన రిక్రియేషన్ ప్రదేశంగా అభివృద్ధి చేయాలి**
**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం వుదయం బ్యూరో, ఆగస్టు -25**

మొక్కలు నాటడమే కాకుండా వాటి మనుగడ, సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. స్తంభాద్రి ప్రకృతి వనం (వెలుగుమట్ల) అర్బన్ పార్కులో మంగళవారం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌తో కలిసి పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రస్తుతం వన మహోత్సవ కార్యక్రమాల్లో మొక్కలు నాటడంపైనే ఎక్కువగా దృష్టి పెడుతున్నామని, అయితే వాటి మనుగడ, సంరక్షణపై కూడా అంతే శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. మొక్క నాటిన ప్రతి ఒక్కరూ దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.అడవుల నరికివేత, పచ్చదనం తగ్గిపోవడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా వాతావరణంలో తీవ్ర మార్పులు చోటు చేసుకుంటున్నాయని మంత్రి తెలిపారు. పసిఫిక్ మహా సముద్రం ఇంతగా వేడెక్కిన పరిస్థితి గత 150 సంవత్సరాల చరిత్రలో ఎన్నడూ లేదని, రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. ప్రస్తుత తరంలో అనేక రకాల చెట్లను గుర్తించలేని పరిస్థితి ఏర్పడుతోందని, పిల్లలకు ప్రకృతి, పర్యావరణంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి శాఖ సమన్వయంతో పని చేసినప్పుడే అభివృద్ధిలో మంచి మార్పు సాధ్యమవుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ దుర్గా ప్రసాద్, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, డిఆర్డీవో శ్రీరామ్, ఆర్డీఓ శ్రీనివాస్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి.

**రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.**
**జిల్లాలో 25 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి ఆగస్టు 25.**



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యతను స్వీకరించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని ఆమె అన్నారు. వరంగల్ నగరంలోని రంగసాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా ఫారెస్ట్ అధికారి నిఖిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్ తదితరులు మొక్కలు నాటారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన ఓపెన్ జిమ్‌ను మంత్రి ప్రారంభించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి వాటి వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా వన మహోత్సవ కార్యక్రమం కొంత ఆలస్యమైందని తెలిపారు. ఒక్క రోజులోనే 10 శాతం మొక్కలు నాటేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటిలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. సకాలంలో వర్షాలు కురవకపోవడానికి తగినంత వృక్ష సంపద లేకపోవడం కూడా ఒక ప్రధాన కారణమని మంత్రి పేర్కొన్నారు. వృక్షాలు మానవ మనుగడకు ఎంతో దోహదపడతాయని, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు చెట్లు అత్యంత అవసరమని మంత్రి అన్నారు. చెట్లను నరకకుండా కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

25 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 25 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 13 లక్షల మొక్కలు నాటినట్లు వెల్లడించారు. మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని చెప్పారు.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి వృక్షాలుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకోవాలని సూచించారు.

వన మహోత్సవంలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమ, జడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్, వివిధ శాఖల అధికారులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి!

**మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు.**
**– జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు.**

**ములుగు, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి) :**



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు పాటుపడాలని, మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు తెలిపారు. వన మహోత్సవం సందర్భంగా మంగళవారం గట్టమ్మ సమీపంలోని పంచాయతీరాజ్ పైలాన్ ఆవరణలో జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనాతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కలు, అడవులు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడంతోపాటు వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు పచ్చదనాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, ప్రకృతిని పరిరక్షించే సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని సూచించారు.భావితరాలకు స్వచ్ఛమైనగాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను కాపాడినప్పుడే వనమహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎఫ్‌డీఓ సత్తయ్య, జాకారం సర్పంచ్, అటవీ శాఖ అధికారులు,

## మహిళా సంఘాలు వ్యాపార రంగాలు, వాణిజ్య పంటల్లో రాణించాలి
### జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్



**మహబూబాబాద్, ఆగస్టు 25(వుదయం ప్రతినిధి) :**

స్వయం సహాయక బృందాల సభ్యులు సంప్రదాయ వ్యాపారాలకే పరిమితం కాకుండా వ్యాపార, పారిశ్రామిక రంగాలు, వాణిజ్య పంటల వైపు అడుగులు వేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో, పరిశ్రమల శాఖ, ఉద్యానవన శాఖ మరియు బ్యాంకింగ్ సెక్టార్ల ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలపై నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. తక్కువ పెట్టుబడితో స్థిరమైన రాబడినిచ్చే ఆయిల్ పామ్, కూరగాయలు, పండ్లు, పువ్వులు, ముల్బరీ (పట్టు సాగు) వంటి పంటల వైపు రైతులు, మహిళలు మళ్లాలని సూచించారు. అదనపు ఆదాయం కోసం పుట్టగొడుగుల పెంపకం, తేనెటీగల పెంపకం చేపట్టాలని, దంతాలపల్లి మహిళా సంఘాల సభ్యులు కోరిన మష్రూమ్ పరిశ్రమ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళలు సమూహంగా ఏర్పడి ఫుడ్ ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, పశుపోషణ, వస్త్ర తయారీ, హస్తకళల యూనిట్లతో పాటు హాస్పిటాలిటీ సెక్టార్‌లోని అవకాశాలనుసద్వినియోగం చేసుకోవాలని కోరారు. 'పొదుపు నుంచి పెట్టుబడి వైపు' సాగే మహిళలకు ప్రభుత్వం, బ్యాంకులు, ద్వారా రుణాలు, సబ్సిడీలు, సాంకేతిక శిక్షణ అందిస్తామని అధికారులు తెలిపారు. ద్వారా నూతన వ్యాపార అవకాశాలపై అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, ఉద్యానవన అధికారి జి. మరియన్నా, యాదగిరి, నాబార్డ్ ప్రతినిధులు, శ్రీకాంత్, మహిళా సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేత్రదానం చేయండి చిరంజీవులు కండి



**అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి**

**జయశంకర్ భూపాలపల్లి ఆగస్టు 25(వుదయం జిల్లా ప్రతినిధి)**

అంధులకు ఆశాజ్యోతి నేత్రదానమే మరణానంతరం దానం చేసిన కళ్ళతో ఇద్దరు అంధులకు చూపునివ్వచ్చని అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ఏర్పాటుచేసిన 41 వ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జిల్లా కలెక్టరేట్ లో ఈజిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ దేవేందర్ అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమావేశం నేత్రదాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి మాట్లాడుతూ నేత్రదానం ఒక కుటుంబ సాంప్రదాయం కావాలని, నర్సింగ్ విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నేత్రదానం పట్ల సమాజంలో అవగాహన కల్పించాలని అన్నారు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరత్నం మాట్లాడుతూ ఈ పక్షోత్సవాల సందర్భంగా జనరల్ హాస్పిటల్ లో కంటి వైద్యులచే ప్రత్యేకమైన స్క్రీనింగ్ ఏర్పాటు చేయబడుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అలాగే నేత్రదానం పట్ల కూడా అవగాహన కల్పిస్తామని తెలియజేశారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ దేవేందర్ మాట్లాడుతూ మరనానంతరం ప్రతి వ్యక్తి కళ్ళను కాల్చకుండా నేత్రదానం చేసి ఇద్దరు అందుల జీవితాలలో వెలుగు నింపడానికి నేత్రదానం చేయాలని ఈ విషయాలపట్ల అందరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ శ్రీదేవి డాక్టర్ సందీప్, డాక్టర్ రాహుల్ , డాక్టర్ దేవేందర్ , ఆప్తాలమిక్ అధికారి బూరుగు రవికుమార్, సత్యనారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీదేవి, మురళీధర్ రెడ్డి జమాలుద్దీన్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశానంతరం ఆశాలు, నర్సింగ్ విద్యార్థులు వైద్య ఆరోగ్య ఉద్యోగులు ఆధ్వర్యంలో నేత్రదాన అవగాహన ర్యాలీ ని కలెక్టరేట్ నుండి నిర్వహించారు. ఈ ర్యాలీ ని విజయలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు.

## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత
### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి) :**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్యమని, నాటిన ప్రతి మొక్కను బాధ్యతగా సంరక్షించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. మంగళవారం జనగామ మండలం చౌడారం గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల భాగస్వామ్యంతోనే వన మహోత్సవ లక్ష్యాలు నెరవేరుతాయని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లోని ఖాళీ ప్రభుత్వ స్థలాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, రహదారులు, చెరువుల పరిసరాల్లో విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. నాటిన మొక్కలకు నీరు అందించడం, ట్రీ గార్డులు ఏర్పాటు చేయడం ద్వారా పశువుల నుంచి కాపాడుకోవాలని స్పష్టం చేశారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారానే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమన్నారు.

ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ భాస్కర్, ఎఫ్ఆర్ఓ భాస్కర్, డీఏఓ అంబికా సోనీ, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఎంపీడీఓ మహేష్‌నాయక్, స్థానిక సర్పంచ్ కె.పద్మ, ఉప సర్పంచ్ ప్రవీణ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్‌ను అరెస్టు

**సుమారు 1 కోటి 25లక్షల విలువగల 251 కిలోల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం, 9వేల రూపాయల నగదు, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం**

**హనుమకొండ క్రైం, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి) :**




వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా, వారి బంగారు భవిష్యత్తును కాపాడటంతో పాటు, గంజాయి, మత్తు పదార్థాలను విక్రయాలకు పాల్పడే వారిని నియంత్రించి గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది. ఇందులో భాగంగా ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్‌కుమార్ అధ్వర్యంలో దామెరపోలీసులు అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుత్ను నిందితుడుని అదుపులోకి తీసుకోని విచారణ చేయగా గంజాయి కోనుగోలు, విక్రయాలకు సంబంధించి కీలక వివరాలను వెలుగులోకి వచ్చాయి.ముదిగొండ నాగేశ్వర్ రావు, వయస్సు 55, పులుకుర్తిగ్రామం, దామెర మండలం, హన్మకొండ జిల్లా. ఇతను సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో నిందితుడు తనకు వున్న నెట్‌వర్క్ ద్వారా ఒడిషా రాష్ట్రానికి చెందిన రమేష్, సుధాకర్ వద్ద తక్కువ ధరకు గంజాయి కోనుగోలు చేసి తెలంగాణ, మహరాష్ట్ర, కర్ణాటక, అంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించి నిందితులు ఉర్దు, రాందాస్ శేషరావు బీరదార్ , అక్లీం, షారుఖ్ ఖాన్, షేక్ అక్బర్, నునావత్ రాజుల ద్వారా ఎక్కువ ధరకు విక్రయించినట్లుగా ప్రాథమిక విచారణలో వెల్లడైంది.పోలీసులు పట్టుబడిన నిందితుడు ఇచ్చిన సమాచారం భారీ మొత్తంలో సుమారు 1కోటి 25లక్షల రూపాయల విలువగల గంజాయిని స్వాధీనం చేసుకోబడింది.మత్తు పదార్థాల అక్రమ రవాణాతో పాటు వినియోగంపై తెలంగాణ పోలీస్ విభాగం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. యువత మత్తు పదార్థాల బారిన పడకుండ, విక్రయదారులపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాము. మత్తు పదార్థాల కట్టిడికై ప్రజలు సైతం వంతు సహకారం అందించాలన్నానగంజాయి స్మగ్లర్‌ను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పరకాల ఏసిపి సతీష్‌బాబు,

శాయంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఆత్మకూర్ ఇన్‌స్పెక్టర్ సంతోష్, దామెర ఎస్.వ వీరభద్రరావు, శాయంపేట ఎస్.ఐ పరమేశ్వర్, పరకాల ఎస్.ఐ రఘుపతితో పాటు ఏఏఓ సల్మాన్ పాషా, దామెర, శాయంపేట కానిస్టేబుళ్ళను మన

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**రాంపురం తండాలో వనమహోత్సవంలో మొక్కలు నాటిన కలెక్టర్, ఎస్పీ**

**సూర్యాపేట , ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి):**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం మోతే మండలం రాంపురం తండాలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవంలో కలెక్టర్, జిల్లా ఎస్పీ కె.నరసింహ పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మానవ జీవన విధానానికి మొక్కలే కీలకమని, మొక్కలను పెంచడం వలన అవి మన భావితరాలకు కావలసిన ఫలాలను అందిస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమాల్లో రాంపురం సర్పంచ్ బానోతు సత్తెమ్మ, మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్ రెడ్డి, తహసీల్దార్ వెంకన్న, ఎంపీడీవో సందీప్ కుమార్, హెడ్మాస్టర్ నళిని, ఎంపీవో వంశీకృష్ణ, జర్నలిస్టులు, పాల్గొన్నారు

## ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**యాదాద్రి భువనగిరి, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి) :**



రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం-పునరావాస పునరుద్ధరణ (ఆర్ అండ్ ఆర్), అటవీ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.మంగళవారం, హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ సమస్యలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, నిర్దేశిత ఆయకట్టుకు సాగునీరు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ముఖ్యమంత్రి ఆమోదంతో ఇటీవల సుమారు రూ. 2,800 కోట్ల నిధులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, కాలువల నిర్మాణంలో భాగంగా సేకరించిన భూముల యజమానులకు నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, ఇరిగేషన్ యస్. ఈ రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా గౌడ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**జిల్లా అధ్యక్షుడిగా నకరికంటి కాశయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పుల్లెంల శ్రీనివాస్ గౌడ్**

**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి ఆగస్టు 25**

నల్గొండ పట్టణ కేంద్రంలో తెలంగాణ గౌడ సంఘం నల్గొండ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల జీఎల్ గార్డెన్‌లో జిల్లా గౌడ సంఘం సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షుడు నకరికంటి కాశయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పల్లె లక్ష్మణ్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, రాష్ట్ర కోశాధికారి రవి గౌడ్ తో పాటు ఇతర రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు. జిజిల్లా అధ్యక్షుడిగా నకరికంటి కాశయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా పొన్నం లక్ష్మయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ సభ్యులకు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పుల్లెంల అచ్చాలు గౌడ్ వద్దేపల్లి గోపాల్ గౌడ్, ఆకునూరి నారాయణ గౌడ్, కొన్నే శంకర్ గౌడ్, సైదులు గౌడ్ జేరి పోతుల శంకర్ గౌడ్ ఇతగోని వేంకటేశ్వర్లు సుర్గి యాదగిరి కొప్పు కృష్ణ వేముల నర్సింహ సతయ m సైదులు g కృష్ణ లాలయ్య బండారి గోవర్దన్ యరుకలి శంకర్ గౌడ్ పేరు పలువురు గౌడ సంఘం పెద్దలు, నాయకులు, సభ్యులు పాల్గొన్నారు

# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలి : కలెక్టర్

**ఓదెల, కాల్వశ్రీరాంపూర్, రామగుండం, మంథని, పెద్దపల్లిలోని 2బీహెచ్‌కే ఇళ్లను పూర్తిస్థాయిలో కేటాయించాలి**

**ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) కింద కేంద్ర నిధులు పొందేందుకు సెప్టెంబర్ 5లోగా లబ్ధిదారుల వివరాలను ఎంఐఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి**

**ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి**

**పెద్దపల్లి, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**

జిల్లాలో ఓదెల, కాల్వశ్రీరాంపూర్, రామగుండం, మంథని, పెద్దపల్లి ప్రాంతాల్లో నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లను పూర్తిస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు కేటాయించేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.జిల్లాలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, నిర్మాణం పూర్తయిన 2బీహెచ్‌కే ఇళ్ల కేటాయింపు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) పథకం, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో నిర్మాణం పూర్తయి ఇంకా కేటాయించని 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఓదెల, కాల్వశ్రీరాంపూర్, రామగుండం, మంథని, పెద్దపల్లి ప్రాంతాల్లో నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లను పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు కేటాయించేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్మాణం పూర్తయిన ఇళ్లు ఖాళీగా ఉండకుండా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి ఇళ్లను కేటాయించే ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందుకోసం సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో అవసరమైన పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) పథకం కింద



కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు పొందేందుకు అవసరమైన లబ్ధిదారుల వివరాలన్నింటినీ సెప్టెంబర్ 5, 2026లోగా ఎంఐఎస్ పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారుల వివరాల నమోదు, డేటా అప్‌లోడ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సంబంధిత అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకం ద్వారా ప్రయోజనం అందేలా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, అర్హులైన వారిని పారదర్శకంగా ఎంపిక చేయాలని సూచించారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన పథకాల పురోగతిని అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు త్వరితగతిన అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ పి. పవన్ కుమార్, గృహ నిర్మాణ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేను అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలి..కలెక్టర్

**జగిత్యాల ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**

జిల్లాలో చేపట్టిన గ్రామాల రీ సర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వ మార్గదర్శకాలు నిర్దేశిత కార్యాచరణ ప్రకారం అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు మంగళవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని తహసీల్దార్లు గిర్దావర్లు గ్రామ పాలనాధికారులకు (జిపిఓఎస్) గ్రామాల రీ సర్వే ప్రక్రియపై సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే ద్వారా గ్రామాల్లోని ప్రతి భూ కమతాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఖచ్చితంగా కొలిచి భూ రికార్డులను నవీకరించడం జరుగుతుందని తెలిపారు భూ యజమానుల హక్కుల పరిరక్షణతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలను నివారించడమే రీ సర్వే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు రీ సర్వే ప్రారంభానికి ముందు గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి భూ యజమానులు పట్టాదారులు రైతులు ప్రజాప్రతినిధులకు సర్వే కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు గ్రామ సరిహద్దులు ప్రభుత్వ భూములు అటవీ భూములు చెరువులు కుంటలు వాగులు రహదారులు శ్మశానవాటికలు ప్రజా అవసరాలకు కేటాయించిన భూములు తదితర సామూహిక ఆస్తులను స్పష్టంగా గుర్తించి రికార్డు చేయాలని ఆదేశించారు సర్వే సమయంలో రెవెన్యూ రికార్డులు పాత గ్రామ పటాలు సేత్వార్ టిప్పన్ ఖాస్రా పహాణి ప్రస్తుత భూ రికార్డులు రిజిస్ట్రేషన్ పత్రాలు క్షేత్ర స్థాయి వాస్తవ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించాలని తెలిపారు పాత సర్వే నంబర్లు కొత్త భూ కమతాల మధ్య సంబంధాన్ని తెలియజేసే కోరిలేషన్ స్టేట్‌మెంట్ ఫీల్డ్ రిజిస్టర్ ల్యాండ్ పార్సిల్ మ్యాప్ గ్రామ పటం తదితర రికార్డులను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా రూపొందించాలని సూచించారు భూ కమతాల కొలతలు పూర్తయిన అనంతరం సంబంధిత భూ యజమానులకు నోటీసులు జారీ చేసి వారి సమక్షంలో హద్దులను నిర్ధారించాలని తెలిపారు అభ్యంతరాలు క్లెయిమ్‌లు వచ్చినపుడు వాటిని నిర్ణీత గడువులో స్వీకరించి రికార్డులు క్షేత్ర స్థాయి పరిస్థితులను పరిశీలించిన తర్వాత నిష్పక్షపాతంగా పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామ పాలనాధికారులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి సర్వే బృందాలకు అవసరమైన భూ రికార్డులు స్థానిక సమాచారం అందించాలని సూచించారు గిర్దావర్లు రోజువారీ సర్వే పనులను పర్యవేక్షించాలని తహసీల్దార్లు మండల స్థాయిలో మొత్తం ప్రక్రియను సమన్వయం చేస్తూ పురోగతిని నిరంతరం సమీక్షించాలని తెలిపారు రీ సర్వే అనేది కేవలం భూములను కొలిచే కార్యక్రమం మాత్రమే కాదని గ్రామంలోని ప్రతి అంగుళం భూమికి సంబంధించిన సమగ్రమైన శాశ్వతమైన విశ్వసనీయమైన రికార్డును రూపొందించే కీలక కార్యక్రమమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా పని చేసి రీ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు శిక్షణ కార్యక్రమంలో రీ సర్వేకు సంబంధించిన ముందస్తు కార్యక్రమాలు గ్రామ సరిహద్దుల నిర్ధారణ గ్రౌండ్ ట్రూతింగ్ భూ కమతాల కొలత మ్యాపుల తయారీ రికార్డుల పరిశీలన ఫారాలు రిజిస్టర్ల నిర్వహణ అభ్యంతరాల పరిష్కారం తుది భూ రికార్డుల రూపకల్పన తదితర అంశాలను అధికారులకు సవివరంగా వివరించారు.




ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత సంబంధిత జిల్లా అధికారులు రెవెన్యూ సర్వే ల్యాండ్ రికార్డుల శాఖ అధికారులు తహసీల్దార్లు గిర్దావర్లు గ్రామ పాలనాధికారులు తదితరులు పాల్గొన్నారు

## వన మహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను రక్షించాలి: కలెక్టర్



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, (వుదయం ప్రతినిధి), ఆగస్టు 25:**

భావితరాలకు సమతుల్యమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవం–2026 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హరిత, ఎస్పీ నితిక పంత్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, జిల్లా అటవీ అధికారి బాలమణితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా అవి ఎదిగే వరకు బాధ్యతగా సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి కర్తవ్యమని తెలిపారు.మొక్కలు పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడంతో పాటు భవిష్యత్తు తరాలకు సహజమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమానికి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో సాధించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వన సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు, విద్యార్థులు, యువతతో పాటు ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని కలెక్టర్ కె. హరిత పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం, గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ, అటవీ శాఖ అధికారులు, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత-కలెక్టర్

**మంచిర్యాల /ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**

మొక్కలు నాటి సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా సమతుల్య వాతావరణాన్ని నిర్మించవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట ప్రాంతంలోని గాంధారి వనంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మురళీ కృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా భావితరాలకు సహజమైన సమతుల్య వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. చెట్ల ద్వారా మనకు కావలసిన సహజవాయువు, ఆరోగ్యకరమైన ఆహారం, ఆశ్రయం లభిస్తాయని, వర్షాలు సమృద్ధిగా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంగళవారం రోజున 4 లక్షల మొక్కలను నాటడం జరిగిందని, జిల్లాకు నిర్దేశించిన 41 లక్షల మొక్కల లక్ష్యాన్ని దాదాపు 80 శాతం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.



ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటడమే కాకుండా సంరక్షించాలని, సమతుల్య వాతావరణ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట: కలెక్టర్

**ఆదిలాబాద్, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి):**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం బోథ్‌లోగల ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఐండార్ అనూషతో కలిసి నూతనంగా నిర్మించిన నాలుగు అదనపు తరగతి గదులను ప్రారంభించారు. 1,200 మంది విద్యార్థులు నాలుగు మాధ్యమాల్లో విద్యనభ్యసిస్తున్న ఈ కళాశాల జిల్లాకే తలమానికంగా నిలుస్తోందని కలెక్టర్ అన్నారు. అసంపూర్తిగా ఉన్న మొదటి అంతస్తులోని నాలుగు గదులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరై ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించాలని సూచించారు. డిజిటల్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి



కళాశాలలో అందుబాటులో ఉన్న ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్‌పీ) ద్వారా నీట్, ఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు డిజిటల్ కోచింగ్ పొందాలని కలెక్టర్ సూచించారు. కష్టపడి చదివి ఉత్తమ ర్యాంకులు సాధించి కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అనంతరం వన మహోత్సవంలో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, డీఈఓ గణేష్ జాదవ్, డీఎంఓ కలీం, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, కౌన్సిలర్లు, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరిని కలిసిన ఆర్యవైశ్య సంఘం నేతలు

**నూతన మండల, పట్టణ అధ్యక్షులకు మంత్రి సన్మానం**

**ధర్మపురి,ఆగస్టు 25(వుదయం ప్రతినిధి):**

ధర్మపురి మండల,పట్టణ ఆర్య వైశ్య సంఘం నూతన అధ్యక్షు లుగా ఎన్నికైన సాయిని శ్రీనివా స్,పిన్న శ్రీనివాస్‌లు మంగళ వారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను ధర్మపురి మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూత న అధ్యక్షులను మంత్రి శాలు వాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మండలంలో, పట్టణ పరిధిలో ఆర్య వైశ్య సంఘం బలోపేతానికి, సంఘ అభివృద్ధికి నూతన బాధ్యులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. సమాజ సేవలో ఆర్యవైశ్యులు ఎల్ల ప్పుడూ ముందుంటారని, సంఘం చేపట్టే సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, నాయకులు తదిత రులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు వేయాలి: అదనపు కలెక్టర్ విక్టర్**

**కామారెడ్డి, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి):**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ విక్టర్ పిలుపునిచ్చారు. మొక్కల పెంపకంతో పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ భావితరాలకు పచ్చని భవిష్యత్తును అందించవచ్చని తెలిపారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో డీఎఫ్ఓ నీరజ్, డీఆర్‌డీఓ దామోదర్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ ముకుంద రెడ్డి, అధికారులు, గీత కార్మికులతో కలిసి అదనపు కలెక్టర్ విక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రాఘవపూర్‌లో 1,200 ఈత మొక్కల



ను నాటారు.అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వన మహోత్సవం కింద చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా రాఘవపూర్‌లో 1,200 ఈత మొక్కలు నాటినట్లు తెలిపారు. జిల్లాలో వివిధ శాఖలకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణలో మొక్కలు, అడవులు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు పచ్చదనాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను కాపాడినప్పుడే వన మహోత్సవం లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నిర్మించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ రవితేజ, అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎస్.వై. గిరి, తహసీల్దార్ హిమ బిందు, పీడీ మెప్మా శ్రీధర్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు, గీతకార్మికులు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 45 రోజుల్లో భూసేకరణ, ఆర్అండ్ఆర్ పూర్తి చేయాలి

**అధికారులకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశం**

**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి) :**

సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం–పునరావాస పునరుద్ధరణ (ఆర్అండ్ఆర్), అటవీ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వచ్చే 45 రోజుల్లో సమస్యలను పరిష్కరించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్అండ్ఆర్ అంశాలపై సమీక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయ సముదాయం నుంచి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు నీరందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇటీవల సుమారు రూ.2,800 కోట్ల నిధులు విడుదల చేసిందని తెలిపారు. ఇందులో రూ.1,080 కోట్లు ఇప్పటికే



జిల్లా కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరాయని చెప్పారు. అవసరమైతే మరో రూ.6 వేల కోట్లను ఒకేసారి విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

**పరిహారం చెల్లించి భూములు సేకరించాలి..**

ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూసేకరణ, పెండింగ్ ఆర్అండ్ఆర్ చెల్లింపులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలనిమంత్రి ఆదేశించారు. రైతులకు న్యాయమైన పరిహారం అందించి భూములను సకాలం లో సేకరించాలని సూచించారు. భూసేకరణను చీఫ్ ఇంజినీర్లు సవాల్‌గా తీసుకుని వేగంగా పూర్తి చేయాలని అన్నారు. రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతిభూసేకరణ, ఆర్అండ్ఆర్‌కు సంబంధించిన టోకెన్లను త్వరగా క్లియర్ చేయడంతోపాటు భూసేకరణ అవార్డులను వీలైనంత త్వరగా పాస్ చేయాలని ఆదేశించారు.

**అడ్డంకులు ఉంటే తన దృష్టికి తేవాలి..**

సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సమస్యల్లో ఎలాంటి అవరోధాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని మంత్రి సూచించారు. ఈ క్యాలెండర్ సంవత్సరంలో భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యల పరిష్కారానికి రూ.6వేలకోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు శ్రీధర్‌బాబు, కేవీస్‌బీ కుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కుమారస్వామి, జిల్లా నీటిపారుదలశాఖ అధికారిదయాకర్ తదితరులు.

## వన మహోత్సవం కార్యక్రమం పర్యావరణ సంరక్షణకు దోహదం చేస్తుంది:

**జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు.**

**నిర్మల్ జిల్లా 25 ఆగస్ట్ 2026 (వుదయం ప్రతినిధి)**

మంగళవారం సారంగాపూర్ మండలంలోని ఆడెల్లి పోచమ్మ హరితవనంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా భారీ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, చీఫ్ కన్జర్వేటివ్ ఫారెస్ట్ బాసర సర్కిల్ అపర్ణ, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందని అన్నారు. మనమంతా ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవనం కొనసాగించాలంటే తప్పనిసరిగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, నాటిన మొక్కలను సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని చెప్పారు. మొక్కలు నాటడం వల్ల పచ్చదనం పెంపొందించడమే కాకుండా, ప్రకృతితో బంధాన్ని పెంచుకోవడానికి దోహదపడుతుందని తెలిపారు. మొక్కలు నాటడానికి కేవలం ఒక కార్యక్రమంలా కాకుండా ఒక యజ్ఞంలా చేపట్టి భావితరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించాలన్నారు.

**ప్రతి ఒక్కరూ బాధ్యతగా**



**మొక్కలు నాటాలి: జిల్లా ఎస్పీ జానకి షర్మిల**

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చిన్ననాటి నుండే పర్యావరణ పరిరక్షణ బాధ్యతను తీసుకోవాలన్నారు. మనం నాటిన మొక్కలు తరతరాలకు ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. విరివిగా మొక్కలు నాటడం వల్ల కాలుష్యాన్ని కూడా తగ్గించిన వారమవుతామని తెలిపారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడితేనే మానవాళికి మనుగడ ఉంటుందని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కంకణ బదులు కావాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు మహిళా సంఘాలు భాగస్వామ్యం కావాలని చెప్పారు.

**అటవీ విస్తీర్ణ లక్ష్యం పెంచేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందివ్వాలి:చీఫ్ కన్జర్వేటివ్ ఫారెస్ట్ బాసర సర్కిల్ అపర్ణ**

అటవీ విస్తీర్ణం పెంచేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని సిసిఎఫ్ బాసర సర్కిల్ అపర్ణ తెలిపారు. భౌగోళికంగా అటవీ ప్రాంతం 33 శాతం ఉండాలని, అప్పుడే పర్యావరణ సమతుల్యత ఉంటుందని అన్నారు. జిల్లాలో అటవీ విస్తీర్ణం పెంచేందుకు వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటిని రక్షించాలని కోరారు. పిల్లల పుట్టినరోజులు, వివాహ దినోత్సవాలు, తదితర శుభకార్యాల సందర్భంగా అతిథులకు మొక్కలు బహుమతులుగా ఇవ్వాలన్నారు. జిల్లాలో ఇప్పటికే వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతుందని తెలిపారు. సింగిల్ యూసేజి ప్లాస్టిక్ ను వాడకుండా ఉండి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని వివరించారు. కళాజాత బృందాలు పర్యావరణ పరిరక్షణ, చెట్లు పెంచడం వల్ల కలిగే లాభాలను సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా వివరించారు. అనంతరం అధికారులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు కలిసి భారీగా మొక్కలను నాటారు. ఈ వనమహోత్సవం కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి , డీఎస్పీ శ్రీనివాస్, ఎంపీడీవో లక్ష్మీకాంతరావు, ఎంపీఓ అజీజ్ ఖాన్, సర్పంచ్ లు కూనేరు భూమన్న, దండు సాయన్న, స్థానిక ప్రజలు, విద్యార్థులు, అటవీ శాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

**ధర్మపురి న్యాయమూర్తి యేగి జానకి**

**ధర్మపురి,ఆగస్ట్25(వుదయం ప్రతినిధి):**

సెప్టెంబరు 12న నిర్వహించను న్న జాతీయ లోక్ అదాలత్ విజయవం తానికి పోలీసు, న్యాయ శాఖ అధికా రులు సమన్వయంతో పనిచేయాలని న్యాయమూర్తి యేగి జానకి సూచించారు. మంగళవారం కోర్టు ఆవరణలో పోలీసు అధికారులు, లీగల్ ఎ యిడ్ కౌన్సెల్‌తో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో రాజీపడదగిన క్రిమినల్ కేసులను ముందుగానే గుర్తించి, వాటి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పెండింగ్ కేసుల్లో సాక్షులను కోర్టులో హాజరుపరచడం, నిందితులకు సత్వరమే సమన్లు జారీ చేయ డం,నాన్–బెయిలబుల్ వారంట్లను పకడ్బందీగా అమలు చేయడం తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు.



కక్షిదారుల కు సత్వర న్యాయం అందించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సై సదకర్, వెల్గటూర్ ఎస్సై ఉదయ్, బుగ్గారం ఇన్‌ఛార్జి ఎస్సై రవీందర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సై జలీం, లీగల్ ఎయిడ్ కౌన్సెల్ జాజాల రమేష్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



## వరికి ప్రత్యామ్నాయంగా లాభదాయక పంటల సాగుకు ప్రోత్సాహం

- కలెక్టర్ హేమంత్ పాటిల్

నాగర్ కర్నూల్, ఆగస్టు 25 (వుదయం బ్యూరో):

జిల్లాలో వరికి ప్రత్యామ్నాయంగా లాభదాయక పంటల సాగును ప్రోత్సహిస్తున్నామని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు.హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీట్ పీజీ2026, పర్యాటక అభివృద్ధి, వాతావరణ పరిస్థితులు, సీజనల్ వ్యాధులు, వ్యవసాయం, వరంగల్ మెగా గ్రోత్ కారిడార్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డీఎఫ్‌వో రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ చెన్నయ్య, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణం, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆయిల్‌పామ్, మొక్క జొన్న, బిందు సేద్యం ద్వారా కూరగాయలు, ఉద్యాన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సోమశిల, నల్లమల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లోని మన్ననూరు ఎకో టూరిజం తదితర పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు.ఈ సమావేశంలో డీఆర్వో పాండు, జ్ఞాన శేఖర్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సుజాత, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, జిల్లా హార్టికల్చర్ అధికారి వెంకటేశం, జిల్లా వెటర్నరీ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఆరోగ్యం క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం పొందుతాయి

- చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక

నారాయణపేట ఆగస్టు25 (వుదయం ప్రతినిధి)

చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక విద్యార్థులకు సూచించారు. క్రీడల ద్వారా ఆరోగ్యం, శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం పెంపొందుతాయని ఆమె పేర్కొన్నారు.జిల్లా మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా క్రీడల శాఖ సహకారంతో మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో కౌమార దశ బాలికల జిల్లా స్థాయి స్పోర్ట్స్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక సరస్వతీదేవి, హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూజలు నిర్వహించి, క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులు నిర్వహించిన క్రీడా వందనాన్ని ఆమె స్వీకరించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులను, ముఖ్యంగా బాలికలను క్రీడల్లో ప్రోత్సహించడం ద్వారా వారి ఆరోగ్యం, శారీరక దారుఢ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు. క్రీడలు కేవలం గెలుపు, ఓటములకు మాత్రమే పరిమితం కావని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని కూడా క్రీడలు నేర్పిస్తాయని తెలిపారు.ఓటమిని స్వీకరించి, దాని నుంచి పాఠాలు నేర్చుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగి విజయం సాధించడం క్రీడాస్ఫూర్తిలో భాగమని కలెక్టర్ పేర్కొన్నారు. క్రీడా పోటీల్లో విజేతలతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ఆమె అభినందించారు. పోటీల్లో పాల్గొనడం కూడా ఒక విజయమేనని, విద్యార్థులు చురుగ్గా, ఉత్సాహంగా అన్ని కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు.విద్యార్థులను క్రీడా పోటీలకు తీసుకువచ్చిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పీఈటీలను కలెక్టర్ అభినందించారు.

**బాల్య వివాహాల నిర్మూలనకు అందరి సహకారం అవసరం...**

కార్యక్రమం ప్రధాన సందేశమైన బేటీ బచావో - బేటీ పడావోను కలెక్టర్ ప్రస్తావిస్తూ, ఆడపిల్లలను రక్షించడంతో పాటు వారికి నాణ్యమైన విద్య అందించి అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.
నారాయణపేట జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో పాటు సామాజిక బాధ్యతను కూడా కలిగి ఉండాలని, బాల్య వివాహాల వంటి సామాజిక సమస్యల నిర్మూలనలో తమ వంతు పాత్ర పోషించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ తో కలిసి ధన్వాడ కేజీబీవీ, మక్తల్ కేజీబీవి జట్ల మధ్య ప్రారంభ కబడ్డీ ఆటను స్వయంగా కలెక్టర్ ఆడి ప్రారంభించారు. అలాగే నర్వ కేజీబీవి, జ్యోతిబా పూలే నర్వ కళాశాల బాలికల జట్టు మధ్య ఖో ఖో ఆటను కూడా ఆమె ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్‌పర్సన్ మంజుల, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, డీడబ్ల్యూఓ రాజేందర్ గౌడ్, డీవైఎస్‌వో వెంకటేష్ శెట్టి, సీ డబ్ల్యు సీ చైర్మన్ అశోక్ శ్యామల, డీసీపీవో కరిష్మా, ఆ వార్డు కౌన్సిలర్ కందేన్‌పల్లి సత్యమ్మ, కౌన్సిలర్లు నాగమ్మ, కల్పన, గొల్ల రవి తేజ యాదవ్, రాము, ప్రభాకర్, రాజేశ్ ఘట్, పీఈటీలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, జిల్లాలోని 25 జూనియర్ కళాశాలలు, 4 డిగ్రీ కళాశాలలకు చెందిన సుమారు 600 మంది బాలికలు ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితాలో తప్పులకు తావివ్వొద్దు



నాగర్ కర్నూల్ రూరల్, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి):

ఓటర్ల జాబితా సవరణలో తప్పులకు తావులేకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.మంగళవారం పెద్దముద్దునూరులోని 179వ పోలింగ్ బూత్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనామాలిస్, నో మ్యాపింగ్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.బూత్‌లో 160 అనామాలిస్ కేసులకు నోటీసులు జారీ చేయగా 120 మందికి ఇప్పటికే అందజేశారని, మిగిలిన 40 మందికి మంగళవారం సాయంత్రంలోగా అందించాలని ఆదేశించారు. నో మ్యాపింగ్‌కు సంబంధించి ఏడుగురికి నోటీసులు అందజేసినట్లు బీఎల్ఓ తెలిపారు. ధ్రువపత్రాల ఆధారంగా ఓటర్ల వివరాల్లో తప్పులను సరిచేయాలని సూచించారు.తనిఖీలో డీఎఫ్ఓ రేవంత్ చంద్ర, ఆర్ఐ ఎం.డి. మాసూం, బీఎల్ఓ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచితేనే మనుగడ సాధ్యం



- జిల్లా అదనపు కలెక్టర్ శ్రీను

నారాయణపేట టౌన్ ఆగస్టు25 (వుదయం ప్రతినిధి)

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో మొక్కలు పెంచితేనే మనుగడ సాధ్యమని నారాయణపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీను అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ పాఠశాలలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

గ్లోబల్ వార్మింగ్ తో భూమి వేడెక్కుతోందని వర్షాలు వర్షాలు తగ్గుతున్నాయని దీనికి పరిష్కారం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన అన్నారు.
ప్రతి విద్యార్థి తన పుట్టినరోజున ఒక మొక్క నాటి భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.గ్రామ సర్పంచ్ కే సంగీత మాట్లాడుతూ చెట్టు మనకు ప్రాణవాయువును ఇస్తుందని ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి కాపాడితేనే భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందుతుందన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ విద్యార్థులు చేస్తున్న ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శం అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూమా పాఠశాలను పచ్చని పాఠశాలగా తీర్చిదిద్దాలనేదే మా లక్ష్యం అన్నారు.ప్రతి విద్యార్థి ఒక మొక్కకు తల్లిదండ్రుల్లా బాధ్యత తీసుకోవాలని మొక్కలతోనే మన ఆరోగ్యం ముడిపడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమరేందర్, ఎంపీడీవో విజయలక్ష్మి, ఏపీవో మొగలప్ప, ఎం పి ఓ బాలాజీ, జాజాపూర్ గ్రామ సెక్రెటరీ వేణుగోపాల్ ,ఉప సర్పంచ్ లక్ష్మణ్ ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోట్ల రవీందర్ రెడ్డి, కె రాములు ,పాఠశాల ఉపాధ్యాయ బృందం భాను ప్రకాష్ ,నిర్మల, నరసింహ, లక్ష్మణ్ ,రఘురాం రెడ్డి ,వెంకటేష్ ,అంగన్వాడి టీచర్స్ చైతన్య, రాధిక విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆగస్టు 27న "వికసిత్ భారత్ యువ కనెక్ట్–స్పోర్ట్స్ ఎడిషన్"

వుదయం, సిద్దిపేట ప్రతినిధి:

యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు దేశ నిర్మాణంలో వారి భాగస్వామ్యాన్ని పెంచే లక్ష్యంతో ఆగస్టు 27న దేశవ్యాప్తంగా "వికసిత్ భారత్ యువ కనెక్ట్-స్పోర్ట్స్ ఎడిషన్" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా యువజన అధికారి ఎం. రంజిత్ రెడ్డి తెలిపారు. ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా 1,600 ప్రాంతాల్లో 8 లక్షలకు పైగా యువతతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా సంభాషించనున్నారని తెలిపారు. ప్రతి జిల్లాలో ఎంపిక చేసిన రెండు కళాశాలల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.సిద్దిపేట జిల్లాలో కేటగిరీ 'ఏ'లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల, కేటగిరీ 'బి'లో గజ్వేల్ మహిళా డిగ్రీ కళాశాల ఎంపికయ్యాయని తెలిపారు. మెదక్ జిల్లాలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సాపూర్ ఎంపికైనట్లు పేర్కొన్నారు.సంగారెడ్డి జిల్లాలో ఎం.ఎన్.ఆర్. యూనివర్సిటీ, సంగారెడ్డి, అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పటాన్‌చెరువు, ఎం.ఎన్.ఆర్. ఫార్మసీ కళాశాల ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమాల్లో యువతకు క్రీడాకారులు, ఎంపీలు, కేంద్ర మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులతో నేరుగా సంభాషించే అవకాశం ఉంటుందని చెప్పారు.ప్రధాని ప్రసంగం అనంతరం స్థానిక యువతతో పరస్పర చర్చలు, భాగస్వామ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మై భారత్ వాలంటీర్లు, స్థానిక క్రీడాకారుల మధ్య ప్రత్యేక చర్చా కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం సుమారు 15 నిమిషాల పాటు "యువ సంవాద్" నిర్వహించి, క్రీడా రంగం, వికసిత్ భారత్ భవిష్యత్తుపై యువత తమ ఆలోచనలు, సూచనలు, ఆకాంక్షలను పంచుకునే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే యువతీ యువకులు, అతిథులు ఉదయం 10 గంటలలోపు సంబంధిత వేదికలకు చేరుకోవాలని రంజిత్ రెడ్డి సూచించారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. సునీత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా. సి.హెచ్. పుష్పలత, ఉమ్మడి మెదక్ జిల్లా కార్యక్రమ అధికారి జి. కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

- మొక్కలు నాటడమే కాదు.. సంరక్షణే కీలకం
- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

గద్వాల, ఆగస్టు 25 (వుదయం బ్యూరో)



మొక్కలను నాటడమే కాకుండా అవి పెరిగేలా సంరక్షించినప్పుడే పర్యావరణ పరిరక్షణకు నిజమైన కృషి చేసినట్లవుతుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అన్నారు.ఘనంగా వనమహోత్సవంఅటవీ శాఖ, గద్వాల మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని 18వ వార్డు పరిధిలోని ఓ వెంచర్‌లో 10 శాతం స్థలంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్పీతో పాటు అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జయలక్ష్మి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

**పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం**

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. భావితరాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పచ్చదనాన్ని పెంచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

**అడవుల పెంపుతో వాతావరణ సమతుల్యత**

అడవులు, పచ్చదనం పెరగడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గడంతో పాటు వర్షపాతం మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు. తద్వారా వ్యవసాయానికి అనుకూల పరిస్థితులు ఏర్పడి పంటల దిగుబడులు పెరిగే అవకాశం ఉంటుందన్నారు.విద్యార్థుల ఉత్సాహభరిత భాగస్వామ్యంకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్లు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అక్బర్ బాషా, పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, సర్వే ఏడీ నూకరాజు, అటవీ శాఖ అధికారి పర్విజ్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జానకీరామ్ సాగర్, ఎన్‌జీసీ జిల్లా సమన్వయకర్త శ్రీధర్, మున్సిపల్ సిబ్బంది, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి పట్టణం లో ఘనంగా వనమహోత్సవం

- వన మహోత్సవం లో పాల్గొని మొక్కలు నాటిన డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి వుదయం



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించడమే లక్ష్యంగా అందరూ శ్రమించాలని డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. వనమహోత్సవంలో భాగంగా మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని 33వ వార్డులో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్,వార్డు కౌన్సిలర్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఖాళీ స్థలాలలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి, సకాలంలో వర్షాలు కురవడానికి చెట్లే ప్రధాన ఆధారం అన్నారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించి వృక్షాలుగా మార్చే బాధ్యతను కూడా స్థానిక ప్రజలు, యువత తీసుకోవాలని కోరారు. సంగారెడ్డి నియోజకవర్గాన్ని పచ్చదనంతో నింపేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు . ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజులు లేదా శుభకార్యాల సందర్భాల్లో కనీసం ఒక్క మొక్కనైనా నాటి పర్యావరణ ప్రేమికులుగా మారాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్ ,కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్,కౌన్సిలర్ లు శ్రీకాంత్ గౌడ్, వంశీ, సంగీత మహేష్, రమేష్,అశ్విన్ , కాంగ్రెస్ నాయకులు శివుడు,గడ్డం రాజు, ప్రవీణ్, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాలి



- జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక

నారాయణపేట టౌన్, ఆగస్టు25 (వుదయం ప్రతినిధి):

పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ఒక కార్యక్రమంగా కాకుండా నిరంతర బాధ్యతగా భావించాలని సూచించారు.
మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్ర మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు గాయత్రి నగర్‌లోని మున్సిపాలిటీ లే అవుట్ ఖాళీ స్థలంలో మున్సిపల్ చైర్పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణం అందించాలంటే పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు వాటిని బతికించే బాధ్యతను కూడా తీసుకోవాలి అని అన్నారు.జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఉన్న లే అవుట్ ఖాళీ స్థలాలను గుర్తించి, అందుబాటులో ఉన్న ప్రతి స్థలాన్ని పచ్చదనంతో నింపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు, రోడ్ల వెంట, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలు, పాఠశాలలు, కళాశాలలు, ఇతర ప్రభుత్వ సంస్థల పరిధిలో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో కూడా నిర్దేశించిన ప్రదేశాలను గుర్తించి స్థానిక ప్రజలు, మహిళా సంఘాలు, యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మొక్కను ఒక కుటుంబ సభ్యుడిలా భావించి సంరక్షించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మంజుల, వార్డు కౌన్సిలర్ భరత్, డీఆర్డీవో వెంకట్ రాములు, జిల్లా అటవీ శాఖ అధికారి గణేశ్, రేంజ్ అధికారి కమాలుద్దీన్, కౌన్సిలర్లు కల్పన, నాగమ్మ, ప్రభాకర్, రాము, డీటీసీపీవో కిరణ్, పర్యావరణ ఇంజినీర్ భరత్, మున్సిపల్ సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బొడ్రాయి పండుగకు ఆహ్వానం

- చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన కాంగ్రెస్ నాయకులు

దౌల్తాబాద్ ఆగస్టు 25( వుదయం):

రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో నిర్వహించనున్న బొడ్రాయి పండుగకు హాజరై వేడుకల్లో పాల్గొనాలని కోరుతూ దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా బొడ్రాయి పండుగకు హాజరై గ్రామస్తులతో కలిసి వేడుకల్లో పాల్గొనాలని వారు శ్రీనివాస్‌రెడ్డిని కోరారు.కార్యక్రమంలో రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాల దుర్గాప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు తప్పెట సుధాకర్, ఏఎంసీ డైరెక్టర్ పట్నం యాదగిరి, పాల రాములు గౌడ్, చందు, మాజీ సర్పంచ్ మల్లేశం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పెన్షన్ల దరఖాస్తు గడువు 31

- మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి

నాగర్ కర్నూల్, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి):



ఆసరా పెన్షన్ లకు సంబంధించిన దరఖాస్తు గడువు ఈ నెల 31న ముగుస్తుందని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఇంకా దరఖాస్తు చేసుకోని వారు, ఇదివరకే దరఖాస్తు చేసుకున్నప్పటికీ సరైన వివరాలు ఇవ్వని వారు నాగర్‌కర్నూల్ మున్సిపల్ కార్యాలయానికి వచ్చి అన్ని పత్రాలు సమర్పించాలని కోరారు. అప్లికేషన్ ఫారం, ఫోటో, ఆధార్ కార్డు, రేషన్ కార్డు,ఇన్‌కమ్ సర్టిఫికేట్, ప్రభుత్వ రంగ బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ కాపీలు జత చేయాలని తెలిపారు.అర్హులైన ఒంటరి మహిళలకు సంబంధించిన ధృవీకరణ పత్రం మున్సిపల్ కార్యాలయంలో ఇవ్వబడుతుందని పేర్కొన్నారు.

## అభివృద్ధి, పర్యాటకం, వర్షా భావ పరిస్థితులపై సమీక్ష

వనపర్తి ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)



పర్యాటకులను ఆకర్షించే విధంగా జిల్లాలోని పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వర్షాభావ పరిస్థితులు, నీట్ -పీజీ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక అభివృద్ధి తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.
వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలుఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. సి ఎస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రతి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు.పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, పారిశుద్ధ్యం, సూచిక బోర్డులు, ఇతర సందర్శకుల సౌకర్యాలను మెరుగుపరచాలని సీఎస్ ఆదేశించారు. ప్రతి పర్యాటక ప్రాంతానికి స్పష్టమైన అభివృద్ధి కార్యాచరణ, బాధ్యతలు, కాలపరిమితిని నిర్ణయించి పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు.స్థానిక కళలు, హస్తకళలు, స్థానిక ఆహారం, సంస్కృతికి ప్రాధాన్యతనిస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, హోమ్‌స్టేలు, స్థానిక గైడ్ సేవలను ప్రోత్సహించాలని తెలిపారు.తెలంగాణ సంస్కృతి, కళలు, హస్తకళలు, చారిత్రక వారసత్వం, స్థానిక ఆహారం, పండుగలు, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా 'బ్రాండ్ తెలంగాణ'కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సీఎస్ తెలిపారు. ఫెయిర్లు, ఫెస్టివల్స్, వారసత్వ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.వర్షాభావ పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ రాష్ట్రంలో ప్రస్తుతం 22 శాతం లోటు వర్షపాతం నమోదైందని, సెప్టెంబర్ చివరి వరకు పెద్దగా వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ నిపుణులు సూచించినట్లు సీఎస్ తెలిపారు.ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1.20 కోట్ల ఎకరాల్లో పంటల సాగు జరిగిందని, గత వానాకాలంలో సుమారు 1.38 కోట్ల ఎకరాల్లో సాగు జరిగినట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటల పరిస్థితి, సాగునీరు, తాగునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.
వీసీ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో కూడా వర్షాభావ పరిస్థితుల ప్రభావాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, వ్యవసాయం, సాగునీరు, తాగునీటి లభ్యతపై సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆరుతడి పంటలను ప్రాధాన్యతగా రైతులు వేసే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు ఇంకా ఎక్కువగా చొరవ తీసుకొని ప్రోత్సహించాలన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని వరి పంట కాకుండా మినుములు వేరుశనగ వంటి ఆరుతడి పంటలను వేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. టూరిజం గురించి మాట్లాడుతూ పర్యాటకులను ఆకర్షించే విధంగా జిల్లాలోని పర్యాటక ప్రదేశాల సమగ్ర అభివృద్ధికి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
సమావేశంలో జెడ్పి సీఈవో యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుధీర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బడిలో 'కామన్ డైట్' పాటించాల్సిందే

- నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు — కలెక్టర్ కె. హైమావతి హెచ్చరిక
- మధ్యాహ్న భోజన మెనూ పాటించకపోవడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై చర్యలకు ఆదేశం
- చిన్నగుండవెల్లి జడ్పీ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

సిద్దిపేట, ఆగస్టు 25 (వుదయం బ్యూరో)





పాఠశాలల్లో విద్యార్థులకు నిబంధనల ప్రకారం కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ బోధనా డైరీలను సక్రమంగా రాయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి స్పష్టం చేశారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం చిన్నగుండవెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, నాణ్యతను తనిఖీ చేశారు. భోజనంలో వడ్డించిన రసం పచ్చి పులుసులా ఉందని, పప్పు నాణ్యత మరింత మెరుగుపడాలని అసంతృప్తి వ్యక్తం చేశారు. నిత్యం మెనూ ప్రకారం భోజనం పెట్టకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్, సదరు పాఠశాల హెచ్ఎంపై తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి ని ఫోన్ ద్వారా ఆదేశించారు. అనంతరం కార్యాలయంలో ఉపాధ్యాయుల హాజరు పట్టిక, టీచర్స్ డైరీలను కలెక్టర్ పరిశీలించారు. ఎఫ్ఆర్ఎస్ హాజరును తనిఖీ చేస్తూ, కాంప్లెక్స్ సమావేశానికి వెళ్లినట్లు పేర్కొన్న ఉపాధ్యాయుల వివరాలపై డిఈఓతో మాట్లాడి నిజ నిర్ధారణ చేసుకున్నారు. టీచర్స్ డైరీ రాయడంలో నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయులకు హెచ్చరికలు జారీ చేశారు. విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. ఉపాధ్యాయులు సమయవేళలు పాటిస్తూ విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని ఆదేశించారు.

# సూర్యాపేట మీదుగానే బుల్లెట్ ట్రైన్ వెళ్లాలి

- మాజీ ఎమ్మెల్యే సంకినేని
- 11వ రోజుకు చేరిన ఆందోళనలు, జర్నలిస్టుల నిరసనకు సంఘీభావం

**సూర్యాపేట టౌన్, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**

శంషాబాద్ నుండి చెన్నె వరకు ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట స్టేషన్ మీదుగానే కొనసాగాలని, ఇది ఈ ప్రాంత ప్రజలందరి బలమైన కోరిక అని బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధన కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు, వివిధ అసోసియేషన్లు గత 11 రోజులుగా చేస్తున్న ఆందోళనలు సోమవారం కూడా కొనసాగాయి. ఇందులో భాగంగా ఈరోజు పత్రికా విలేకరులు, మీడియా ప్రతినిధులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి సంకినేని వెంకటేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిరసన తెలుపుతున్న మీడియా మిత్రులకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి, వారి పోరాటానికి పూర్తి సంఘీభావం ప్రకటించారు.

ఈ సందర్భంగా సంకినేని వెంకటేశ్వర రావు మాట్లాడుతూ... "సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ వెళ్లాలనే ప్రజా ఆకాంక్షకు అనుగుణంగానే కేంద్ర ప్రభుత్వం మొదట రెండు అలైన్‌మెంట్లను సిద్ధం చేసింది. కానీ, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడవ అలైన్‌మెంట్ ప్రతిపాదన కారణంగా సూర్యాపేటకు రైలు రాదేమోననే తీవ్ర ఆందోళన ప్రజల్లో నెలకొంది. అందుకే గత 11 రోజులుగా ప్రజలు నిరంతరాయంగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ సమస్యను ఇప్పటికే కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లాం. అఖిలపక్ష నాయకులతో కలిసి ఆయనను కలవగా, ఆయన ఎంతో సానుకూలంగా స్పందించారు. త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కార్పొరేషన్ చైర్మన్‌తో పాటు, కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కూడా స్వయంగా కలిసి సూర్యాపేట ప్రజల ఆవేదనను, డిమాండ్‌ను వివరిస్తాం.

కేంద్ర ప్రభుత్వం రైల్వే లైన్ మంజూరు చేస్తే, దానికి సంబంధించిన భూసేకరణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలి. సూర్యాపేట ప్రజల కల నెరవేరే వరకు ఈ పోరాటానికి మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది" అని వివరించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, జిల్లా సీనియర్ నాయకులు



సలిగంటి వీరేందర్, పలస మల్సూర్ గౌడ్, రంగినేని లక్ష్మణరావు, ఆకారపు పరిపూర్ణాచారి, మండల పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి మధు, మాధవరపు అనిల్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పేర్వాల లక్ష్మణరావు, పట్టణ నాయకులు బండపల్లి శ్రీనివాస్, సిరిపంగి ప్రసాద్, యార్లగడ్డ రామారావు, ఎల్గూరి రామ్మూర్తి, షేక్ సలీం పాషా, జోగం సాయి, యువమోర్చా సూర్యాపేట మండల అధ్యక్షులు మోదాల శ్రీనివాస్, మండల నాయకులు రమణాచారి, గన్నోజు భరత్ మరియు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## ఆర్.కొత్తగూడెంలో ఘనంగా వనమహోత్సవం

**చర్ల. ఆగస్టు 25, (వుదయం ప్రతినిధి)**



చర్ల మండల పరిధిలోని ఆర్.కొత్తగూడెం గ్రామపంచాయతీ ఉన్న గ్రామాల్లో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో "పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు" అనే నినాదంతో వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. చెట్లు మానవాళికి ప్రాణవాయువును అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భావితరాలకు ఆరోగ్యకరమైన, పచ్చని వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ తుర్రం రవికుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు, ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, దానవాయిపేట వార్డు సభ్యురాలు కనితి రజిని, వార్డు సభ్యురాలు జలకం రాజ్యలక్ష్మి , పంచాయతీ కార్యదర్శి శోభారాణి అంగన్వాడీ టీచర్లు సోయం చిలకమ్మ, రామంజమ్మ, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది ముత్తమ్మ, ఆశా వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు సత్యవేణి, హరిబాబు, సుహాసిని, రాజ్ పూర్ణిమ, అటవీశాఖ అధికారులు, పీసా మొబిలైజర్ నూప రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కనకమ్మ, సర్ప విజయ్ కుమార్, నూపా రామకృష్ణతో పాటు గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.

## కొమ్ముగూడెం లో నూతనంగా విద్యుత్ లైన్లు ఏర్పాటు


**ఇల్లందు, ఆగస్టు 25,(వుదయం)**



ఇల్లందు మండలంలోని లచ్చగూడెం గ్రామపంచాయతీ పరిధిలోగల కొమ్ముగూడెం గ్రామంలో మంగళవారం సర్పంచ్ జర్పుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో కొత్త విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయడం జరిగింది కెమెరాకు ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ లోలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని ఆయన తెలిపారు .

## టాటా సంస్థ క్యాంపస్ సెలక్షన్స్

**చర్ల, ఆగస్టు 25: (వుదయం ప్రతినిధి)**




చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల, లో ఈ నెల 27వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుంచి టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (టి&హెచ్ఎమ్) విభాగం ఆధ్వర్యంలో టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిఐయస్ యస్) సంస్థ నిర్వహణలో క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ నరేందర్ తెలిపారు. యండి సిఈఓ ఎం.డి. గౌస్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించే ఈ క్యాంపస్ సెలక్షన్స్‌కు పదో తరగతి మరియు ఆపై ఉన్నత చదువులు పూర్తి చేసిన ఆసక్తిగల విద్యార్థులు అర్హులని తెలిపారు. సెలక్షన్స్‌కు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ విద్యార్హత ధ్రువపత్రాలు, మూడు సెట్ల జిరాక్స్ కాపీలు, మూడు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు.

**ఉచిత శిక్షణ.. ఉద్యోగ అవకాశం**

క్యాంపస్ సెలక్షన్స్‌లో ఎంపికైన అభ్యర్థులకు టాటా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు భోజనం, వసతి సౌకర్యాలను కూడా ఉచితంగా కల్పిస్తారని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం అర్హత సాధించిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని చర్లతో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, అర్హత మరియు ఆసక్తి ఉన్న అభ్యర్థులు అధిక సంఖ్యలో క్యాంపస్ సెలక్షన్స్‌కు హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపల్ నరేందర్ కోరారు.

## నాయీ బ్రాహ్మణుల సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలి



**చర్ల, ఆగస్టు 25, (వుదయం ప్రతినిధి)**

నాయీ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు కోరారు. చర్ల మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణుల సమస్యలు, సంఘ బలోపేతం, సంక్షేమ పథకాల అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయాలు అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నాయి బ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం సంఘం తరపున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి తోటపల్లి మాధవరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోరింట్ల వెంకటేశ్వర రావు, జిల్లా సహాయ కార్యదర్శి తోటపల్లి రాంబాబు, డివిజన్ నాయకులు కొండ్రు హరీష్, సీనియర్ నాయకులు కూర్మాపు అప్పలరాజు, చర్ల మండల అధ్యక్షులు తోటపల్లి రమణ, మండల కార్యదర్శి రాజేష్, కోశాధికారి అయినవిల్లి శ్రీను, నేదునూరి చక్రవర్తి, ప్రచార కార్యదర్శి గోరింట్ల శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు పి. కుమారితో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో నేను సైతం చేయూత - విద్యా యాత్ర

**దమ్మపేట ఆగస్టు 25 , (వుదయం ప్రతినిధి ):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండల పరిధిలోని మల్లారం గ్రామంలో 'నేను సైతం చేయూత' కార్యక్రమంలో భాగంగా విద్యా యాత్ర మన ఎమ్మెల్యే మన బడి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మల్లారం గ్రామంలోని ఎంపీపీస్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల విద్యా విధానాన్ని, అభ్యసన నైపుణ్యాలను మరియు విద్యా నాణ్యతను నిశితంగా పరిశీలించారు. అనంతరం విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి ఉపాధ్యాయులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఆయన, విద్యార్థుల భద్రత దృష్ట్యా తక్షణమే ప్రహరీ గోడ నిర్మాణాన్ని శాంక్షన్ చేయడంతో పాటు పాఠశాల భవన అత్యవసర మరమ్మతుల రిపేర్ వర్క్స్ కోసం ప్రత్యేక గ్రాంట్ కేటాయించారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ పగడాల రమాదేవి రాంబాబు ,స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మణిద్వీప వర్ణన పారాయణ పూజలు, హారతులు

**యాదాద్రి భువనగిరి జిల్లా, 25 ఆగస్టు 2026**

శ్రీ మహాశక్తి మణిద్వీప మహా క్షేత్రం, విశ్వమాతా శ్రీ వాసవి సాక్షాత్కారం కై మహిళలు భక్తిశ్రద్ధలతో మణిద్వీప వర్ణన పారాయణ పూజలు హారతులు కనుల పండుగగా నిర్వహించారు. రాజరాజేశ్వరి అమ్మవారి మణిదీప క్షేత్రం విశ్వవ్యాప్తం కై భాగ్యనగరంలో శైవ క్షేత్ర పీఠం ఆధ్వర్యంలో ఏర్పాటు సంకల్పించినట్లు శ్రీ శైవ క్షేత్ర పీఠాధిపతులు హిందూ ధర్మ పరిరక్షకులు శ్రీ శివ స్వామీజీ మీడియాకు వివరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా లో మంగళవారం మొదటగా భువనగిరి పట్టణంలో సోమ రాధా కృష్ణమూర్తి ఫంక్షన్ హాల్ లో ది పార్ట్ ఆఫ్ ధర్మో రక్షతి రక్షితమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సనాతన ధర్మ సాంప్రదాయ పద్ధతులతో 600 మంది మహిళలచే మహాశక్తి మణిద్వీప మహా క్షేత్రం పూజా కార్యక్రమాలు వనిత శక్తి ఇంటర్నేషనల్ నేషనల్ ఎండి అయిత హైమ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కార్యక్రమానికి సహకరించిన దాతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల మణిద్వీప వర్ణన కార్యక్రమాల అనంతరం భాగ్యనగరం అతి సమీపంలో షాద్ నగర్ కొందుర్గు లో 50 ఎకరాల స్థలంలో 282 అడుగుల మహారాజ గోపురాణం నిర్మాణం కు శ్రీకారం చుట్టునున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కేంద్రీయ కార్యనిర్వాహక అధ్యక్షులు శైవ క్షేత్రం విజయవాడ ఎల్ వి కుమార్,నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ అయిత హైమ, ధర్మో రక్షతి రక్షితమ్ రాష్ట్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శి విశ్వనాధుని కోటేశ్వరరావు, నేషనల్ డైరెక్టర్ కార్యక్రమ నిర్వాహకులు, సోమ సరస్వతి కృష్ణమూర్తి, పాలడుగు సత్యలక్ష్మి , పబ్బ భారతి, పులివిల్ల విజయలక్ష్మి , సిహెచ్ దేవి, బి అనురాధ, బి ఇందిర, కాసం నాగలక్ష్మి , ఏ హారిక, కాలేరు మాధవి,కుకుటపు చంద్రశేఖర్, మురారి శెట్టి సత్యనారాయణ, దాచేపల్లి కృష్ణ, మంచి కంటి రవి పాల్గొన్నారు.

## న్యాయవాది మందడపు రాజేంద్రప్రసాద్‌కు ఘన సన్మానం

**దమ్మపేట ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట కోర్టు సాధనలో విశేష కృషి చేసిన సీనియర్ న్యాయవాది మందడపు రాజేంద్రప్రసాద్‌కు ఘన సన్మానం "ప్రజలకు న్యాయం అందుబాటులో ఉండాలి. న్యాయస్థానం ప్రజల చెంతకు రావాలి" అనే సంకల్పంతో దమ్మపేటలో న్యాయస్థానం ఏర్పాటుకు అవిశ్రాంతంగా కృషి చేసిన సత్తుపల్లి సీనియర్ న్యాయవాది, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ మందడపు రాజేంద్రప్రసాద్ ను దమ్మపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

దమ్మపేట ప్రాంత ప్రజలు తమ న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం వెళ్లాల్సి రావడం, అశ్వారావుపేట నుంచి కొత్తగూడెం వరకు సుమారు 100 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి రావడం వల్ల ముఖ్యంగా పేదలు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ పరిస్థితిని గుర్తించిన శ్రీ మందడపు రాజేంద్రప్రసాద్ "నా ప్రాంత ప్రజలకు న్యాయం కోసం ఇంత దూరం వెళ్లాల్సిన పరిస్థితి ఉండకూడదు... న్యాయస్థానం ప్రజలకు మరింత చేరువలో ఉండాలి" అనే దృఢ సంకల్పంతో దమ్మపేటలో కోర్టు ఏర్పాటు కోసం కృషి ప్రారంభించారు. ఈ విశిష్టమైన సేవలను గుర్తిస్తూ దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళీమోహన్, ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సభ్యులు శ్రీ మందడపు రాజేంద్రప్రసాద్ ను ఘనంగా సత్కరించి, ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో దమ్మపేట జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ డాక్టర్ బి. భవాని , బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ లక్కినేని నరేంద్రబాబు, వైస్ ప్రెసిడెంట్ శ్యాం సుధాకర్, సత్తుపల్లి సీనియర్ న్యాయవాది, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ టి. ఆడమ్స్, న్యాయవాదులు తుమ్మ రాంబాబు, దారా మాధవరావు, కాలం సంధ్యారాణి, సంజయ్, భవాని కృష్ణయాదవ్, ఉదయ్ కుమార్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడంలో మున్సిపాలిటీ విఫలం

**సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల రావు**

**మధిర, ఆగస్టు 25, వుదయం ప్రతినిధి:**





మధిర మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించి కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల రావు డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో మధిర పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుందరయ్య నగర్‌లో రోడ్లు సక్రమంగా లేకపోవడంతో అంబులెన్స్ వెళ్లేందుకు కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, రోడ్డు సౌకర్యం లేక ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన కూడా జరిగిందని ప్రజలు తమ సమస్యలను వివరించారు. రామాలయం రోడ్డులో సైడ్ డ్రైనేజీ కోసం తీసిన గుంతలను పూడ్చకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, ఒక వ్యక్తి కిందపడి తీవ్రంగా గాయపడటంతో పాటు కాళ్లు విరిగిన ఘటన కూడా జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మడుపల్లి గోపాల రావు మాట్లాడుతూ మధిర ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర మున్సిపాలిటీలో కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పడం తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి కనిపించడం లేదన్నారు. వందల సంఖ్యలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, శిలాఫలకాలు ఏర్పాటు చేయడం తప్ప లెదర్ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్ వంటి పనులు ఎక్కడా పూర్తయిన దాఖలాలు కనిపించడం లేదన్నారు. మధిర పట్టణంలో రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు వంటి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి పేరుతో రోడ్లను తవ్వి పెద్ద గుంతలు వదిలేయడం వల్ల ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు నేరుగా ఉపయోగపడే మౌలిక సదుపాయాలను ప్రాధాన్యతగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు పూర్తవుతున్నా ప్రజల కనీస అవసరాలు పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని మౌలిక సౌకర్యాల కల్పనపై దృష్టి సారించాలని కోరారు. మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా చూపించేందుకు సీపీఎం బృందం సిద్ధంగా ఉందన్నారు. తాము గుర్తించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు శీలం నర్సింహారావు, పట్టణ కార్యదర్శి పడకండి మురళి, మండల కార్యదర్శి మందా సైదులు, మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్ర, సీపీఎం నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ, పంతంగి నాగయ్య, పెంటి వెంకటరావు, ఏ. భాస్కరరావు, పట్టణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర ఆర్టీసీ డిపోలో ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష



**మధిర, ఆగస్టు 25, వుదయం ప్రతినిధి:**

మధిర ఆర్టీసీ డిపోలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఒకరోజు నిరాహార దీక్ష నిర్వహించారు. ఏప్రిల్ 22, 23, 24 తేదీల్లో జరిగిన మూడు రోజుల సమ్మె విరమణ సమయంలో ఈడీ కమిటీ వద్ద యూనియన్ నాయకులతో అంగీకరించిన అంశాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ దీక్ష చేపట్టారు. అన్నిరకాల అలవెన్సులను 80 శాతం పెంచాలని, బ్రెడ్ విన్నర్ ఉద్యోగులను రిపోర్ట్ చేసిన రోజునే రెగ్యులర్ చేయాలని, శాస్త్రీయంగా రూట్ సర్వే నిర్వహించి 141 టైమింగ్‌ను రూపొందించాలని, డిపో మరియు రీజియన్ యూనియన్లతో చర్చించి పెంచిన పనిభారాన్ని తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులను పెంచాలని, క్లరికల్ పోస్టులను టెస్ట్ పాసైన వారితో తక్షణమే భర్తీ చేయాలని కోరారు. రిటైర్ అయిన ఉద్యోగులకు 2017 పీఆర్‌సీ బకాయిలు చెల్లించి, 2021 పీఆర్‌సీని వర్తింపజేయాలని, ఖాళీగా ఉన్న కండక్టర్, డ్రైవర్ పోస్టులను భర్తీ చేయాలని, మధిర డిపోలో పెంచిన పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎం.వి. యాక్ట్ 2019 సెక్షన్ 178(2) ప్రకారం టికెట్ తీసుకునే పూర్తి బాధ్యత ప్రయాణీకుడిదే అయ్యేలా చర్యలు తీసుకుని, కండక్టర్లు, డ్రైవర్లకు పూర్తి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ నిరాహార దీక్షలో కె. రాధిక, ఎస్.కె. బేగం, టి. సుందర్‌రావు, బి. చినబాబు, ఐ. నాగేశ్వరరావు పాల్గొన్నారు. డిపో ఎస్ డబ్ల్యు ఎఫ్ కార్యదర్శి చి. కోటయ్య, అధ్యక్షులు టి. చందర్‌రావుతో పాటు ఉద్యోగులు ఖాసీం సాహెబ్, యాకూబ్, లెనిన్‌బాబు, గౌస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. దీక్షకు మధిర డివిజన్ సీపీఎం, సీఐటీయూ నాయకులు శీలం నరసింహారావు, గోపాలరావు, మురళి, రాధాకృష్ణ, ఉపేంద్ర, సైదులు తదితరులు సంఘీభావం తెలిపారు.



## ఎస్సీ బాలికల హాస్టల్‌లో వన మహోత్సవం

**మునగాల, ఆగస్టు 25 (వుదయం):**

మునగాల డీడీ సోషల్ వెల్ఫేర్ ఎస్సీ బాలికల హాస్టల్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ ప్రాంగణంలో అధికారులు, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో, మండల ప్రత్యేక అధికారి కె. మహాలక్ష్మి , ఎంపీడీవో కె. రమేష్ దీనదయాళ్, ఎంపీవో నరేష్, ఏపీవో శైలజ, హాస్టల్ వార్డెన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు.



## కేశవాపురం ఘనంగా వనమహోత్సవం

**చర్ల, ఆగస్టు 25, (వుదయం ప్రతినిధి)**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని చర్ల మండలం కేశవాపురం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా దండుపేట కాలనీ రోడ్డుకు ఇరువైపులా, ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో, అంగన్వాడీ కేంద్రం పరిసరాల్లో విస్తృతంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాపుల శారద మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. నేడు నాటే ప్రతి మొక్క భావితరాలకు అమూల్యమైన సంపదగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూనారపు సతీష్, ఉపాధ్యాయులు బుచ్చిరాజు, రాజేశ్వరి, అంగన్వాడీ టీచర్లు రాధాకుమారి, సుభద్ర, వెంకటరమణ, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం. శ్యామ్ కుమార్, పంచాయతీ సిబ్బంది, కరెంట్ లైన్‌మెన్, ఫీల్డ్ అసిస్టెంట్ సూరిబాబు, వి.ఓ., గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొని మొక్కలు నాటారు.



## మొక్కలే మనకు ప్రాణాధారం

**చర్లలో ఘనంగా వన మహోత్సవం**

**చర్ల, ఆగస్టు 25: (వుదయం ప్రతినిధి)**

పర్యావరణ పరిరక్షణతో పాటు వాతావరణ సమతుల్యతకు మొక్కలు ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను అలవర్చుకోవాలని చర్ల అటవీ శాఖ ఎఫ్ఆర్వో రంజిత అన్నారు. తెలంగాణ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు చర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్వో రంజిత మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో అడవులు, చెట్లు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. మొక్క నాటడం మాత్రమే కాదు.. సంరక్షణే ముఖ్యం అని ఆమె పేర్కొన్నారు. వనమహోత్సవాన్ని ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తూ ప్రతి కుటుంబం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎఫ్ఆర్వో రంజిత కోరారు. కార్యక్రమంలో చర్ల సర్పంచ్ పూజారి. సామ్రాజ్యం, తహసీల్దార్ శ్రీనివాస్, సిఐ రాజువర్మ, యస్సె నర్సిరెడ్డి, యంఇఓ పరిటాల. వెంకటరమణ, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రమణ, ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, సమ్మక్క, పాఠశాల సిబ్బంది తోపాటుగా విద్యార్థులు, అటవీ సిబ్బంది, ఇఓ రాంబాబు, వార్డు నెంబర్లు పాల్గొన్నారు.

## వన మహోత్సవంతోనే భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు

**మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత**

**మధిర, ఆగస్టు 25, వుదయం, ప్రతినిధి:**





మన నేలను, గాలిని, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటాలని, దాన్ని కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా భావితరాలకు అందించే గొప్ప కానుకగా భావించాలని కోరారు.మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆమె స్వయంగా పాల్గొని మున్సిపల్ కార్యాలయంలో మొక్కలు నాటి అనంతరం నాలుగవ వార్డ్ లో మొక్కల పంపిణీ చేసినారు. పచ్చదనం పెంపొందించడంలో మధిర పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలబెడతామని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రకృతిని ప్రేమిస్తూ, ప్రభుత్వ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములయ్యే ప్రతి పౌరుడికి ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సామ్యూల్ పాల్, వైస్ చైర్మన్ కోన ధని కుమార్, కౌన్సిలర్లు,అధికారులు, ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో విద్యార్థులపై కాల్పుల ఘటనను ఖండిస్తూ యువజన కాంగ్రెస్ నిరసన



**యాదాద్రి భువనగిరి జిల్లా ,25ఆగస్టు 2026**

ఢిల్లీలో శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులపై కాల్పులు జరిపిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ గారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంగ ప్రవీణ్ మాట్లాడుతూ.. శాంతియుతంగా తమ హక్కుల కోసం నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై కాల్పులు జరపడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని మంగ ప్రవీణ్ డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళ పల్లి శ్రీవాణి రవి కుమార్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎండి అవేస్ చిస్తి,, మాజీ మునిసిపల్ చైర్మన్లు, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కానుకుంట్ల రేఖ బాబురావు ,కౌన్సిలర్ జాలిగం విగ్నేష్, కాంగ్రెస్ SC సెల్ జిల్లా చైర్మన్ కాకునూరి మహేందర్, జిల్లా నాయకులు md అతహర్, శివాలయం చైర్మన్ కొల్లూరి రాజు,యువజన కాంగ్రెస్ జిల్లా, అసెంబ్లీ, మండల నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడు మేకల మహేష్ యాదవ్ ,రేగు రమేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు బట్టు సందీప్ , గణేష్ రెడ్డి ,పుట్ట శివ, పోత్నక్ సన్నీ, భూషపాక శివతేజ, బర్రె క్రాంతి, ఎండి జలీల్ , అబెద్ ,రాంబాబు, వడిచర్ల శరత్ యాదవ్ , గోదా భాను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో ఆ 'అదృశ్య గీత' గీస్తున్నది ఎవరు?

**బీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్.. కాంగ్రెస్ వర్గపోరే అస్త్రంగా రాజకీయం!**

**కల్లూరు,ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**



రాజకీయాల్లో విజయం సాధించడం ఒక ఎత్తైతే, గెలిచిన నియోజకవర్గాన్ని కాపాడుకోవడం మరో ఎత్తు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రస్తుత పరిస్థితి చూస్తే ఇది అక్షరాలా నిజమనిపిస్తోంది. ఒకవైపు సొంత పార్టీలోనే 'కోవర్టుల' అసమ్మతి జ్వాలలు, మరోవైపు పదేళ్లపాటు అధికారాన్ని అనుభవించి బలమైన క్యాడర్, ఆర్థిక అండ కలిగిన బీఆర్ఎస్ (టిఆర్ఎస్) వ్యూహాత్మక పావులు.. సత్తుపల్లి రాజకీయాన్ని అత్యంత ఆసక్తికరంగా మార్చాయి.

దశాబ్ద కాలంగా నియోజకవర్గంలో తిరుగులేని పట్టు సాధించిన బీఆర్ఎస్ నాయకత్వం, ప్రస్తుతం కాంగ్రెస్‌లో నెలకొన్న వర్గపోరును తమకు అనుకూలంగా మలచుకోవడానికి బహుముఖ వ్యూహాన్ని అమలు చేస్తోంది: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా పదవులు, కాంట్రాక్టులు దక్కక తీవ్ర అసంతృప్తితో ఉన్న ద్వితీయ శ్రేణి కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్ నెట్‌వర్క్ లోపాయికారీగా టచ్‌లోకి తీసుకుంటోంది. వారి అసంతృప్తికి మరింత ఆజ్యం పోస్తూ, ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా వారిని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేలా ప్రోత్సహిస్తున్నట్లు సమాచారం.

**'వ్యక్తిగత ఇమేజ్'పై**

ఆశా ఫౌండేషన్ ద్వారా మట్టా దంపతులకు ప్రజల్లో ఉన్న 'క్లీన్ అండ్ పారదర్శక' ఇమేజ్‌ను దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యంగా బీఆర్ఎస్ పనిచేస్తోంది. స్టేట్ పరిధిలో ఉన్న సంక్షేమ పథకాలు,నిధుల విడుదలలో ప్రభుత్వ పరంగా జరిగే ఆలస్యాన్ని లేదా సాంకేతిక జాప్యాన్ని కూడా "ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతుల పాలనా వైఫల్యం"గా ప్రచారం చేస్తూ, ప్రజలకు-ఎమ్మెల్యేకు మధ్య అనుమానాల అదృశ్య గీతను గీసేందుకు డిజిటల్ నెట్‌వర్క్‌ను ఉపయోగిస్తోంది.

**పారదర్శకతే శాపమా? సొంత పార్టీలో శత్రువులు!**

ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, ఆమె భర్త డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అవినీతికి తావులేకుండా నియోజకవర్గంలో శరవేగంగా అభివృద్ధి పనులు పర్యవేక్షిస్తున్నారు. అయితే, ఇదే పారదర్శక విధానం అక్రమ సంపాదనకు అలవాటుపడిన కొందరు స్థానిక నేతలకు శాపంగా మారింది. కాంగ్రెస్ జెండా మోసిన సీనియర్లను పక్కన పెట్టి, సొంత ఎజెండాతో పనిచేస్తున్న ఈ 'కోవర్టులు' పరోక్షంగా బీఆర్ఎస్ పరిచిన తివాచీపై నడుస్తూ పార్టీకి తీవ్ర నష్టం చేకూరుస్తున్నారు.

**ఎమ్మెల్యే మట్టా దంపతుల ముందున్న తిరుగులేని వ్యూహాలు**

బీఆర్ఎస్ పన్నుతున్న ఈ వ్యూహాత్మక వ్యూహాన్ని ఛేదించి, రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి నియోజకవర్గంలో సత్తా చాటాలంటే ఎమ్మెల్యే మట్టా దంపతులు తక్షణమే కొన్ని పదునైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది

**బీఆర్ఎస్ కు కౌంటర్ డిఫెన్స్**

ప్రభుత్వ నిధుల కేటాయింపులు, జరుగుతున్న వందల కోట్ల అభివృద్ధి పనుల వివరాలను సమాజంలోని ప్రతి వర్గానికి స్పష్టంగా చేరవేసేలా సమర్థవంతమైన పబ్లిక్ రిలేషన్స్ టీమ్‌ను రంగంలోకి దించడం. సత్తుపల్లిలో ప్రతిపక్ష బీఆర్ఎస్ వేస్తున్న చదరంగం ఎత్తులను తిప్పికొట్టి, సొంత ఇంట్లోని అసమ్మతి కలుపు మొక్కలను ఏరివేసినప్పుడే ఎమ్మెల్యే మట్టా దంపతుల కష్టానికి నూరు శాతం ఫలితం దక్కుతుంది.

# చక్కని ఆరోగ్యం

# నిద్రపోయే ముందు.. మేకప్ తీయకపోతే..!



మేకప్.. మనల్ని రోజంతా అందంగా కనిపించేలా చేసినా రాత్రి పడుకునే ముందు మాత్రం దీన్ని పూర్తిగా తొలగించక తప్పదు. లేదంటే వివిధ రకాల చర్మ సౌందర్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఐ మేకప్ విషయంలోనూ ఇది వర్తిస్తుం దంటున్నారు నిపుణులు. మరి, ఇంతకీ పడుకునే ముందు ఐ మేకప్ తొలగించుకోక పోతే ఎలాంటి సమస్యలొస్తాయి? దీన్ని సరైన పద్ధతిలో తొలగించుకోవడమెలా? రండి.. తెలుసుకుందాం..!

కంటి మేకప్ తొలగించుకోకుండా పైపైన శుభ్రం చేసుకొని పడుకుంటుంటారు కొంతమంది అమ్మాయిలు. దీనివల్ల రాత్రి మనకు తెలియకుండానే కళ్లు దురద పుట్టచ్చు.. నలపచ్చు.. దాంతో మేకప్ కళ్లలోకి చేరు తుంది.. అలాగే అటూ ఇటూ దొర్లే క్రమంలో దిండ్లు, బెడ్‌షీట్స్‌కి సైతం మేకప్ అంటుకుం టుంది. అక్కడి నుంచి చర్మం పైకి చేరి లేనిపోని ఇన్ఫెక్ష న్లకు కారణమవు తుంది. కాబట్టి ఈ సమస్యలన్నీ తలెత్త కూడదంటే కాస్త ఓపిక చేసుకొని ఐ మేకప్‌ని తొలగించు కోవడం మంచిదం టున్నారు నిపుణులు.

కనురెప్పల్ని తీర్చిదిద్దుకోవడానికి, వాటిని వంపులు తిరిగేలా చేయడానికి కొంతమంది మస్కారా వాడుతుంటారు. అయితే రాత్రంతా మస్కారా పెట్టుకొని ఉండడం వల్ల రెప్పలకు తేమ అందక అవి తమ సహజత్వాన్ని కోల్పోతాయి. ఇదిలాగే కొనసాగితే కనురెప్పలు క్రమంగా పల్చబడి కంటి అందం దెబ్బతినే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. కాబట్టి రాత్రి ఇంటికి చేరుకున్న తర్వాత మస్కారాను పూర్తిగా తొలగించుకోవడం మంచిదని సూచిస్తున్నారు. రోజంతా అలసిపోయిన శరీరం రాత్రి పడుకున్నప్పుడు విశ్రాంతి తీసుకు న్నట్లే.. కళ్లూ రాత్రి పూట రిలాక్సవుతాయి. ఈ క్రమంలో కళ్ల చుట్టూ ఉండే చర్మకణాలు యాక్టివేట్ అయి అక్కడి చర్మాన్ని రిపేర్ చేసుకుంటాయి. అయితే రాత్రి పూట మేకప్ తొలగించ కుండా అలాగే పడుకో వడం వల్ల పలు సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందట. కాబట్టి రాత్రి పూట కళ్లకు వేసుకున్న మేకప్ తొలగించి వాటికి కాస్త సాంత్వన ఇవ్వడం మంచిదంటున్నారు నిపుణులు.

# డీఎన్ఏ మడతల్లోనూ గుండె జబ్బుల రహస్యం



మన శరీరంలోని ప్రతి కణానికి అవసరమైన జన్యు సూచనలను డీఎన్ఏ అందిస్తుంది. జన్యువుల్లో మార్పులే వ్యాధులకు ప్రధాన కారణమని ఇప్పటివరకు భావించినప్పటికీ, డీఎన్ఏ కణంలో ఎలా మడతపడి, త్రీడీ ఆకృతిలో ఎలా అమరిక అయి ఉంటుందన్న అంశం కూడా కీలకమని తాజా పరిశోధన వెల్లడిం చింది. ముఖ్యంగా పుట్టుకతో వచ్చే గుండె లోపాలపై ఇది కొత్త అవ గాహనను అందిస్తోంది.

ప్రపంచవ్యాప్తంగా ప్రతి 100 మంది శిశువుల్లో సుమారు ఒకరికి పుట్టుకతో వచ్చే గుండె లోపం కనిపిస్తోంది. గుండె అభివృ ద్ధిలో కీలకమైన టీబీఎక్స్5 జన్యువులో మార్పులు కూడా ఇందుకు కార ణమవుతాయి. ఈ జన్యువు రెండు ప్రతుల్లో ఒకటి మాత్రమే పనిచేసిన ప్పుడు తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎందుకు వస్తాయన్న ప్రశ్నకు తాజా అధ్యయనం సమాధానం సూచిస్తోంది. పరిశోధకులు మానవ స్టెమ్ కణాలను గుండె కండర కణాలుగా మార్చి, టీబీఎక్స్5 రెండు ప్రతులు ఉన్న కణాలతోపాటు ఒకటి లేదా రెండూ లేని కణాలను పరిశీలిం చారు. అత్యాధునిక త్రీడీ మ్యాపింగ్, కంప్యూటర్ నమూనాల ద్వారా డీఎన్ఏ నిర్మాణాన్ని విశ్లేషించారు. టీబీఎక్స్5 లోపంతో డీఎన్ఏలోని పెద్ద విభాగాలు, ప్రత్యేక ప్రాంతాలు, క్రోమాటిన్ లూప్‌లు సహా మొత్తం నిర్మాణం గణనీయంగా మారినట్లు గుర్తించారు. టీబీఎక్స్5, కోహెసిన్ మాలి క్యులర్ మోటార్‌ను డీఎన్ఏలోని సరైన ప్రాంతాలకు చేర్చడంలో సహాయపడుతుంది. దీంతో జన్యువులు, వాటిని నియంత్రించే ప్రాంతాలు దగ్గరై అవసరమైన జన్యు సూచనలు సరైన సమయంలో పనిచేస్తాయి. టీబీఎక్స్5 స్థాయి సగానికి తగ్గినా ఈ లూప్‌ల నిర్మాణం దెబ్బతిని గుండె అభివృద్ధికి అవసరమైన జన్యువుల పనితీరుపై ప్రభావం పడుతున్నట్లు అధ్యయనం సూచించింది. అదే జన్యు లోపానికి గుండెలోని వివిధ కణాలు భిన్నంగా స్పందించడం, వ్యక్తుల మధ్య గుండె లోపాల తీవ్రత ఎందుకు మారుతుందో వివరించడంలోనూ ఈ పరిశోధన ఉపయోగపడనుంది. భవిష్యత్తులో ఇతర పుట్టుకతో వచ్చే వ్యాధుల్లోనూ డీఎన్ఏ త్రీడీ నిర్మాణం పాత్రను పరిశీలించనున్నారు. డీఎన్ఏ మడ తలను సరిచేయడం ద్వారా కొన్ని జన్యు పరమైన లోపాలను నివారించగ లమా అన్నది తదుపరి పరిశో ధనల్లో కీలక ప్రశ్నగా మారనుంది.

# క్యాప్సికమ్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే కలిగే అద్భుతమైన లాభాలివే..



మనం ఆహారంగా తీసుకునే ఆకుపచ్చ క్యాప్సికమ్‌తో పోలిస్తే ఎరుపు, పసుపు క్యాప్సికమ్‌లలో యాంటీ ఆక్సిడెంట్లు, కెరోటి నాయిడ్లు, పాలీఫినాల్స్ వంటి రక్షణాత్మక పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీ రంలోని కణాలను ఆక్సిడేటివ్ నష్టం నుంచి కాపాడటంలో సహాయపడతాయని పరిశోధ నలు సూచిస్తున్నాయి. అందుకే క్యాప్సికమ్‌ను సరైన పద్ధతిలో ఆహారంలో చేర్చుకోవడం దీర్ఘకాలిక ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుంది. క్యాప్సికమ్ పచ్చి రంగు నుంచి పసుపు, ఎరుపు రంగులకు మారే కొద్దీ అందులోని యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళ నాలు పెరుగుతాయి. ముఖ్యంగా ఎరుపు క్యాప్సికమ్‌లో క్యాప్సాంథిన్, క్యాప్సోరుబిన్ వంటి కెరోటినాయిడ్లు ఉంటాయి. ఇవి కణాలను ఆక్సిడేటివ్ ఒత్తిడి నుంచి రక్షించ డంలో, కణాల్లో జరిగే నష్టాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. పసుపు క్యాప్సికమ్‌లో ల్యూటిన్, వైయోలాక్సాంతిన్ వంటి కెరోటినా యిడ్లు ఉంటాయి. ఇవి కణజాల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు శరీర రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తాయి. అనేక యాంటీ ఆక్సిడెంట్లు..

ఎరుపు, పసుపు క్యాప్సి కమ్‌లను కలిపి తీసుకోవడం ద్వారా వివిధ రకాల యాంటీఆ క్సిడెంట్లను శరీరానికి అందించవచ్చు. క్యాన్సర్‌ను నేరుగా నివారించే ఆహారంగా క్యాప్సికమ్‌ను పరిగణించకూడదు. అయితే ఇందులోని యాంటీఆక్సిడెంట్లు, మొక్కల నుంచి లభించే రక్షణాత్మక సమ్మేళనాలు ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా కణాల రక్షణకు తోడ్పడతాయి. క్యాప్సికమ్‌లోని పోషకా లను ఎక్కువగా పొందాలంటే వంట విధానంపైనా దృష్టి పెట్టాలి. క్యాప్సాంథిన్, లైకోపీన్, బీటా కెరోటిన్ వంటి కొన్ని కెరోటినాయిడ్లు కొవ్వులో కరిగేవి. అందువల్ల కొద్దిగా ఆరోగ్యకరమైన నూనె లేదా నెయ్యితో క్యాప్సికమ్‌ను తేలికగా వేయించడం వల్ల శరీరంలో వాటి శోషణ మెరుగుపడు తుంది. అయితే క్యాప్సికమ్‌ను ఎక్కువసేపు ఉడికించడం లేదా అధిక ఉష్ణోగ్రత వద్ద వండటం మంచిది కాదు. ఇందులోని విటమిన్ సి నీటిలో కరిగిపోయే స్వభావం కలిగి ఉండటంతో పాటు వేడికి సున్నితంగా ఉంటుంది. ఎక్కువసేపు ఉడికిం చినప్పుడు విటమిన్ సి కొంతమేర తగ్గిపో తుంది. అందువల్ల క్యాప్సికమ్‌ను తక్కువ సమయంలో స్టిర్ ఫ్రై చేయడం, తేలికగా ఆవిరిపై ఉడికించడం లేదా సలాడ్‌లలో పచ్చిగా తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. క్యాప్సికమ్‌ను కోసేటప్పుడు దాని లోపలి తెల్లని పొరను పూర్తిగా తొలగిం చకుండా ఉంచడం కూడా ఉపయోగక రంగా ఉంటుంది. ఈ భాగంలో కొన్ని బయోఫ్లేవనాయిడ్లు, విటమిన్ సి, ఇతర మొక్కల సమ్మేళనాలు ఉంటాయి. కాబట్టి బయటి భాగంతో పాటు లోపలి తెల్లని పొరను కూడా ఆహారంలో చేర్చుకో వచ్చు. విటమిన్ సి అధికంగా ఉండే ఎరుపు, పసుపు క్యాప్సికమ్‌లను పప్పులు, శనగలు, పాలకూర వంటి ఐరన్ అధికంగా ఉండే ఆహారాలతో కలిపి తినడం వల్ల మొక్కల నుంచి లభించే ఐరన్ శోషణ శరీరంలో మెరుగుపడుతుంది. ఇది సమతుల్య ఆహారంలో భాగంగా పోషకా లను సమర్థంగా పొందేందుకు సహాయపడుతుంది. అందువల్ల ఎరుపు, పసుపు క్యాప్సికమ్‌లను వారానికి పలుమార్లు ఆహారంలో చేర్చుకో వచ్చు. సలాడ్‌గా పచ్చిగా తీసుకోవచ్చు లేదా కొద్దిగా నూనెతో తేలికగా వేయించి కూరలు, స్టిర్ ఫ్రైలు, ఇతర వంటకాల్లో ఉప యోగించవచ్చు. అయితే క్యాప్సికమ్ ఒక్కటే క్యాన్సర్‌ను నివారిస్తుందని భావించకుండా, పండ్లు, కూరగాయలు, పప్పులు, సంపూర్ణ ధాన్యాలు వంటి విభిన్న పోషక ఆహారాలను సమతుల్య జీవనశైలిలో భాగంగా తీసుకోవడం ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

# జీలకర్ర, వాము, సోంపు మిశ్రమం నీళ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయా..

భారతీయ ఇళ్లలో చాలాకాలంగా ఉపయోగిస్తున్న జీలకర్ర, వాము, సోంపు కలిపిన నీటిని జీర్ణక్రియను మెరుగుపరచేం దుకు సహజ పానీయంగా చాలామంది తీసుకుం టారు. ముఖ్యంగా ఉదయం ఖాళీ కడుపుతో దీనిని తాగడం వల్ల జీర్ణవ్యవస్థకు మేలు జరుగుతుందని నమ్మకం ఉంది. అయితే ఈ పానీయాన్ని ఎక్కువ మోతాదులో తీసుకోవడం లేదా కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు ఉపయోగించడం వల్ల ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున మోతాదు, సమయం, వ్యక్తిగత ఆరోగ్య పరిస్థి తులను పరిగణనలోకి తీసుకోవడం అవసరం. జీలకర్ర, వాము, సోంపులో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు జీర్ణవ్యవస్థకు మద్దతు



ఇస్తాయని వివిధ పరిశోధ నలు సూచిస్తున్నాయి. ఈ మూడింటినీ కలిపి తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం, జీర్ణక్రియకు సంబంధించిన సాధారణ అసౌకర్యం తగ్గడంలో సహాయపడతాయి. ఈ పానీయం బరువు నియంత్రణకు కూడా కొంత మద్దతు ఇస్తుందని అధ్యయనాలు సూచిస్తు న్నాయి. జీలకర్రలోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. వాము నీటిని నిర్దిష్ట మోతాదులో కొన్ని వారాల పాటు తీసుకున్నప్పుడు జీవన శైలికి సంబంధించిన కొన్ని దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాద కారకాలు తగ్గినట్లు కొన్ని పరిశోధ నలు సూచించాయి. అలాగే సోంపు గింజలను భోజనం తర్వాత తీసుకు న్నప్పుడు శరీరంలో కొవ్వు నిల్వను తగ్గించడంలో సహాయపడతాయని కొన్ని పరిశోధనలు పేర్కొన్నాయి. రక్తంలో చక్కెర నియంత్రణ విషయంలోనూ జీలకర్రపై కొన్ని పరిశోధనలు సానుకూల ఫలితాలను సూచిస్తున్నాయి. అయితే మధుమేహం ఉన్నవారు ఈ సహజ పానీయాన్ని మందులకు ప్రత్యామ్నా యంగా భావించకూడదు. ఇప్పటికే డయాబెటిస్ లేదా ఇన్సులిన్ రెసిస్టెన్స్ ఉన్నవారు ఇలాంటి పానీయాలను క్రమం తప్పకుండా తీసుకునే ముందు వైద్య నిపుణుడిని సంప్రదించడం అవసరం. జీలకర్ర, వాము, సోంపు నీటిని తయారు చేయడం సులభం. సాధార ణంగా ఒక టీస్పూన్ జీలకర్ర, ఒక టీస్పూన్ వాము, ఒక టీస్పూన్ సోంపును రెండు కప్పుల నీటిలో వేసుకోవచ్చు. వీటిని రాత్రంతా నానబెట్టి ఉదయం వడకట్టి తాగవచ్చు లేదా నీటిని మరిగించి తీసుకోవచ్చు. అయితే వ్యక్తుల శరీర తత్వాన్ని బట్టి సరైన మోతాదులో తీసుకోవడం అవసరం. అలాగే ఈ పానీయం అందరికీ ఒకే విధంగా సరిపోదు. గర్భిణీలు, యాసిడ్ రిఫ్లక్స్ ఉన్నవారు, రక్తంలో చక్కెరను తగ్గించే మందులు వాడుతున్న వారు, మసాలా పదార్థాల వల్ల అలర్జీ ఉన్నవారు ప్రత్యేకంగా జాగ్రత్తగా ఉండాలి. వీరికి ఈ పదార్థాలు కొన్ని సందర్భాల్లో జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపిస్తాయి.

# చిన్నారుల్లో వచ్చే లుకేమియాను ముందే గుర్తించవచ్చా..



పిల్లల్లో వచ్చే క్యాన్సర్లలో లుకేమియా అత్యంత సాధారణమైనదిగా చెప్పవచ్చు. అయితే భయ పడాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా చిన్నారుల్లో కనిపించే అక్యూట్ లింఫోబ్లాస్టిక్ లుకేమియా (ఏఎల్ఎల్) ను ప్రారంభ దశలో గుర్తించి, వైద్యుల సూచనల మేరకు చికిత్సను పూర్తి గా కొన సాగిస్తే నయం చేసే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. వ్యాధిని ఆలస్యంగా గుర్తించడం, చికిత్సను మధ్యలోనే ఆపేయడం వంటి కారణాల వల్లే ఫలితాల్లో తేడాలు కనిపిస్తున్నాయి. అందుకే తల్లిదండ్రులు లక్షణాలపై అవగాహన కలిగి ఉండటం, అనుమానం వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం. ఇతర క్యాన్సర్లతో పోలిస్తే లుకేమియా కొంత భిన్నంగా ఉంటుంది. సాధారణంగా కొన్ని క్యాన్సర్లు శరీ రంలోని ఒక ప్రాంతంలో కణితిగా ఏర్పడి క్రమంగా పెరుగుతాయి. కానీ లుకేమియా ఎముక మజ్జలో ప్రారం భమవుతుంది. ఇక్కడే శరీరానికి అవసరమైన రక్తక ణాలు తయారవుతాయి. అసాధారణమైన తెల్ల రక్తక ణాలు వేగంగా పెరగడంతో ఎర్ర రక్తకణాలు, ప్లేట్‌లెట్లు, ఆరోగ్యకరమైన తెల్ల రక్తకణాల తయారీకి ఆటంకం ఏర్పడుతుంది. ఫలితంగా చిన్నారుల్లో రక్తహీనత, ఇన్ఫెక్షన్లు, రక్తస్రావం వంటి సమస్యలు కనిపిస్తాయి. లుకేమియా వేగంగా విభజించే కణాలతో సంబంధం ఉన్న వ్యాధి కావడం వల్ల కీమోథెరపీకి మంచి స్పందన కనిపిస్తుంది. చికిత్స ప్రారంభిం చిన తర్వాత చాలా మంది చిన్నారుల్లో నాలుగు నుంచి ఆరు వారాల్లోనే రిమిషన్ దశకు చేరుకునే అవకాశం ఉంటుంది. అంటే పరీక్షల్లో లుకేమియా కణాలు గుర్తించలేని స్థితికి చేరుకోవడం. దేశంలో దాదాపు 2,700 మంది ఏఎల్ఎల్ చిన్నారులపై నిర్వహించిన ఒక విస్తృత అధ్యయ నంలో, ప్రారంభ దశలో స్టాండర్డ్ రిస్క్‌గా గుర్తించిన పిల్లల్లో నాలుగేళ్ల మొత్తం జీవించే అవ కాశాలు సుమారు 88 శాతంగా ఉన్నట్లు తేలింది. వ్యాధిని సకాలంలో గుర్తించి, సరైన చికిత్స అందించినప్పుడు మంచి ఫలితాలు సాధించవచ్చని ఇది సూచిస్తోంది. లుకేమి యాను ఆలస్యంగా గుర్తిస్తే వ్యాధి ఎముక మజ్జలో మరింతగా విస్తరించడంతోపాటు రక్తప్రవాహం ద్వారా శరీరంలోని ఇతర ప్రాంతాలకు చేరే అవకాశం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో కేంద్ర నాడీ వ్యవస్థ లేదా ఇతర అవయవాలపైనా ప్రభావం చూపిస్తుంది. దీంతో చికిత్సకు స్పందించడం కష్టమవుతుంది, తిరిగి వ్యాధి వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఆసుపత్రికి చేరుకునే సమయా నికి కొంతమంది పిల్లల్లో తీవ్రమైన రక్తహీనత, ప్లేట్‌లెట్ల కొరత, ఇన్ఫెక్షన్లు వంటి సమస్యలు ఉండటంతో చికిత్స ప్రారం భించడం కూడా సవాలుగా మారుతుంది. భారత్ లో పిల్లల క్యాన్సర్ విషయంలో ఆలస్యం గా గుర్తించడం ఒక ముఖ్య మైన సమస్యగా ఉంది. దేశం లో ప్రతి ఏడాది 75వేల మందికి పైగా చిన్నారులకు క్యాన్సర్ వస్తు న్నట్లు అంచనాలు ఉన్నాయి. అయి తే వీరిలో దాదాపు సగం మందికి వ్యాధి నిర్ధారణే జరగడం లేదని ప్రజారోగ్య అంచనాలు తెలియజే స్తున్నాయి. అవగాహన లేకపో వడం, పెద్ద నగరాల వెలుపల పిల్ల ల క్యాన్సర్ చికిత్స అందుబాటులో లేకపోవడం, క్యాన్సర్ లక్షణాలను సాధా రణ చిన్ననాటి అనారోగ్యా లుగా భావించడం ఇందుకు కార ణాలుగా ఉన్నాయి. వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత కూడా కొంత మంది పిల్లలు చికిత్సను పూర్తిగా కొనసాగించలేకపోతున్నారు. చికిత్స ఖర్చులు, ఎక్కువ కాలం పాటు ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం, ఇంటికి దూరంగా చికిత్స పొంద డం వంటి కారణా లతో చికిత్స మధ్యలో ఆగిపోయే పరిస్థితు లు ఏర్పడుతున్నాయి.

# మందుల విషయంలో.. జాగ్రత్తగా..!

వైద్యులు రాసిచ్చిన మందులు ఎలా వాడాలో ఒకటికి రెండుసార్లు అడిగి తెలుసుకుంటాం.. పరగడుపున వాడాలా? లేదంటే భోజనం తర్వాత వేసుకోవాలా? అనేదీ నోట్ చేసుకుంటాం. ఇంత జాగ్రత్తగా ఉండే మనం కొన్నిసార్లు 'ఏం కాదులే' అన్న నిర్లక్ష్యంతో, ఏమరపాటుతో ఏమీ తినకుండా ఖాళీ కడుపుతోనే వీటిని తీసుకుంటుంటాం.



అయితే ఈ అలక్ష్యమే ప్రాణాల మీదికి తీసుకొస్తుందంటు న్నారు నిపుణులు. ఈ క్రమంలో వివిధ రకాల మందులు వేసుకునేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకో వడం అవసరమంటు న్నారు. థైరాయిడ్ మాత్రలు మొదలైన వాటిని ఖాళీ కడుపుతో వేసుకోవడమే శ్రేయస్కరమని, తద్వారా అవి శరీరానికి చక్కగా పడ తాయని సలహా ఇస్తున్నారు.

అలాగే ఇష్టం వచ్చినట్లుగా కాకుండా రోజూ నిర్ణీత వేళకు మందులు వేసుకోవడమూ ముఖ్యమే!

ఇక ఒక చికిత్స కోసం మందులు వాడుతూ, మరో చికిత్స తీసు కోవడం థెరపీలు చేయించుకోవడం.. వంటివి చేసే వారు తాము వాడే మందుల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపకుండా ఈ రెండింటినీ ఎలా బ్యాలన్స్ చేయాలో వైద్యుల్ని అడిగి తెలుసుకోవాలి. ఏ ఆరోగ్య సమస్యకైనా సొంత వైద్యం పనికిరాదు. సంబంధిత డాక్టర్‌ను సంప్రదించి వాళ్ల సూచనలు పాటించడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలూ ఎదురుకాకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే మందులు వాడే విషయంలో కూడా సొంత నిర్ణయాలు కాకుండా.. వాటిని ఎప్పుడు, ఎలా తీసుకోవాలి అనేది సంబంధిత వైద్యులను అడిగి తెలుసు కోవాలి. వారి సలహా లను తప్పనిసరిగా పాటించాలి.

# ఎడమామె అంటే ఏంటో తెలుసా.. ఆరోగ్యానికి ఇది ఎంతలా ఉపయోగపడుతుందంటే..

సాధారణ స్నాక్‌లకు ఆరో గ్యకరమైన ప్రత్యా మ్నాయంగా ఉపయోగప డుతుంది. ఇందులో ప్రోటీన్, ఫైబర్ వంటి ముఖ్యమైన పోషకా లు ఉండటంతోపాటు, ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. అందుకే వారానికి కొన్ని సార్లు ఎడమామెను ఆహారంలో భాగంగా చేర్చుకోవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఎడమామెలో అధిక నాణ్యత కలిగిన ప్రోటీన్ ఉంటుంది. శరీరానికి అవసరమైన తొమ్మిది ఎసెన్షియల్ అమైనో ఆమ్లాలు ఇందులో లభిస్తాయి. ముఖ్యంగా శాకాహారం తీసుకునే వారికి మొక్కల ఆధారిత ప్రోటీన్‌కు ఇది మంచి వనరుగా ఉపయోగపడుతుంది. రోజువారీ ఆహారంలో తగినంత



ప్రోటీన్ అందుకో వడానికి ఎడమామెను స్నాక్‌గా లేదా భోజనంలో భాగంగా తీసుకో వచ్చు. ఎడమామెలో ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. ఒక కప్పు ఎడమా మెలో సుమారు 8–9 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థ ఆరో గ్యానికి, పేగుల్లోని మంచి బ్యాక్టీరియా సమ తుల్యతను కాపాడుకోవడానికి సహాయపడు తుంది. అలాగే మల బద్ధకం సమస్యను తగ్గిం చడంలో కూడా ఫైబర్ ఉపయోగపడు తుంది.

ఎడమామెకు గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అందువల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా ఉండేందుకు ఇది సహాయపడుతుంది. ముఖ్యంగా పీసీవోఎస్ (PCOS) లేదా మధుమేహం ఉన్నవారు తమ ఆహారంలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన ఆహారా లను చేర్చుకో వడం ద్వారా రక్తంలో చక్కెర నియంత్రణకు తోడ్పడు తుంది.

ఎడమామె కడుపు నిండిన భావనను ఎక్కువసేపు కొనసా గించడంలో కూడా సహాయపడు తుంది. దీంతో తరచూ ఆకలి వేయడం లేదా అనారోగ్యకరమైన స్నాక్స్ తినాలనే కోరికను తగ్గించుకోవచ్చు. బరువు నియం త్రించుకోవాలనుకునేవారు చిప్స్, ఇతర జంక్ ఫుడ్స్‌కు బదులుగా ఎడమామెను ఆరోగ్యకరమైన స్నాక్‌గా ఎంచుకోవచ్చు. వ్యాయామం చేసే వారికి కూడా ఎడమామె మంచి స్నాక్‌గా ఉపయోగపడుతుంది. ప్రోటీన్, ఫైబర్ అందించే కారణంగా వర్కౌట్ తర్వాత లేదా రెండు భోజనాల మధ్యలో తీసుకోవచ్చు. వారానికి రెండు నుంచి మూడు సార్లు ఎడమామెను ఆహారంలో చేర్చుకో వడం ద్వారా ఆరోగ్యకరమైన, పోషక విలువలు కలిగిన స్నాక్‌ను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

## దూసుకెళ్లిన లలితా జువెలరీ షేర్లు



లలితా జువెలరీ మార్ట్ షేరు, ఇష్యూ ధర రూ.201తో పోలిస్తే బీఎస్ఈలో 31.99% లాభంతో రూ.265.30 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 36.46% దూసుకెళ్లి రూ.274.30 వద్ద గరిష్ఠాన్ని నమోదుచేసింది. చివరకు 23.58% పెరిగి రూ.248.40 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.13,903.19 కోట్లుగా నమోదైంది.




# టీసీఎస్ చేతికి పోర్షే అనుబంధ ఐటీ సంస్థ ఎంహెచ్‌పీ




దేశంలోనే అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), జర్మనీ విలాస కార్ల సంస్థ పోర్షే ఏజీ అనుబంధ ఐటీ సంస్థ ఎంహెచ్‌పీ మేనేజ్‌మెంట్ ఉండ్ ఐటీ-బెరాటుంగ్ జీఎంబీహెచ్ (ఎంహెచ్‌పీ)లో 100% వాటా కొనుగోలు చేయనున్నట్లు సోమవారం ప్రకటించింది. ఎంహెచ్‌పీ ఎంటర్‌ప్రైజ్ విలువ 320 మిలియన్ యూరోలు (దాదాపు రూ.3,574 కోట్లు). టీసీఎస్- పోర్షే మధ్య కుదిరిన 1.25 బిలియన్ యూరోల (దాదాపు రూ.14,000 కోట్లు) విలువైన అయిదేళ్ల వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఈ కొనుగోలు ప్రక్రియ భాగంగా ఉంది. అనుబంధ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నెదర్లాండ్స్ బీవీ ద్వారా ఈ కొనుగోలును పూర్తి చేయనున్నట్లు ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో టీసీఎస్ పేర్కొంది. ఎంహెచ్‌పీలో 100% ఈక్విటీ షేర్లను 320 మి.యూరోలకు కొనుగోలు చేయడానికి టీసీఎస్ నెదర్లాండ్స్ బీవీ డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపింది. యూరోపియన్ కమిషన్, జర్మనీ, రొమేనియా, నియంత్రణ సంస్థల అనుమతులకు లోబడి రాబోయే 3-4 నెలల్లో ఈ లావాదేవీ పూర్తి కానుంది. ఈ భాగస్వామ్యంలో భాగంగా పోర్షే కోసం ప్రత్యేకంగా 'ఏఐ మొబిలిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను టీసీఎస్ ఏర్పాటు చేయనుంది. తయారీ, ఇంజినీరింగ్, కార్యకలాపాలు, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ రంగాల్లో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగాన్ని పెంచడంపై ఇది దృష్టిపెట్టనుంది. జర్మనీలోని లుడ్విగ్స్‌బర్గ్‌లో ఎంహెచ్‌పీ ప్రధాన కార్యాలయం ఉంది. ఆటోమోటివ్, తయారీ, ఏరోస్పేస్, రక్షణ, ఇంధన, ప్రభుత్వ రంగాల్లో మేనేజ్‌మెంట్, ఐటీ కన్సల్టెన్సీ సేవలను కంపెనీ అందిస్తోంది. ప్రస్తుతం ఎంహెచ్‌పీలో 4500 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. 2025లో ఈ సంస్థ 742 మి.యూరోల (సుమారు రూ.8300 కోట్లు) టర్నోవర్ నమోదుచేసింది. 'వాహన పరిశ్రమను ఏఐ, సాఫ్ట్‌వేర్, డేటా పునర్నిర్వచిస్తున్న సమయంలో, మా ఏఐ, ఇంజినీరింగ్ సామర్థ్యాలు, ఎంహెచ్‌పీ ఆటోమోటివ్ కన్సల్టింగ్ నైపుణ్యంతో కలిసి కొత్త భవిష్యత్తు మొబిలిటీ అనుభవాలను అందిస్తాయి.

# భారత్,అమెరికా రక్షణ ఒప్పందాలు మరింత బలోపేతం



భారత్, అమెరికా దేశాల మధ్య వ్యూహాత్మక రక్షణ, పారిశ్రామిక భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతోందని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని టాటా లాక్‌హీడ్ మార్టిన్ ఏరోస్ట్రక్చర్స్ లిమిటెడ్ (టీఎల్ఎంఏఎల్) ప్లాంటును ఆయన సందర్శించారు. భారత వైమానిక దళానికి అవసరమైన సుమారు 80 మధ్య శ్రేణి ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎంటీఏ) కొనుగోలుకు సంబంధించిన రూ. వేల కోట్ల టెండర్ రేసులో లాక్‌హీడ్ మార్టిన్ నిలిచిన నేపథ్యంలో, ఈ సందర్శన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ప్లాంట్‌లో తయారవుతున్న సీ-130జే సూపర్ హెర్క్యులస్ విమాన తోక భాగాల (ఎంపైనేజ్) ఉత్పత్తి విభాగాన్ని గోర్ పరిశీలించి, మాట్లాడారు. అమెరికా, భారత్ రక్షణ దళాలు ఉపయోగిస్తున్న సీ-130జే విమాన కీలక నిర్మాణ భాగాలను భారతీయ ఇంజినీర్లు, కార్మికులు ఇక్కడే తయారు చేయడం.. రెండు దేశాల రక్షణ సహకారానికి బలమైన నిదర్శనమని ప్రశంసించారు. 'ఈ భాగస్వామ్యం అత్యాధునిక సాంకేతిక నైపుణ్యంతో కూడిన ఉపాధి అవకాశాలను సృష్టిస్తోంది. సురక్షితమైన ఇండో-పసిఫిక్ ప్రాంతం కోసం రెండు దేశాల భాగస్వామ్యం ఎంతో కీలకమ'ని అన్నారు. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (టీఏఎస్ఎల్), లాక్‌హీడ్ మార్టిన్ సంయుక్త భాగస్వామ్య సంస్థ 2010లో ప్రారంభమైంది. అమెరికాలో తయారయ్యే సీ-130జే విమానాలకు తోక భాగాలను ఈ సంస్థ సరఫరా చేస్తోంది. ప్రస్తుతం భారత వైమానిక దళం వద్ద సీ-130జే రవాణా విమానాలు 12 అందుబాటులో ఉన్నాయి. భారత వైమానిక దళం పాత రవాణా విమానాల స్థానంలో దాదాపు 80 కొత్త ఎంటీఏలను కొనుగోలు చేయనుంది. ఈ కాంట్రాక్టు కోసం లాక్‌హీడ్ మార్టిన్‌కు చెందిన సీ-130జేతో పాటు, బ్రెజిల్‌కు చెందిన ఎంబ్రాయెర్ డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ సి-390 మిలీనియం, ఎయిర్‌బస్ డిఫెన్స్ అండ్ స్పేస్‌కు చెందిన ఎ-400ఎమ్ విమానాలు ప్రధాన పోటీదారులుగా ఉన్నాయి. ఈ భారీ ఆర్డర్ దక్కించుకునేందుకు తాము సన్నద్ధంగా ఉన్నామని, ఉత్పత్తిని వేగంగా పెంచేందుకు హైదరాబాద్ ప్లాంట్ అనుకూలంగా ఉందని టాటా-లాక్‌హీడ్ సంస్థలు పేర్కొన్నాయి.

# లాభాల్లో ముగిసిన సూచీలు..



దేశీయ మార్కెట్ సూచీలు మంగళవారం రాణించాయి (Stock market). అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, చమురు ధరలు అధిక స్థాయి వద్ద స్థిరంగా కొనసాగుతున్నప్పటికీ.. సూచీలు లాభాల బాట పట్టాయి. పీఎస్‌యూ బ్యాంక్, ఫార్మా, హెల్త్‌కేర్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కలిసొచ్చింది. దీంతో సోమవారం సెషన్ నష్టాలకు బ్రేక్ వేస్తూ సూచీలు నేడు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 286.98 పాయింట్ల లాభంతో 77,656.09 వద్ద ముగిసింది. నిఫ్టీ 115.50 పాయింట్లు పెరిగి 24,334.55 వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.40గా ఉంది. సెన్సెక్స్30లో ఎటర్నల్, హెచ్‌సీఎల్, పవర్ గ్రిడ్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హిందుస్థాన్ యునిలీవర్ కంపెనీల షేర్లు తప్ప మిగతా కంపెనీల షేర్లన్నీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 89.52 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్స్ ధర 4,634.43 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### టాటా సన్స్ బోర్డు సమావేశం సెప్టెంబరు 17న?




టాటా సన్స్ బోర్డు సెప్టెంబరు 17న సమావేశం కావొచ్చు. బోర్డు ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వకపోవడంతో, మూడో దఫా పదవీ బాధ్యతలకు సిద్ధంగా లేనని సంస్థ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ ఇటీవల ప్రకటించిన అంశం చర్చకు వచ్చే అవకాశం ఉందని ఒక సంస్థ తెలిపింది. సమావేశ నిర్వహణకు తగినంత మంది సభ్యులు (కోరమ్) హాజరుకాకపోవడంతో ఈనెల 18న జరగాల్సిన బోర్డు సమావేశం వాయిదా పడిన సంగతి తెలిసిందే. ప్రతి త్రైమాసికంలో టాటా సన్స్ బోర్డు సమావేశం అవుతుంది. చంద్రశేఖరన్ తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకోవాలని ఎవరైనా డైరెక్టర్ ప్రతిపాదించనున్నారా లేక ఈ అంశంపై ఓటింగ్‌కు వెళతారా అన్నది ఇంకా తెలియరాలేదు.

# తక్కువ ధరలో బోల్ట్ నుంచి 2 కొత్త స్మార్ట్‌ఫోన్లు



ప్రముఖ స్మార్ట్‌వాచ్‌లు, వేరబుల్స్ తయారు చేసే భారత కంపెనీ ఫైర్-బోల్ట్ తొలిసారి రెండు స్మార్ట్‌ఫోన్లను విడుదల చేసింది (Boltt Ace-Evo). బోల్ట్ బ్రాండ్ కింద ACE 5G (Boltt Ace 5G), ఎవో 4G (Boltt Evo 4జీ) పేరిట వీటిని దేశీయ మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. మెమొరీ చిప్‌ల ధరలు పెరగడంతో స్మార్ట్‌ఫోన్ కంపెనీలు ధరలు పెంచుతున్న వేళ.. అందుబాటు ధరలో ఈ స్మార్ట్‌పోన్లను తీసుకురావడం విశేషం. 6000 ఎంఏహెచ్ బ్యాటరీ, రెండేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇస్తామని కంపెనీ చెబుతోంది.

6.79 అంగుళాల హెచ్‌డీ+ ఎల్‌సీడీ డిస్‌ప్లే, 120Hz రిఫ్రెష్ రేట్, 600 నిట్స్ బ్రైట్‌నెస్ ఇచ్చారు. ఆండ్రాయిడ్ 16తో పనిచేస్తుంది. UniSoC T8200 ప్రాసెసర్ అమర్చారు. ఫోన్ వెనుక వైపు 64 ఎంపీ ప్రధాన కెమెరా, ముందు వైపు 8ఎంపీ సెల్ఫీ కెమెరా ఇచ్చారు. 6000mAh బ్యాటరీ, 18W ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయం ఉంది. 1టీబీ వరకు స్టోరేజీ పెంచుకోవచ్చు. ఫేస్ అన్‌లాక్, సైడ్ ఫింగర్ ప్రింట్ సెన్సార్ ఇచ్చారు. గూగుల్ జెమినై, ఏఐ ఫీచర్లు ఉన్నాయి. ఈ స్మార్ట్‌ఫోన్‌ను మూడు వేరియంట్లలో తీసుకొచ్చారు. 4GB+128GB వేరియంట్ ధర రూ.12,999, 6GB+128GB ధర రూ.13,999, 8GB+128GB ధర రూ.14,999గా కంపెనీ నిర్ణయించింది. ఇది 4జీ ఫోన్. 6.79 అంగుళాల హెచ్‌డీ+ ఎల్‌సీడీ డిస్‌ప్లే. 120Hz రిఫ్రెష్ రేట్ ఉంది. 6000mAh బ్యాటరీ, 18W ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయం ఉంది. ఫోన్ వెనుక వైపు 50 ఎంపీ ప్రధాన కెమెరా+ 2 ఎంపీ మాక్రో కెమెరా ఇచ్చారు. ముందు వైపు 8MP సెల్ఫీ కెమెరా ఉంది. ఆండ్రాయిడ్ 16తో పనిచేస్తుంది. ఇందులో Un-iSoC T7250 ఆక్టాకోర్ ప్రాసెసర్‌అమర్చారు. ఈస్మార్ట్‌ఫోన్‌ను రెండు వేరియంట్లలో తీసుకొచ్చారు. 4GB+64GB వేరియంట్ ధర రూ.9,999,6GB+128GB ధర రూ.10,999గా కంపెనీ నిర్ణయించింది. ఆర్కిటిక్ వైట్, బెర్రీ రెడ్, లావెండర్ బ్లూమ్, మిడ్‌నైట్ బ్లాక్, స్కై బ్లూ రంగుల్లో ఈ రెండు స్మార్ట్‌ఫోన్లు లభ్యమవుతాయి. సెప్టెంబర్ 1 నుంచి ఫ్లిప్‌కార్ట్‌లో విక్రయాలకు రానున్నాయి. లాంచ్ ఆఫర్‌లో భాగంగా వెయ్యి రూపాయలు డిస్కౌంట్ ఇస్తున్నట్లు కంపెనీ చెబుతోంది.




## ఆ స్థానం కోసం పోరాడతాం



ప్రపంచకప్‌లో సెమీఫైనల్ చేరే అవకాశం కొద్దిలో చేజారడం భారత జట్టును తీవ్రంగా నిరాశపరిచిందని కెప్టెన్ సలీమా టెటె చెప్పింది. ''ప్రపంచకప్ సెమీఫైనల్ బెర్తుకు చాలా సమీపంగా వచ్చి ఆగిపోయాం. ఈ టోర్నీ కోసం ఎంతో కష్టపడ్డాం. మెరుగైన ప్రదర్శనే చేశాం. కానీ అనుకున్న ఫలితాన్ని సాధించలేకపోయాం. ఏ చిన్న అవకాశాన్ని వదులుకోకూడదనే విషయాన్ని నేర్చుకున్నాం. ఇక అయిదో స్థానం కోసం పోటీపడనున్నాం. కచ్చితంగా పుంజుకుంటాం. మాలో ఆ పోరాటతత్వం అలాగే ఉంది. అయిదో స్థానాన్ని అయినా సాధిస్తే జట్టు ఆత్మస్థైర్యం పెరుగుతుంది'' అని సలీమా చెప్పింది. మూడో ప్రపంచకప్ ఆడుతున్న సవిత పునియా కూడా ఆస్ట్రేలియాతో మ్యాచ్ ఫలితంతో తీవ్ర నిరాశకు గురైంది. ''భారత్‌కు ఇదే అత్యుత్తమ అవకాశం. చాలా దగ్గరగా వచ్చాం. మళ్లీ ఇలాంటి ఛాన్స్ వస్తుందో లేదో'' అని సవిత పేర్కొంది. ప్రస్తుత ప్రపంచకప్‌లో 11 మంది భారత ప్లేయర్లు తొలిసారి ఆడారు. ఆస్ట్రేలియాతో మ్యాచ్ డ్రా అయి.. జట్టు నిష్క్రమించడంతో భారత అమ్మాయిలు కన్నీళ్లు పెట్టుకున్నారు.


# సీఎస్కేలో వాటాల కొనుగోలుకు ధోని ఆసక్తి..?



మహేంద్ర సింగ్ ధోని-సీఎస్కే బంధం ఈనాటిది కాదు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL) తొలి ఎడిషన్ నుంచి టీమ్ఇండియా మాజీ కెప్టెన్ (MS Dhoni) ఈ ఫ్రాంచైజీతోనే కొనసాగుతున్నాడు. ఎల్లో జెర్సీలో చెన్నై సూపర్ కింగ్స్‌కు ఎన్నో రికార్డులు అందిస్తూ అభిమానులను అలరిస్తున్నాడీ తలా. ఇప్పుడు ఈ బంధాన్ని మహీ మరింత బలంగా మార్చుకోవాలనుకున్నాడు. ఇందుకోసమే సీఎస్కే (CSK) ఫ్రాంచైజీలో వాటాలు కొనుగోలు చేసేందుకు ధోని ప్రయత్నించినట్లు సమాచారం. అయితే, ధోని కోరుకున్నంత వాటా ఇచ్చేందుకు ఫ్రాంచైజీ సుముఖంగా లేదని తెలిపాయి. తొలుత సీఎస్కేలో 25 శాతం వాటా కొనుగోలు చేస్తానని ధోని ప్రతిపాదన చేసినట్లు సమాచారం. కానీ, 3 శాతం వాటానే విక్రయిస్తామని యాజమాన్యం చెప్పిందట. ఆ తర్వాత ధోని తన డిమాండ్‌ను 20 శాతానికి తగ్గించుకున్నటికీ.. సీఎస్కే అందుకు అంగీకరించలేదని తెలుస్తోంది.

అయితే, ధోని-సీఎస్కే మధ్య ఈ చర్చలన్నీ మాటపూర్వకంగానే జరిగినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఎలాంటి రాతపూర్వక ప్రతిపాదనలు చేయలేదని పేర్కొన్నాయి. కాగా.. ఈ పరిణామాల నేపథ్యంలో సీఎస్కేతో ధోని సంబంధాలు దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. 2025 ఐపీఎల్ మెగా వేలానికి ముందు రూ.4 కోట్లతో ధోనిని సీఎస్కే రిటైన్ చేసుకుంది. అయితే, గాయం కారణంగా ఈ ఏడాది సీజన్‌లో అతడు ఒక్క మ్యాచ్ కూడా ఆడకపోవడం గమనార్హం.

# 100 మీటర్లు 9.39 సెకన్లలో..



9.58 సెకన్లలో 100 మీటర్ల పరుగు.. జమైకా దిగ్గజ స్ప్రింటర్ ఉసేన్ బోల్ట్ 2009లో నెలకొల్పాడు ఈ రికార్డు. ఇన్నేళ్లలో ఎవరూ దీని దరిదాపుల్లోకి కూడా రాలేదు. మనుషులకు అసాధ్యంగా మారిన ఈ వేగాన్ని మరమనిషి అధిగమించడం విశేషం. బీజింగ్‌లో జరిగిన ప్రపంచ హ్యూమనాయిడ్ రోబో క్రీడల 100 మీటర్ల పరుగును ఒక రోబో 9.39 సెకన్లలోనే పూర్తి చేసింది. ఈ మరమనిషిని బీజింగ్ హ్యూమనాయిడ్ రోబో ఇన్నోవేషన్ సెంటర్ తయారు చేసింది. ఈ రేసులో మరో రోబో (హానర్స్ లైట్నింగ్) 9.47 సెకన్లలో లక్ష్యాన్ని చేరి రెండో స్థానంలో నిలిచింది. గత ప్రపంచ హ్యూమనాయిడ్ రోబో క్రీడల కంటే ఈసారి 100 మీటర్లలో ప్రదర్శన ఎంతో మెరుగైంది. నిరుడు ఈ 100 మీటర్ల రేసును టియాన్‌గాంగ్ అల్ట్రా తయారు చేసిన రోబో 21.50 సెకన్లలో పూర్తి చేయగలిగింది. ఇంతకుముందు చైనాకు చెందిన షెన్‌జెన్ హనర్స్ కంపెనీ రూపొందించిన 'ఫ్లాష్' అనే రోబో.. హాఫ్ మారథాన్‌లో 50 నిమిషాల 26 సెకన్లలోనే లక్ష్యాన్ని చేరింది. ఉగాండా రన్నర్ జకోబ్ పేరిట ప్రపంచ రికార్డు (57 నిమిషాల 20 సెకన్లు) ఉంది.

## బౌండరీని బ్యాట్‌తో కొట్టిన శ్రీలంక ఆటగాడు.. ఐసీసీ చర్యలు



శ్రీలంక క్రికెటర్ ప్రభాత్ జయసూర్యను అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) మందలించింది. భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్ సందర్భంగా ప్రభాత్ ఐసీసీ నియమావళిని ఉల్లంఘించినందుకు అతడికి ఒక డీమెరిట్ పాయింట్ ఇచ్చింది. మ్యాచ్ రెండో రోజు ఆట ముగిసే సమయంలో మానవ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. దీంతో అసహనంగా పెవిలియన్‌కు వెళ్తూ.. బ్యాట్‌తో బౌండరీని బ్యాట్‌తో బలంగా కొట్టాడు. అతడి చర్య ఆర్టికల్ 2.2(క్రికెట్ పరికరాలు, దుస్తులు, మైదాన సామగ్రిని ధ్వంసం చేయడం)కి వస్తుంది. దీంతో అతడు ఐసీసీ నియమావళి లెవల్ 1ను ఉల్లంఘించినట్లు తేలింది. ప్రభాత్ తనపై వచ్చిన అభియోగాన్ని, విధించిన శిక్షను అంగీకరించాడు. దీంతో ఈ వ్యవహారానికి సంబంధించి తదుపరి విచారణ అవసరం ఉండదని ఐసీసీ వర్గాలు తెలిపాయి. రెండో టెస్టు మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ తొలి ఇన్నింగ్స్‌ను రెండో రోజు 503/9 స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన లంక 8/2తో రెండో రోజును ముగించింది. మూడో రోజు ఆటను కొనసాగిస్తోంది.

## WTC.. క్వాలిఫై కావడానికి గిల్ సేనకు అవకాశాలున్నాయి: ద్రవిడ్

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత్ ఐదో స్థానంలో నిలిచి ఫైనల్ రేసులో కాస్త వెనుకబడి ఉంది. ఫైనల్‌కు క్వాలిఫై కావాలంటే ప్రస్తుతం శ్రీలంకతో జరుగుతోన్న టెస్టు సిరీస్‌తో పాటు.. ఈ ఏడాది ఆఖర్లో న్యూజిలాండ్‌తో జరగనున్న 2 టెస్టుల సిరీస్ కూడా భారత్‌కు ఎంతో కీలకం. రేసులో వెనుకబడినంత మాత్రాన టీమ్ఇండియాను కొట్టిపారేయలేమని భారత మాజీ క్రికెటర్ రాహుల్ ద్రవిడ్ అన్నాడు. శుభమన్ గిల్ సేనకు ఇది క్లిష్ట పరిస్థితే అయినా.. క్వాలిఫై అవ్వడానికి అవకాశాలున్నాయని చెప్పారు. ''ఫైనల్ రేసులో భారత్ కాస్త వెనుకబడే ఉండొచ్చు. నాణ్యమైన ఆటగాళ్లున్న టీమ్ఇండియాను ఏ దశలోనూ కొట్టిపారేయలేం. శ్రీలంకతో చక్కగా ఆడుతున్నారు. తొలి టెస్టులో విజయం సాధించారు. ఇది శుభపరిణామం. ఇక్కడి నుంచి భారత్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించగలిగితే ఆట మరింత రసవత్తరంగా మారుతుంది. టీమ్ఇండియా దీన్ని సాధిస్తుందన్న నమ్మకంతో ఉన్నా. న్యూజిలాండ్‌తో వాళ్ల సొంతగడ్డపై ఆడటం ఎప్పుడూ సవాలే. మన జట్టులో చాలా మంది కుర్రాళ్లు అక్కడి పరిస్థితులను ఇదివరకు ఎదుర్కొన్నది లేదు. రాబోయే కొన్ని నెలలు భారత ఆటగాళ్లు ఫిట్‌గా, గాయాలపాలు కాకుండా ఉండాలని ఆశిద్దాం'' అని ద్రవిడ్ అన్నాడు.



# వారణాసి తర్వాత అనిల్ రావిపూడితో మహేష్ సినిమా.. నిజమేనా?



**వుదయం సినిమా:** మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రాబోతున్న భారీ పాన్ వరల్డ్ చిత్రం 'వారణాసి'పై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. అయితే, ఈ భారీ చిత్రం పూర్తయిన తర్వాత మహేష్ బాబు నెక్స్ట్ సినిమా ఎవరితో ఉండబోతుందనే దానిపై నెట్టింట ఓ క్రేజీ న్యూస్ తెగ వైరల్ అవుతోంది. 'సరిలేరు నీకెవ్వరు' సినిమాతో మహేష్ కు అదిరిపోయే హిట్టిచ్చిన బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడితో ముచ్చటగా మరో ప్రాజెక్ట్ ఫిక్స్ అయిందని, సంక్రాంతి 2028 బరిలో ఈ సినిమా దిగబోతోందంటూ వార్తలు షికారు చేస్తున్నాయి. ఈ పుకార్లపై దర్శకుడు అనిల్ రావిపూడి పీఆర్ (PR) టీమ్ సంప్రదించగా ఆ వార్త కేవలం ఫేక్ న్యూస్ మాత్రమేనని వారు తేల్చి చెప్పారు. ఈ రూమర్స్ ని కొట్టిపారేసిన పీఆర్ టీమ్.. ఆ ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది.సూపర్ స్టార్ మహేష్ బాబుతో దర్శకుడు అనిల్ రావిపూడికి చాలా మంచి అనుబంధం ఉన్న మాట వాస్తవమే అయినా.. ప్రస్తుతానికి వాళ్ళిద్దరి కాంబినేషన్ లో ఏ ప్రాజెక్టు సెట్ అవ్వలేదని, సినిమా తీసే ఆలోచనలో ఎటువంటి ముందడుగు పడలేదని టీమ్ వివరణ ఇచ్చింది. దర్శకుడు అనిల్ రావిపూడి ప్రస్తుతం తన పూర్తి ఫోకస్ అంతా విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ కాంబోలో రాబోతున్న మల్టీస్టారర్ మూవీ 'జనవరి 12 విడుదల' పైనే పెట్టినట్లు స్పష్టం చేశారు. సో, ఇప్పటికైతే మహేష్ – అనిల్ రావిపూడి కాంబోపై వస్తున్న వార్తలన్నీ వట్టి పుకార్లేనని క్లారిటీ వచ్చేసింది!

# వుదయం సినిమా

# 'ది పారడైజ్' సెకండ్ సింగిల్ అప్‌డేట్



**వుదయం సినిమా:** నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవేటెడ్ పాన్–ఇండియా చిత్రం 'ది పారడైజ్'. ఇప్పటికే రిలీజ్ అయిన గ్లిమ్స్ తో సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ఓ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రానికి అద్భుతమైన సాహిత్యాన్ని అందిస్తున్న ప్రముఖ గేయ రచయిత కాసర్ల శ్యామ్, మ్యాజికల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్‌ను ఆశీర్వదిస్తున్నపిక్ నాని అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.ఈ ప్రత్యేకమైన పిక్‌తో పాటే చిత్రబృందం మరొక క్రేజీ అప్‌డేట్‌ను అందించింది. 'ది పారడైజ్' సినిమాలోని సెకండ్ సింగిల్ ను త్వరలోనే విడుదల చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించింది. మొదటి పాట ఆయా షేర్ తో తెచ్చిన జోష్‌తో రాబోయే రెండో పాట కూడా చార్ట్‌బస్టర్‌గా నిలవడం ఖాయమని మేకర్స్ భావిస్తున్నారు. మోహన్ బాబు, కయాడు లోహర్, రాఘవ్ జుయల్, సోనాలి కుల్కర్ణి, సంపూర్ణేష్ బాబు వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపిస్తున్న ఈ భారీ యాక్షన్ డ్రామాను ఎస్ఎల్‌వి సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.

ఈ చిత్రం సెప్టెంబర్ 24, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సెకండ్ సింగిల్ తో అనిరుధ్ ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో ఎలాంటి సాంగ్ ఇస్తాడోనని ఫ్యాన్స్ ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. కోలీవుడ్ బ్యూటీ కీర్తి సురేష్ ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ లో కనిపించబోతుంది.

# #SVC64 సంక్రాంతికి థియేట్రికల్ రిలీజ్



**వుదయం సినిమా:** 'ఇరుముడి' సంచలన బ్లాక్‌బస్టర్ విజయంతో దూసుకుపోతున్న మాస్ మహారాజా రవితేజ, ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు సిద్ధమయ్యారు. దర్శకుడు హసిత్ గోలితో కలిసి రవితేజ ఓ హార్డ్‌కోర్ ఎంటర్‌టైనర్ చేయనున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.రవితేజ, హసిత్ గోలి, ఎస్వీసీ కాంబినేషన్‌పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. తన ఎనర్జీ, కామెడీ టైమింగ్‌తో కమర్షియల్ ఎంటర్‌టైనర్లను రవితేజ మరో స్థాయికి తీసుకెళ్తే.. వైవిధ్యమైన కథలు, హ్యూమర్ తో హసిత్ గోలి తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ ఇద్దరి కలయికలో రాబోతున్న సినిమా అంచనాలు పెంచింది.తాజాగా సినిమా విడుదల తేదీని కూడా మేకర్స్ ప్రకటించారు. #SVC64 సంక్రాంతి కానుకగా 2027 జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. దీంతో వచ్చే సంక్రాంతికి రవితేజ నుంచి ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైనర్ ప్రేక్షకులను అలరించనుంది.హసిత్ గోలి రూపొందించనున్న ఈ కామెడీ డ్రివెన్ కాన్సెప్ట్‌లో రవితేజ సరికొత్తగా కనిపించబోతున్నారు. హ్యూమర్, ఎనర్జీ, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రం ఫుల్ లెంత్ ఎంటర్‌టైనింగ్ ఎక్స్‌పీరియన్స్ అందించనుంది.ఈ చిత్రానికి సంబంధించిన మిగతా నటీనటులు, సాంకేతిక బృందం వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. సినిమా టైటిల్‌ను కూడా త్వరలోనే ప్రకటించనున్నారు.

# "కొత్త సినిమా" 'వై ఇన్ హైదరాబాద్ వై నాట్ ఇన్ అవర్ ప్లేస్' ఈవెంట్

**వుదయం సినిమా:** సినిమా పట్టణంలోనే కాదు పల్లెపల్లెనా ఉంటుందని నిరూపిస్తూ కొత్త దర్శకుడు అజర్ లోకల్ టాలెంట్ తో స్థానికంగా రూపొందించిన సినిమా "కొత్త సినిమా". ఈ సినిమాతో వంద మంది న్యూ టాలెంట్ టాలీవుడ్ కు పరిచయం కావడం విశేషం. సురేశ్, రాకేష్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న ఈ చిత్రానికి అజర్ స్టోరీ స్క్రీన్ ప్లే డైరెక్షన్ తో పాటు డైలాగ్స్, ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మహమ్మద్ వాసిమ్ అక్రమ్, సాగి సుధీర్ రావు, యడండ్ల సతీష్ యాదవ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. త్వరలో ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. సోమవారం సాయంత్రం హైదరాబాద్ లో ఈ సినిమా 'వై ఇన్ హైదరాబాద్ వై నాట్ ఇన్ అవర్ ప్లేస్' ఈవెంట్ పలువురు దర్శక నిర్మాతలు అతిథులుగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవోపీ జానీ బాషా మాట్లాడుతూ – గోదావరిఖని నుంచి మేము ఇక్కడిదాకా వచ్చామంటే కారణం మీ సపోర్ట్ వల్లే. మా అజర్ గారు ప్రతి ఒక్కరి టాలెంట్ చూసి వారిని తీసుకున్నారు. తెలియని వాళ్లకు నేర్పించారు. ప్రేక్షకులందరూ ఇష్టపడే ఒక మంచి మూవీ చేశారు. వర్క్ పట్ల సిన్సియర్ గా ఉంటే తప్పకుండా విజయం సాధిస్తాం అని ఆయన ప్రూవ్ చేయబోతున్నారు. మా కొత్త సినిమాను ఆదరించాలని కోరుకుంటున్నా. అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ పెద్దపల్లి రోహిత్ మాట్లాడుతూ – మా కొత్త సినిమాను సపోర్ట్ చేసేందుకు ఈ ఈవెంట్ కు వచ్చిన పెద్దలందరికీ థ్యాంక్స్. ఈ చిత్రంలో మంచి మ్యూజిక్ చేసే అవకాశం కలిగింది. అందుకు మా అజర్ గారికి థ్యాంక్స్ చెబుతున్నా. ఈ సినిమా మ్యూజికల్ గా ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది అన్నారు.








Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Sri Rama Avadutha Offset, 9-2-57, Mayuri Centre, Khammam - 507001 and Published from H. No. 10-6-77, Mamillagudem, Khammam - 507001, Telangana.
Editor : Sirikonda Maria, RNI No. APTEL/2013/53008. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.